# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 11-03-2024 | సంపుటి: 16 సంచిక: 355 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్ఠి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్ఠి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మార్చి 15 లోగా ఎన్నికల కమిషనర్ల నియామకం..!




అనుప్ చంద్ర పాండే పదవీ విరమణ, అరుణ్ గోయల్ ఆకస్మిక రాజీనామాతో ఎన్నికల కమిషన్‌లో ఏర్పడిన రెండు ఖాళీలను భర్తీ చేయడానికి ఇద్దరు ఎన్నికల కమిషనర్లను ఈ నెల 15లోగా నియమించే అవకాశ మున్నట్లు అధికార వర్గాలు ఇవాళ(ఆదివారం) తెలిపాయి. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్

మిగతా 2లో..

## తెలుగు రాష్ట్రాలకు మరో వందే భారత్ రైలు



తెలుగు రాష్ట్రాల్లో మరో వందే భారత్ సర్వీసు అందుబాటులోకి రానుంది. ఈ రైలు పట్టాలు ఎక్కేందుకు ఇప్పటికే రైల్వే బోర్డు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఈ సర్వీసు సికింద్రాబాద్ %--% విశాఖ మధ్య నడవనుంది. సికింద్రాబాద్ -వైజాగ్ మధ్య ఇప్పటికే ఒక వందే భారత్ ఎక్స్ ప్రెస్ నడుస్తోంది. ఇందులో

మిగతా 2లో..








# క్యాబినెట్ భేటీ తర్వాతే పీఆర్సీపై ప్రకటన

- ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలిస్తున్నం
- ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా విద్యుత్
- పాఠశాలల్లో కిందిస్థాయి సిబ్బందిని నియమిస్తాం
- మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- చిక్కుముడులు విప్పుతూ ఉద్యోగాల భర్తీ
- 95 శాతం మంది నిజాయితీగా పనిచేస్తున్న ఉద్యోగులు
- ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి


హైదరాబాద్: పదేళ్లుగా ప్రభుత్వానికి సమస్యలు విన్నవించే అవకాశం తెలంగాణలో ఉద్యోగులకు రాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ఆయన సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తెజస అధ్యక్షుడు కోదండరామ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీజీవో, టీఎన్‌జీవో, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్ సంఘాల నేతలు తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. డీఏ, ఇతర అంశాలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామన్నారు. "ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా విద్యుత్ అందజేస్తాం. పాఠశాలల్లో కిందిస్థాయి సిబ్బందిని నియమిస్తాం. ప్రజాసమస్యల పరిష్కారానికి ఉద్యోగుల తరఫున ప్రాతినిధ్యం ఉండాలి. తెలంగాణను తామే సాధించామని ఏ ఒక్కరు చెప్పినా అది అసంబద్ధమే. విద్యార్థి, ఉద్యోగ, కార్మికులు, ప్రజల పోరాటంతో తెలంగాణ వచ్చింది. రక్తం చిందించకుండా తెలంగాణ సాధించామని కేసీఆర్ అంటారు. ఆయన కుటుంబంలో ఎవరి రక్తం చిందలేదేమో. స్వరాష్ట్రం కోసం చాలా మంది ప్రాణాలు, రక్తం ధారపోశారు. తెలంగాణ ఆదాయం

మిగతా 2లో..

# హామీలు అమలుచేయకపోతే ప్రజా ఉద్యమమే!

- 100 రోజుల గడువులోగా అమలుచేయాలి
- ఎన్నికల కోడ్ రాకముందే వరికి బోనస్ ప్రకటించాలి
- ఆంధ్ర నాయకుల బూట్లు నాకి రాజకీయాల్లోకి రాలే
- కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన బీజేపీలో చేరుతాడు

బీఆర్ఎస్ లోక్సభ సన్నాహక సమావేశంలో కేటీఆర్



ఈ నెల 17తో ముగియనున్న 100 రోజుల గడువులోగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. గడువులోగా హామీలు నెరవేర్చకపోతే కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తుందన్నారు. ఆదివారం కామారెడ్డిలో జరిగిన బీఆర్ఎస్ లోక్సభ సన్నాహక సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే యాసంగి వరి పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని, సాగునీరు లేక పంటలు ఎండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆరు హామీల అమలులో జాప్యం కారణంగా ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా మారుతున్నారన్నారు. నిర్ణీత గడువులోగా హామీలు నెరవేర్చకపోతే ప్రజల కష్టాలను కాంగ్రెస్ భరిస్తుందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారిగా నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, భూగర్భ జలాలు బాగా ఉన్న ప్రాంతాల్లో రైతులు తమ పంటలకు నీరందించేందుకు రాత్రులు తమ పొలాలకు వెళ్లాల్సి

మిగతా 2లో..

## యాదాద్రి, కొత్తగూడెంలో పర్యటించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించనున్న సీఎం

ఇరిగేషన్ ప్రాజెక్టులు, భద్రాచలం ఆలయ అభివృద్ధిపై సమీక్ష

### మణుగూరు ప్రజాదీవెన సభలో పాల్గొననున్న సీఎం

సీఎం పర్యటనకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముస్తాబవుతోంది. సోమవారం యాదాద్రి, కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఉదయం యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోనున్నారు. సోమవారం నుంచి యాదాద్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మొదటి రోజు పూజలలో సీఎం రేవంత్ రెడ్డి,

మిగతా 2లో..






## బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తు ఖరారు..

సీట్ల సర్దుబాటుపై త్వరలోనే ప్రకటన!

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలంగాణ రాజకీయాలు ఆసక్తిని రేపుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు మొదటి జాబితాలో భాగంగా అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సారి ఎన్నికల్లో పొత్తులు కీలక కానుండటంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. కాంగ్రెస్ పార్టీ సీపీఐతో గత ఎన్నికల మాదిరిగానే

మిగతా 12లో..

## భట్టి విక్రమార్ నాకు సీటు రాకుండా అడ్డుకుంటున్నారు

కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ ఆగ్రహం



ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో తనకు టికెట్ రాకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వీ. హనుమంత రావు (వీహెచ్) ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం

మిగతా 12లో..




## మిస్ వరల్డ్-2024గా క్రిస్టినా

ముంబై వేదికగా మిస్ వరల్డ్ -2024 పోటీలు ఆసక్తికరంగా సాగాయి. మొత్తం 112 దేశాలకు చెందిన గ్లామర్ క్వీన్స్ మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీ పడ్డారు. చివరికి చెక్ రిపబ్లిక్ దేశానికి చెందిన క్రిస్టినా పిస్కోవా మిస్ వరల్డ్ -2024 గా ఎంపికైంది. లెబనాన్ చెందిన యాస్మిన్ అజైటౌన్ రెండో స్థానంలో నిలిచింది. ట్రినిడాన్ అండ్ టుబాగో చెందిన అచే అబ్రహాంస్ మూడోస్థానంలో నిలిచింది. బోట్స్ వానా కు చెందిన లీసాగో చోంబోకు నాలుగో స్థానం దక్కింది. మిస్ వరల్డ్ 2024 పోటీల్లో భారత్ నుంచి కన్నడ యువతి సినీ శెట్టి పోటీ పడ్డారు. ఎన్నో అంచనాల మధ్య మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీ పడిన సినీ శెట్టికి నిరాశే ఎదురైంది. టాప్-4లోనూ ఆమె స్థానం సంపాదించలేకపోయింది. సినీశెట్టికి 8వ స్థానం దక్కింది. మిస్ వరల్డ్ ఫైనల్ కార్యక్రమానికి అతిథిగా నీతా అంబానీ హాజరయ్యారు. ఆమెకు మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ పురస్కారం అందుకున్నారు. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్ పర్సన్ జూలియా మోర్లీ ఈ పురస్కారం అందించారు.

# సంపాదకీయం

## ఉచిత విద్యా రుణాలు అందాలి

ఏటా మహిళా సదస్సుల..మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కనసీం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. మహిళలను గౌరవిస్తున్న మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సిందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. జీఎస్టీ రాబుడులను ఎలా పెంచాలన్న ఆలోచన తప్ప ఇలాంటి విషయాల్లో చిత్తశుద్ధి లేదు. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. మహిళా బిల్లుకు సంబంధించి బిల్లు పాస్ యినా అది అప్పుడే అందుబాటులోకి రాలేదు. దానికి మరో ఐదేళ్లు వేచిచూడాల్సి రాక తప్పదు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ది పొందానలన్న బిజెపి ఎత్తుగడ తప్ప వారికి మేలు చేయాలన్న పట్టుదల, చిత్తశుద్ధి మోడీలో లేకుండా పోయింది. ఈ ఎన్నికల్లోనే వారికి రిజర్వేషన్లు అమలయివుంటే బాగుండేది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుంటున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. బేటీపడావో.. బేటీ బచావో ఓ నినాదంగా మారింది. కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉండేది. కానీ అలా జరగలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే రేప్ చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగి పోతున్నారు. అందుకే చట్టసభల్లో వారికి గౌరవం ఇచ్చేలా రిజర్వేషన్ బిల్లును తక్షణం అమలుచేసివుంటే బాగుండేది. పరిస్థితులపై మనమంతా మహిళల హక్కులపై చర్చించాలి. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా.. సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వమే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందనడంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగదొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు.వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యాకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో ..బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి.మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్యా,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది.



# క్యాబినెట్ భేటీ తర్వాతే పీఆర్సీపై ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

పడిపోయింది. ఆదాయం కోసం మద్యంపైనే ఆధారపడేలా కేసీఆర్ పాలన సాగింది.

మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. చిక్కుముడులు విప్పుతూ ఉద్యోగాల భర్తీని ముందుకు తీసుకెళ్లాం. రోజుకు 18 గంటలు పనిచేస్తూ పాలనను గాడిలో పెడుతున్నాం. 95 శాతం మంది ఉద్యోగులు నిజాయితీగా పనిచేస్తున్నారు. సంఘాలపై కక్షగట్టి వాటిని రద్దు చేస్తే.. ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేశారు. శాఖల వారీగా సంఘాలు ఉండాల్సిందే. వారితో చర్చించకుండా నిర్ణయాలు తీసుకోం. 1100 మంది రిటైర్డు ఉద్యోగుల కొనసాగింపుపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం. కోదండరాం ఎమ్మెల్సీగా ఉంటే శాసనమండలికి గౌరవం. గవర్నర్‌తో చర్చించి కోదండరాంను మండలికి పంపుతాం" అని సీఎం రేవంత్ తెలిపారు.

### యాదాద్రి, కొత్తగూడెంలో పర్యటించనున్న సిఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

మంత్రులు పాల్గోనున్నారు. సీఎం అయ్యాక మొదటిసారి యాదాద్రి ఆలయాన్ని దర్శించుకోనున్నారు సీఎం రేవంత్. యాదాద్రి దర్శనం తర్వాత నేరుగా భద్రాచలం వెళతారు.. మధ్యాహ్నం సీఎం భద్రాచలం సీతారాములను దర్శించుకోనున్నారు. అనంతరం భద్రాచలం మార్కెట్ యార్డ్ గ్రౌండ్‌లో సుమారు 5వేల మంది మహిళల సమక్షంలో ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం తర్వాత జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులు, భద్రాచలం ఆలయ అభివృద్ధిపై అధికారులతో కలిసి చర్చించనున్నారు. సాయంత్రం 4 గంటలకు మణుగూరు ప్రజాదీవెన సభలో సీఎం పాల్గొంటారు. 2016 తర్వాత ఫస్ట్‌టైం భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి సన్నిధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రానుండటంతో భద్రగిరి దశ, దిశ మారుతుందని భక్తకోటి ఆకాంక్షిస్తోంది. మణుగూరులో జరిగే బహిరంగ సభ ద్వారా ఖమ్మం, మహబూబాబాద్ స్థానాల్లో లోక్ సభ ఎన్నికల శంఖారావం పూరించనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. మణుగూరులో జరిగే భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం పర్యటనకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తోంది. ముఖ్యమంత్రి బహిరంగ సభను సక్సెస్ చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు తలమునకలయ్యాయి.



# హామీలు అమలుచేయకపోతే ప్రజా ఉద్యమమే!


మొదటిపేజీ తరువాయి..

వస్తోందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతు పనులు చేపట్టడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడుస్తున్నా మూడు పిల్లర్లకు మరమ్మతులు చేయించే సత్తా రేవంత్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, బీఆర్ ఎస్ పై ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పేరు ప్రస్తావించకుండా ముఖ్యమంత్రి ఒక్క రోజు కూడా బతకలేకపోతున్నారని ఆరోపించారు. ప్రజలను మోసగించేందుకు సిద్ధంగా ఉన్నామని బహిరంగంగానే చెప్పిన రేవంత్ రెడ్డి నిజాయితీపరుడని అభినందించాలన్నారు. హామీలు ఇవ్వకుండా పక్కదారి పట్టించే ఎత్తుగడలు, అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టడంలో సీఎం నిమగ్నమయ్యారని కేటీఆర్ మండిపడ్డారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మనందరం చేదు అనుభవం చూశాం.. గతం గతః భవిష్యత్తు మాత్రమే మాట్లాడుకుందామన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కామారెడ్డి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి ముందుకు వెళ్దాం. రానున్న రోజుల్లో మనకు పూర్వ వైభవం వస్తుంది. ఆ నమ్మకం నాకుంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మొదటిసారిగా అర్థ రాత్రి చేనుకు వెళ్ళే పరిస్థితి కాంగ్రెస్ వచ్చిన తర్వాత వచ్చిందని కొందరు రైతులు చెప్పారు. రైతులకు మంచి చేసిన బీఆర్ఎస్ పార్టీని ఓడించుకున్నామని కొందరు మాట్లాడుకోవడం చూస్తున్నాం. గత శాసన సభ ఎన్నికల్లో ప్రతి పక్ష పార్టీల అసత్య ప్రచారాలు చేసి అమలు కానీ హామీలు ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో బీజేపీ గెలిచింది. 109 స్థానాల్లో 39 స్థానాలు మన పార్టీని గెలిపించి ప్రతిపక్ష హోదాను ప్రజలు ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన తీర్పును మేము తప్పక స్వీకరిస్తామన్నారు.మోసగాళ్లల్లో నిజాయతీ గల మోసగాడు రేవంత్ రెడ్డి అని అన్నారు కేటీఆర్. రేవంత్ రెడ్డి చెప్పిన మోసపూరిత మైన మాటలు విని ప్రజలు రేవంత్ రెడ్డి ని గెలిపించారు. అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఇరకాటంలో పడింది. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీకి బొంద తీసుడే, ఊరుకునేది లేదన్నారు. రైతుల పైన నిజమైన ప్రేమ రేవంత్ రెడ్డికి ఉంటే ఈ యసంగికి పంటకు 500 బోనస్ ఇచ్చే జీవో పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముందే తీసుకురావాలన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడకుండా కేసీఆర్ పట్ల దిగజారు మాటలు మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి నీలాగా ఆంధ్ర నాయకుల బూట్లు నాకి నేను రాజకీయాల్లోకి రాలేదు. ఉద్యమ నాయకుడు నా అయ్య కేసీఆర్.. ఆయన కొడుకుగా వచ్చి 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అని రేవంత్ కు దిమ్మదిరిగేలా చెప్పారు కేటీఆర్. రేవంత్ రెడ్డి నీవు నిజమైన మగాడివైతే ఆడబిడ్డలకు 2500 పెన్షన్లు ఇవ్వు. రైతులకు రుణమాఫీ చేయ్యన్నారు.

కాళేశ్వరం ద్వారా రోజుకు రెండు టీఎంసీల నీరు లిఫ్ట్ చేయడం జరుగుతుందన్నారు కేటీఆర్. ఈ మూడు నెలల్లో కుంగిన మూడు మేడి గడ్డ పిల్లర్లను సరిచేస్తే రైతులకు సాగు నీరు వస్తుండే కదా అని ప్రశ్నించారు. రైతులకు, ప్రజలకు అవసరమైన పనులు చేయకుండా రాజకీయంగా విమర్శించడం కోసమే రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు కేటీఆర్.

### 3 ఫార్మాట్లలో నంబర్ వన్‌గా భారత్..

భారత వన్డే ర్యాంకింగ్‌లో 121 రేటింగ్ పాయింట్లను కలిగి ఉంది. అదే సమయంలో రెండో స్థానంలో ఉన్న ఆస్ట్రేలియా 118 రేటింగ్ పాయింట్లతో ఉంది. అదే సమయంలో టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్ 266 రేటింగ్ పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది. ఇంగ్లండ్ (256 రేటింగ్ పాయింట్లు)తో రెండో స్థానంలో ఉంది. టెస్టు సిరీస్‌లో ఇంగ్లండ్‌ను 4-1 తేడాతో ఓడించడం ద్వారా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ భారీ ప్రయోజనం పొందింది. ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఇప్పుడు ఆస్ట్రేలియాను వెనక్కి నెట్టి నంబర్-1గా నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో ఓడిపోయిన భారత్ మళ్లీ పుంజుకుని వరుసగా 4 టెస్టుల్లో విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. టీ20, వన్డేల్లోనూ భారత క్రికెట్ జట్టు ఇప్పటికే అగ్రస్థానంలో ఉంది.



ఈ విధంగా ఒకేసారి మూడు ఫార్మాట్లలో టీమ్ ఇండియా నంబర్-1గా నిలిచింది. టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత్‌కు ఇప్పుడు 122 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. రెండో స్థానంలో ఉన్న ఆస్ట్రేలియా 117 రేటింగ్ పాయింట్లతో ఉండగా, ఇంగ్లండ్ 111 పాయింట్లతో ఉంది. క్రైస్ట్‌చర్చ్‌లో న్యూజిలాండ్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న రెండో టెస్టు ఫలితం ఏమైనప్పటికీ, భారత జట్టు టెస్ట్ ర్యాంకింగ్‌పై ఎలాంటి ప్రభావం చూపదు. భారత్ అగ్రస్థానంలో కొనసాగడం విశేషం. వెల్లింగ్టన్ టెస్టులో విజయం సాధించి 2 టెస్టుల సిరీస్‌లో ఆస్ట్రేలియా 1-0తో ఆధిక్యంలో ఉంది. అంతకుముందు డిసెంబర్‌లో కూడా టీమ్ ఇండియా మూడు ఫార్మాట్లలో నంబర్-1గా నిలిచింది. ఆ సమయంలో కూడా, భారతదేశం టెస్ట్, %ు%20లలో నంబర్-1గా ఉంది. దక్షిణాఫ్రికాపై %ాణ×% సిరీస్‌ను 2-1తో గెలుచుకున్న తర్వాత, భారతదేశం %×జజ ాణ×% ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానానికి చేరుకుంది. అయితే వన్డే సిరీస్ ముగిసిన వెంటనే దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్ 1-1తో డ్రా కావడంతో భారత్ టెస్టుల్లో నంబర్ 1 ర్యాంక్ కోల్పోయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా నంబర్-1గా నిలిచింది. ఇప్పుడు ఇంగ్లండ్‌తో జరిగిన వైజాగ్, రాజ్‌కోట్, రాంచీ, ధర్మశాల టెస్టుల్లో విజయం సాధించిన భారత క్రికెట్ జట్టు మళ్లీ టెస్టుల్లో నంబర్-1గా నిలిచింది. దీంతో మూడు ఫార్మాట్లలో భారత్ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌తో ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ 68.51 శాతం పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది.

# భారత్ చొరవతోనే ఉక్రెయిన్‌పై అణుదాడి ఆగింది

ప్రముఖ వార్త సంస్థ సీఎన్ఎన్ వెల్లడి

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. రెండు దేశాల మధ్య యుద్ధానికి దిగి రెండేళ్లు గడుస్తున్నాయి. ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరడం ఇష్టం లేని రష్యా ఆ దేశంపై దాడులకు దిగిన విషయం తెలిసిందే. దీంతో అమెరికా ఉక్రెయిన్‌కు అండగా నిలిచింది. సైనిక సహాయాన్ని సైతం అందించింది. అయితే యుద్ధం మొదలైన తొలి వారంలోనే రష్యా అణు బాంబు దాడికి



దిగుతామని బెదిరించింది. దీంతో ప్రపంచమంతా ఒక్కసారి ఉలిక్కి పడింది. అయితే రష్యా అణుబాంబును ప్రయోగించకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కానీ ఉక్రెయిన్‌పై సైనిక చర్యను మాత్రం కొనసాగించింది. అయితే రష్యా అను బాండు దాడి చేయకపోవడంలో భారత్ పాత్ర ఉందనే విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రముఖ వార్త సంస్థ సీఎన్ఎన్ ఈ విషయాన్ని వెల్లడించింది. అమెరికా సైతం రష్యా అణుబాంబును ప్రయోగిస్తుందని మొదటి నుంచి అనుమానించింది. ఒకవేళ అణుబాంబు ప్రయోగం జరిగితే ఎలా అన్న అంశంపై 2022లోనే అమెరికా పూర్తి కసరత్తు సైతం చేసింది. ఇదిలా ఉంటే రష్యా అణుదాడికి పాల్పకుండా ఉండేలా చూసేందుకు అమెరికా.. భారత్, చైనాల సహాయాన్ని కోరింది. ఓవైపు రష్యాను హెచ్చరిస్తూనే మరోవైపు భారత్, చైనా వంటి దేశాలతో రష్యాకు చెప్పించినట్లు తెలిపారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, భారత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనలు రష్యా అణు బాంబు ప్రయోగం ఆలోచనను ఉపసంహరించేందుకు సహాయపడ్డాయి. ఆ తర్వాత యుద్ధం ప్రతిష్టంభన దశకు చేరడంతో అణుదాడి ఆందోళనలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ విషయాలను మొత్తం ఇద్దరు అమెరికా అధికారులు వెల్లడించినట్లు సీఎన్ఎన్ వార్తా సంస్థ తన కథనంలో వివరించింది. ఇదిలా ఉంటే గతేడాది ఉజ్బెకిస్థాన్‌లో జరిగిన్ ఎస్‌సీఓ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న సమయంలో ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడుతూ.. 'ఇది యుద్ధ యుగం కాదు' అంటూ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

# మార్చి 15 లోగా ఎన్నికల కమిషనర్ల నియామకం..!

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించడానికి కొద్ది రోజుల ముందు అరుణ్ గోయల్ నిన్న(శనివారం) ఎన్నికల కమిషన్ పదవికి రాజీనామా చేయడం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన రాజీనామాను వెంటనే ఆమోదించడం జరిగింది. అంతకు ముందు మరో కమిషనర్ అరుణ్ చంద్ర పాండే ఫిబ్రవరి 14న పదవీ విరమణ చేశారు. దీంతో ముగ్గురు సభ్యులుండే ఎన్నికల కమిషన్‌లో ఇప్పుడు సిఇసి రాజీవ్ కుమార్ ఒక్కరే ఉన్నారు. కాగా ఈ





ఖాళీలను భర్తీ చేయడానికి ముందుగా న్యాయశాఖ మంత్రి, హోం కార్యదర్శి, సిబ్బంది ,శిక్షణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శితో కూడిన సెర్చ్ కమిటీ ఒక్కో పోస్టుకు అయిదుగురు పేర్లతో రెండు వేర్వేరు ప్యానెళ్లను సిద్ధం చేస్తుంది. ఆ తర్వాత ప్రధానమంత్రి, న్యాయశాఖ మంత్రి, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నాయకుడు అధిర్ రంజన్ చౌదరితో కూడిన సెలెక్షన్ కమిటీ ఆ ప్యానెళ్లనుంచి ఇద్దరు వ్యక్తులను ఎంపిక చేస్తుంది. ఆ తర్వాత రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమిస్తారు. కాగా సెలెక్షన్ కమిటీ సభ్యుల వీలును బట్టి ఈ నెల 13 లేదా 14న సమావేశమై ఇద్దరు ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేస్తుందని అధికార వర్గాలు తెలియజేశాయి.

# తెలుగు రాష్ట్రాలకు మరో వందే భారత్ రైలు

మొదటిపేజీ తరువాయి..

16 బోగీలున్నాయి. 20833/20834 సర్వీసు నంబర్ తో ఈ రైలు సేవలు అందిస్తోంది. విశాఖ- సికింద్రాబాద్ తొలి వందే భారత్ ఎక్స్ ప్రెస్ ను 2023 జనవరి 15 న ప్రారంభించారు. ఈ సర్వీసు ఉదయం 5 గంటల 45 నిమిషాలకు విశాఖ నుంచి బయలుదేరుతోంది. మధ్యాహ్నం 2 గంటల 15 నిమిషాలకు సికింద్రాబాద్ చేరుకుంటోంది. తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్ లో ఈ రైలు బయలుదేరుతోంది. రాత్రి 11 గంటల 30 నిమిషాలకు విశాఖకు చేరుకుంటోంది. ఈ సర్వీస్ లో ఆక్యుపెన్సీ వంద శాతం



నమోదవుతోంది.ఇప్పుడు సర్వీసు నంబర్ 20707/20708తో మరో రైలు అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. ఇందులో 8 బోగీలు మాత్రమే ఉంటాయి. త్వరలోనే ఈ సర్వీసు ప్రారంభించనున్నారు. ఈ వివరాలను దక్షిణ మధ్య రైల్వే వెల్లడించనుంది. రెండో వందే భారత్ ఎక్స్ ప్రెస్ ప్రతి గురువారం సేవలు అందించదు. వారంలో మిగిలిన ఆరు రోజులు నడుస్తుంది. ఉదయం 5 గంటల 5 నిమిషాలకు సికింద్రాబాద్ లో వందే భారత్ ఎక్స్ ప్రెస్ బయలుదేరుతుంది. మధ్యాహ్నం ఒంటి గంటా 50 నిమిషాలకు విశాఖకు చేరుతుంది. తెలంగాణలో వరంగల్ , ఖమ్మం స్టేషన్లలో ఆగుతుంది. ఏపీలో విజయవాడ , రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో ఆగుతుంది. మళ్లీ మధ్యాహ్నం 2 గంటల 35 నిమిషాలకు వైజాగ్ లో బయలు దేరుతుంది. రాత్రి 11 గంటల 20 నిమిషాలకు సికింద్రాబాద్ కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలోనే అవే స్టేషన్లలో ఆగనుంది. అంటే ఒకే సమయంలో అటు విశాఖ నుంచి, ఇటు సికింద్రాబాద్ నుంచి వందే భారత్ ఎక్స్ ప్రెస్ లు సేవలు అందించనున్నాయి.

# ప్రజాస్వామ్యం నియంతృత్వం..

ఎలక్షన్ కమిషనర్ రాజీనామాపై కాంగ్రెస్ విమర్శలు

లోక్‌సభ ఎన్నికలకు కొన్ని వారాల ముందు ఎలక్షన్ కమిషనర్ అరుణ్ గోయెల్ రాజీనామా చేయడం సంచలనంగా మారింది. ముగ్గురు సభ్యులు ఉండే ఎలక్షన్ ప్యానెల్‌లో ఇప్పటికే ఒక ఖాళీ ఉండగా.. తాజాగా గోయెల్ కూడా రాజీనామా చేయడంతో కేవలం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే మిగిలారు. ప్రస్తుతం ఎన్నికల బాధ్యతంతా ఆయన మీదే ఉంది. అయితే, సీఈసీ రాజీవ్ కుమార్‌తో విభేదాలతోనే ఆయన రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇది రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఈ




పరిణామాలపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. స్వతంత్ర సంస్థల్ని క్రమపద్ధతిలో నాశనం చేస్తున్నారంటూ.. ప్రజాస్వామ్యం నియంతృత్వంలో భర్తీ చేయబడుతోందని భయాన్ని వ్యక్తం చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్ వేదికగా.." ఎన్నికల కమిషనా..? లేదా ఎన్నికల మినహాయింపా..? లోక్ సభ ఎన్నికలకు కొద్ది రోజుల్లో ప్రకటన వెలుబడుతున్న నేపథ్యంలో భారతదేశంలో ఇప్పుడు ఒకే ఎన్నికల కమిషన్ ఉన్నారు. ఎందుకు..? నేను ఇంతకముందు చెప్పినట్లు, స్వతంత్ర సంస్థలు క్రమపద్ధతిలో నిర్మూలనను మనం ఆపకపోతే, మన ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వం దోచుకుంటుంది" అని ట్వీట్ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పుడు పతనమైన చివరి రాజ్యాంగ సంస్థలలో ఒకటిగా ఉంటుందని ఖర్గే అన్నారు. ఎన్నికల కమీషనర్లను ఎంపిక చేసే కొత్త ప్రక్రియ ఇప్పుడు అధికార పార్టీకి, ప్రధాన మంత్రికి అధికారాన్ని అందించింద కాబట్టి కొత్త కమిషనర్‌ని ఎందుకు నియమించలేదు..? మోడీ ప్రభుత్వం ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని ఖర్గే డిమాండ్ చేశారు.2024 సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ వచ్చే వారం రాబోతున్న తరుణంలో అరున్ గోయల్ శనివారం రాజీనామా చేశారు. 2027 వరకు పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన రాజీనామా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ నాయకుడు కెసి వేణుగోపాల్ కూడా ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగ సంస్థల పనితీరులో పారదర్శకత లోపించిందని విమర్శించారు.

# సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు

## 2 వ రోజుకు చేరుకున్న రిమ్స్ కార్మికుల సమ్మె

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10, (ప్రజాజ్యోతి)




డియంఈ సర్కులర్ ప్రకారం జి.ఓ యం.యస్ 60 ప్రకారం కాంట్రాక్టర్ తీసుకున్న అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు పిఎప్ ఈ.యస్.ఐ ఇచ్చేంతవరకు సమ్మె ఆగదని క్రిష్ణ కన్స్ట్రక్షన్ ఏజెన్సీ యజమానికి రిమ్స్ కార్మికులు హెచ్చరించారు.ఆదివారం ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ప్రధాన గెట్ ముందు ఏఐటీయూసీ అను బంధం తెలం గాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూని యన్ జిల్లా అధ్యక్షుడు డోంగ్రే చందు ఆధ్వర్యంలో 2.వ రోజు సమ్మె కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ పాల్గొని మీడియా తో మాట్లాడుతూ గత 15 రోజుల పాటు ప్రతి రోజు గంట సేపు రిమ్స్ ఎమర్జెన్సీ ముందు కరోన ఓ.పి ముందు సమస్యలు పరి ష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నా లు చేసినప్పటికీ సమస్యలు పరిష్కరం కాకపోవ డంతో గత 9 శనివారం రోజు నుండి రిమ్స్, సూపర్ స్పెషాలి టీ ఆసుపత్రు లలో పని చేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ గార్డ్స్, పెసెంట్ కేర్ కార్మికులకు జి.ఓ యం.యస్ 60 ప్రకారం క్రిష్ణ కన్స్ట్రక్షన్ ఏజెన్సీ తీసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ప్రతి కార్మి కునికి ప్రతి నెల కార్మికుని అకౌం ట్లో రూ.లు 12093 వేయాల్సి ఉండగా కాంట్రాక్టర్ రూ.లు 110 00 వెలు ఇస్తూ రూ.లు రూ.లు 1093 పట్టపగలే దోచు కుంటున్నారన్నారని, పిఎప్ ప్ర తి నెల,ప్రతి కార్మికుని ఖాతా లో రూ. లు 3023 జమ చేయా లి కానీ రూ.లు 800 నుండి రూ.లు 1340 లోపు జమ చేసి మిగతా డబ్బులు దోచుకుంటు ఈ. యస్. ఐ కూడా రూ.లు 484 జమ చేయాలి కానీ 61 ఖాతాలో జమ చేసి 423 రూ పాయలు దోచు కుంటున్నాడని మండి పడ్డారు. వెంటనే రిమ్స్ డైరెక్టర్ స్పందించి కార్మికుల డి మాండ్లను పరిష్కరించి, చాలి చాలని వేతనాలతో పని చేస్తు న్న కార్మికుల కష్టార్జితాన్ని దోచు కుంటున్న సంబంధిత కాంట్రాక్ట ర్ చట్ట రీత్యా చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మె కంటిన్యూ గా కొ నసాగు తుందని హెచ్చరిక జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సం ఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి ముజీప్, రిమ్స్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖాసీం, అధ్యక్షురాలు జి.సంగీత, సం ఘం సీనియర్ నాయకులు ఎ ఎఒ లస్మక్క,కమలమ్మ, గంగామని, రవి, రాజేందర్ సింగ్, శ్రీ నివాస్, జక్కుల రాము, ఎం. రుక్మిణి, ఇక్బాల్, వామన్, కార్మి కులు సైఫ్ ఖాన్, డి. ప్రశాంత్ ఇ మ్రాన్ ఖాన్, రామ, ఖదీర్,పులి, సునీత, అలీం, ఎం.లక్ష్మి , ఎం. పద్మ , కె.లక్ష్మి, యు.నర్సమ్మ , ఎ.జైసీల, ఈ. మంగమ్మ, డి. రాధ తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఆటో బోల్తా ముగ్గురికి గాయాలు

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10, (ప్రజా జ్యోతి)



అదుపుతప్పి రాత్రి ఆటో బోల్తా పడిన ఘటనలో ముగ్గు రు మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం బాధితులను జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించా రు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు బేలా మం డలం నుంచి సోన్ కాస్ గ్రామానికి వెళుతున్న ఆటో శనివారంరాత్రి అదుపుతప్పి బోల్తా పడిందని పేర్కొన్నారు. ఆటోలో 8 మంది ప్రయాణం చేస్తుండగా ఇందులో విజయ మాల, సురేఖ, సోని బాయి అనే మహిళలకు తీవ్ర గాయాలు కావడంతో వారిని ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు పేర్కొ న్నారు. ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసు కున్న యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి ఆసుపత్రి కి వెళ్లి క్షతగా త్రులను పరా మర్శించారు. అనంతరం వారి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగై న వైద్యం అందించాలని వైద్యు లను కోరారు. ప్రస్తుతం ఎవరికి ప్రాణా పాయం లేనట్లు వైద్యులు వెల్లడిం చారని తెలిపారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



మందమర్రి , మార్చి 10(ప్రజాజ్యోతి) : మందమర్రి పట్టణంలోని మార్కెట్ సెంటర్ తో పాటు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను దళిత బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చందర్, అంబేద్కర్ సంఘం నాయకులు మొయ రాంబాబు, బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చందర్, ప్రముఖ కవి రచయిత సుందిళ్ల రాజయ్యలు మాట్లాడుతూ.. విద్యా వ్యాప్తికి విశేషంగా కృషి చేయడంతో పాటు సమాజ చైతన్యమే లక్ష్యంగా సేవలందించిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని అన్నారు. సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడినటువంటి మొదటి మహిళా ఉపా ధ్యాయురాలు ఆమె అని అన్నారు. చిన్న వయసులోనే అత్యా చారాలకు గురైనటువంటి వారిని అక్కున చేర్చుకుని విద్యాబోధన అందించినటువంటి సేవకు రాలని అన్నారు. మరణించేంతవరకు తన జీవితాన్ని ప్రజల కోసమే పని చేసిన ఉపాధ్యాయురాలని కొనియాడారు. ఆమె జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎండి. సలాముద్దీన్, ఆయా కుల సంఘాల నాయకులు కనకం రవి పల్లె నర్సింహులు బొలిశెట్టి రాజయ్య సకినాల శంకర్ హుస్సేన్ వేణు ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ పట్టివేత

మందమర్రి , మార్చి 10(ప్రజాజ్యోతి) :



నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన ఓ టిప్పర్ ను పట్టుకున్నట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో తన సిబ్బందితో కలిసి అందుగులపేట ఫ్లైఓవర్ సమీపంలో తనిఖీ చేయగా రెబ్బెన నుండి జగిత్యాల వైపు అక్రమంగా టిప్పర్లో ఇసుక తరలిస్తున్నట్లు, వాహన డ్రైవర్ గాజుల విజయ్ గౌడ్(26) ను విచారించగా అది రెబ్బెన కు చెందిన నార్ల శ్రీనివాస్ అను వ్యక్తి వద్ద నుండి జగిత్యాలకు తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇసుకకు సంబంధించి ఎటువంటి పత్రాలు లభించనందున ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆద రించండి అభివృద్ధి చేసి చూపిస్తా

## సిరికొండ పర్యటనలో సుగుణక్క



సిరికొండ మార్చి 10, (ప్రజాజ్యోతి)

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ఆదరిస్తే గ్రామీణ ప్రాం తాల అభివృద్ధి చేసి చూపిస్తా నని కాంగ్రెస్ పార్టీ ఆశా వాహ అభ్యర్థి సుగుణ క్క అన్నారు. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నా యకులతో సమావేశం అయిన ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రె స్ పార్టీ ఆశవాహి అభ్యర్థి సుగు ణక్క మాట్లాడుతూ ఆది లాబా ద్ పార్లమెంట్ నుండి మొదటి మహిళా అభ్యర్థిగా ఆదరిస్తే గల్లి నుంచి ఢిల్లీ వరకు సిరికొం డ మండలంలో ఉన్న సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తాన ని అన్నారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు ఇమామ్, మహిళ అధ్యక్షురాలు హరిత, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు ప్ర వీణ్, మాధవ్ పటేల్, రామారా వు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం



రామకృష్ణాపూర్, మార్చి 10, ప్రజాజ్యోతి:

రామకృష్ణాపూర్ పట్టణంలోని సూ పర్ బజార్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షు లు కంబగోని సుదర్శన్ గౌడ్, పార్టీ ఇన్చార్జ్ గాండ్ల సమ్మయ్య ఆధ్వ ర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మా నికి ముఖ్య అతిథిగా డాక్టర్ రాజా రమేష్ హాజర య్యారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దపల్లి పార్ల మెంటరీ ఎన్నికలరిత్యా పుర పట్టణంలోని ముఖ్య కార్య కర్తల సమావేశం ఉంటుందని, పార్టీ కార్యకర్తలు అంద రూ సంసిద్ధంగా ఉండాలని మార్చి 13 న ఉదయం 10 గంటలకు రామకృష్ణాపూర్ బిఆర్ఎస్ పట్టణ పార్టీ కార్యాలయంలోని సమావేశానికి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మంచిర్యాల బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ హాజరవుతారని తెలిపారు.పార్లమెంటు అభ్యర్థిగా పరిచయ కార్యక్రమం ఎన్నికల ప్రచారం గురించి వివరంగా చర్చించు కునేం దుకు సమావేశం కావాలని, ఈ సమావేశానికి పట్టణంలో ఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, రేవెల్లి ఓదెలు, నాయకులు భూమా గౌడ్, గోపురాజం తదితరులు పాల్గొన్నారు.

# టియుటిఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నిర్మల్ మార్చ్ 10 ( ప్రజాజ్యోతి )







తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర శాఖ ప్రకటించింది. ఈ కార్యవర్గాన్ని జిల్లా మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవాధ్యక్షులుగా ముస్కు పరమేశ్వర్ రెడ్డి, అధ్యక్షులుగా తోడిశెట్టి రవికాంత్ ప్రధాన కార్యదర్శిగా వహీద్ ఖాన్, కోశాధికారిగా పోల దర్మరాజ్, సహాధ్యక్షులుగా కే. సునీల్ రెడ్డి, ఎం. నాగరాణి, సంయుక్త కార్యదర్శులుగా మేడారం శ్రీనివాస్, వేముల శివరాణి కార్యదర్శులుగా బీమా భూపతి, వీర్బాపాటిల్, వి.నారాయణరెడ్డి, రాథోడ్ రఘునాథ్, పత్కి జ్ఞానేశ్వర్ రావు, పి. స్వామిరెడ్డి,యం. వినోద్ రాజ్, కొత్త కోటేష్, గోలి సాయన్న ఆడిట్ కమిటీ కన్వీనర్ గా శరత్ చంద్ర రెడ్డి, సభ్యులుగా కందెల నరేష్ లు ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలకు అధికారిగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం, పరిశీలకులుగా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్య క్షులు ఏ.మురళీ మనోహర్ రెడ్డి వ్యవహరించారు. సంఘ బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరి ష్కా రం కొరకు కృషి చేస్తా మని నూతన కార్యవర్గం పేర్కొంది.

# సోషల్ మీడియా వాలంటీర్స్ సమావేశంను విజయవంతం చేయాలి



నిర్మల్ మార్చ్ 10 ( ప్రజాజ్యోతి )

కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా సోషల్ మీడియా వాలంటీర్స్ సమావేశం ఈ నెల 12 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న సంధర్బంగా నేడు నిర్మల్ జిల్లా కేంద్రంలో సోషల్ మీడియా అదిలాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి మౌనిక సుంకెర , సాయికిరణ్ గౌడ్ లు హాజరయ్యారు. అబ్ కీ బార్ చార్సౌ బార్ నినాదంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాజీరావ్ పటేల్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వెలిశాలి తిరుమల చారి, దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మల్లారెడ్డి, నిర్మల్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్, ముదోల్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ రవి కుమార్, ఖానాపూర్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీధర్, తో పాటు పలు మండలాల సోషల్ మీడియా కన్వీనర్స్, కో కన్వీనర్స్ పాల్గొన్నారు.



# నిర్మల్ టౌన్ సీఐ అనిల్ ని సన్మానించిన ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్



నిర్మల్ మార్చ్ 10 ( ప్రజాజ్యోతి )

ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ టౌన్ సీఐ అనిల్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు పూల గుచ్ఛం అందించారు . ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ నిర్మల్ టౌన్ కు సిఐగా బాధ్యతలు తీసుకున్నందుకు చాలా సంతోషమని అన్నారు భవిష్యత్తులో ప్రజలు జరుపుకునే పండుగలకు మరింత శాంతిభద్రతలకు మీ సహకారం ప్రజల పైన ఉండాలని కోరారు.ఈ కార్యక్ర మంలో అబ్దుల్ సాదిక్ జిల్లా కార్యదర్శి చాత్ర యువ సంఘర్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్, అమీర్ పాల్గొన్నారు

# సావిత్రి జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం

## భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు

నిర్మల్ మార్చ్ 10 ( ప్రజాజ్యోతి )



జిల్లా కేంద్రంలోని గాజులపేటలో గల అంబేద్కర్ సంఘ భవన్లో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది. సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా ఐఎఫ్టియు పి ఓ ఎల్ ఆధ్వర్యంలో సావిత్రి జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కే రాజన్న మాట్లాడుతూ సావిత్రి జ్యోతిరావు పూలే భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా. బడుగు బలహీన వర్గాల ప్రజలకు వెలి వేయబడ్డ జాతుల వారికి విద్యా బోధన చేసిన మహనీయురాలు చదువుల తల్లి సరస్వతి కాదు "సావిత్రిబాయి పూలే". ఈరోజు మీ ఆడబిడ్డలు స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లి చదువుకుంటున్నారంటే కారణం ఏ దేవి కాదు, ఏ దేవత కాదు "సావిత్రిబాయి పూలే" సనాతన ధర్మం స్త్రీలను అన్ని విషయాల్లో అణచివేసినప్పటికీ సావిత్రిబాయి పూలే చదువును అందించింది. కాబట్టి మీరు మొక్కాల్సింది, పూజించాల్సింది ఈమెనే. బ్రాహ్మణులు ఇన్నాళ్లు ప్రతి నిజాన్ని తొక్కిపెట్టి, కల్పిత కథలతో ప్రజలను పిచ్చోళ్లను చేశారు. వాస్తవ చరిత్రను నాశనం చేయడానికి ప్రతి విషయంలో, ప్రతి సందర్భానికి ఒక డూప్లికేట్ క్యారెక్టర్ ను సృష్టించారు, కట్టు కథను అల్లారు కానీ నిజం ఎప్పటికైనా ఇలా బయటపడక తప్పదు. చదువుకుంటున్న మీ ఆడబిడ్డల ముఖా లను చూసినప్పుడు మీకు గుర్తు రావాల్సింది సరస్వతీ కాదు సావిత్రిబాయి పూలే. చదువుల తల్లి వర్ధంతి సందర్భంగా ఇవే మా ఘన నివాళులు. అని అన్నారు, ఈ కార్యక్రమంలో బిక్క చిన్న రాజు, దేగాం రాజన్న , బిక్కరమేష్ , బిక్క భూమన్న, సునీ ల్ ,వినోద్, శ్రీనివాస్,ఆర్ ఒడ్బిరాజన్న,దితరులు పాల్గొన్నారు

## నేడు నిర్వహించే ప్రజావాణి రద్దు

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 10 :



జిల్లాలో స్థానిక సంస్థల శాసన మండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున సోమవారం అనగా 11.03. 2024 నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి అసౌక ర్యానికి గురికాకుండా ప్రజావాణి కార్యక్రమానికి రావ ద్దని సూచిం చారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్ర మం నిర్వహించబడదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఐరన్ అందజేత



కల్వకుర్తి మార్చి10( ప్రజాజ్యోతి) :

ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా ఐరన్ ఇసుక కంకర అందజేశారు. ఆదివారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామం చెందిన సానమౌని కృష్ణయ్య ఇంటి నిర్మాణం కొరకు గతంలో ఇటుకలు, సిమెంటు, ఇసుక అందించారు రేపు ఇంటి స్లాబ్ వేయుట గురించి స్లాబుకు సరిపడా స్టీల్ సీకులు,ఇసుక,కంకర మరియు సిమెంటును ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా సానమోని జంగయ్య మాట్లాడుతూ వెంకటేష్ అన్న ఒక దేవుడులా ప్రత్యక్షమై తన ఇంటి నిర్మాణం కోసం అన్ని రకాలుగా అండగా నిలిచారని నాలాంటి గుడిసెలలో ఉండే పేద వారికి ఇల్లు కట్టుకోవడం ఒక కలల ఉండేదని అలాంటిది ఈరోజు ఇల్లు కట్టుకుని నా కలను నిజం చేసిన దేవుడు ఉప్పల వెంకటేష్ అన్నారు మార్చాల గ్రామ వాసి సానమోని కృష్ణయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ , వట్టేపు కిషోర్,సురేష్, నాగరాజు, ఉన్నారు.

## బిజెపి పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్.అలివేలమ్మ



వనపర్తి ప్రతినిధి, మార్చి 10(ప్రజాజ్యోతి):

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పట్టణ చేరికల కమిటీ కన్వీనర్ సబిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో ఆదివారం మాజీ కౌన్సిలర్ శ్రీమతి అలివేలమ్మ బిజేపి పార్టీలో చేరారు. గతంలో వనపర్తి మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థిగా, 2 వ వార్డు,11 వ వార్డు నుంచి రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా గెలిచి ప్రజా జీవితంలో ఉన్న అలివేలమ్మ 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 14వ వార్డు అభ్యర్థిగా పోటీలో ఉండి పరాజయం పొందారు. తర్వాత క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్న అలివేలమ్మను వనపర్తి పట్టణ చేరికల కమిటీ కన్వీనర్ సబిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ విజయానికి స్తబ్దుగా ఉన్న సీనియర్ నాయకులందరూ క్రియాశీలక భూమిక పోషించాలని ఆహ్వానించడంతో అలివేలమ్మ భర్త కేశవాచారితో కలిసి పార్టీలో చేరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలు మరియు వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలుపు లక్ష్యంగా పనిచేస్తానని అలివేలమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేరికల కమిటీ సభ్యులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి,ఏ.సీతారాములు, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా అధికారుల ప్రతినిధి గొర్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

: కార్పొరేటర్ శ్రవణ్ కుమార్



మల్కాజిగిరి, మార్చి 10, (ప్రజాజ్యోతి) :

మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ అన్నారు. ఆదివారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కృపా ఆనంద్ అపార్ట్ మెంట్ వద్ద రూ 50 లక్షల వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ పనులను ఆయ న ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..కాలనీలో నూతనంగా చేపడుతున్న రోడ్డు నిర్మాణ తదితర అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ పనులను త్వరిత గతిన పూర్తి చేయ్యాలని ఆయన అధికారులను ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అరుణ, శేఖర్, అశ్విన్ కుమార్, మబ్బు, దీప,రవి, రమణ, జగదీష్, గోపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలను అదుకోవడమే సోసిటీ లక్ష్యం

**-అల్ ఖైర్ సోసిటీ కార్యలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే,**





మానవపాడు, (ప్రజాజ్యోతి) మార్చి 10.

కులమతాలకు అతీతంగా హెల్ప్, సహాయం చేయడం కోసమే అల్ ఖైర్ సోసిటీ కార్యలయం ప్రారంభం కావడం సంతోషమని, మా వంతుగా సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. అదివారం మానవపాడు జామియా మసీదులో సోసిటీ కార్యాలయం ప్రారం భోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలం పూర్ ఎమ్మెల్యే విజయుడు, మరియు మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, సిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మసీదు ఆవ రణలో అందరం సమావేశం నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా చదువుల కోసం నిరు పేద మహిళల వివాహాల కోసం ఇట్టి సొసైటీని ప్రారంభించామని జామి యా మసీదు మూత వల్లి మహబూబ్ పాషా, సొసైటీ అధ్యక్షుడు అన్వ ర్ అన్నారు. కమిటీ సభ్యులను ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అభి నందించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడు తూ.... ముస్లిం కుటుం బాలతోపాటు అన్ని కులాలను ఆదుకోవడమే లక్ష్యంగా కమిటీ ఏర్పాటు చేయడం సంతోషం దాయకమని, అలాంటి కమిటీకి నా వంతు సహ కారం ఎల్లప్పు డూ ఉంటుందని అన్నారు.

## మహిళల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

**సెంట్రల్ యూనివర్సిటీ సైకాలజీ ప్రొఫెసర్ పద్మజ**

**ఏపీ ఇండియా ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం**

ఖైరతాబాద్: మార్చ్ 10 (ప్రజాజ్యోతి)

దేశ ప్రగతి మహిళల అభ్యున్నతపై ఆధారపడి ఉంటుందని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సైకాలజీ ప్రొఫెసర్ పద్మజా తెలిపారు. సోమాజిగూడలో ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సైకాలజీ సంఘం ఏపీఏ ఇండియా ఆధ్వర్యంలో మహిళా సైకాలజిస్టులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మజ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, దేశాభివృద్ధికి అదే చిహ్నం అని తెలిపారు. మరో అతిథి ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ పూర్ణిమ నాగరాజ మాట్లాడుతూ మహిళల్లో మానసిక బలం ఎక్కువగా ఉంటుందని, ఆటుపోట్లను అధిగమించే నైపుణ్యం ఉంటుందని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ స్వాతి మాట్లాడుతూ ఏపీఏ ఇండియా ఆధ్వర్యంలో మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం అభినంద నీయమని తెలిపారు. కార్యక్రమా నికి విశిష్ట అతిథులుగా సైకాలజిస్టులు డాక్టర్ విశేష్, డాక్టర్ వీరేందర్ పాల్గొన్నారు. అనంతరం అతిథులు మహిళా సైకాలజిస్టులను సన్మానించారు. వందన సమర్పణ తెలంగాణ వైస్ ప్రెసిడె ంట్ శివరాం ప్రసాద్ చేశారు. కార్యక్రమంలో ఏపీఏ ఇండియా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ భరత్, నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ జి.రాజేశ్వ రరా వు, వైస్ ప్రెసిడెంట్ మోహన్, తెలంగాణ కమిటీ ప్రెసిడెంట్ రేణుక లింగాల, కార్యదర్శి షర్మిల, తెలంగాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ది నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు దరఖాస్తులు

ఖైరతాబాద్ : మార్చ్ 10 (ప్రజాజ్యోతి)




భారత విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని ది నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించనున్న కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ) కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్నాటక అసోసియేట్ ప్రొఫెసర్ లింగమూర్తి తెలిపారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గత నెల 27న ఆన్లైన్ దరఖాస్తులను ప్రారంభించారని, ఈ నెల 27 రాత్రి 11.50 గంటల లోపు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 30న పరీక్షలు నిర్వహించే సెంటర్లను ప్రకటిస్తారని, మే రెండో వారంలో అడ్మిట్ కార్డులు డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. పరీక్షలను మే 15 నుంచి 31వ తేదీల్లో నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. పరీక్షలు 13 భాషల్లో నిర్వహిస్తారన్నారు. ఫలితాలను జూన్ 30లో వెలువరిస్తారన్నారు. ఈ పరీక్షలో అర్హత సాదించిన వారికి తమ యూనివర్సిటీలో వివిధ కోర్సుల్లో అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. బీటెక్ (ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, మ్యాథమెటికల్ కంప్యూటింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్), బీఎస్సీ ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైకాలజీ, జియోగ్రఫీ, బీబీఏ, బీఎస్ డబ్ల్యూ, బీఏ (ఎకనామిక్స్, హిస్టర్, ఇంగ్లీష్) తదితర కోర్సులో అందుబాటులో ఉన్నాయన్నారు. ఇతర వివరాలకు %ఴఴ.త్ఖ.ఖఏ.అఅ% వెబ్ సైట్ లో సంప్రదించవచ్చున్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న మంత్రి. జూపల్లి

**రహదారిపై పడిపోయిన బాధితుడిని హాస్పిటల్‌కు తరలించిన వైనం**



వనపర్తి ప్రతినిధి, మార్చి 10(ప్రజా జ్యోతి) :

వీపనగండ్ల మండల పర్యటనలో భాగంగా ఆదివారం రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు హైద్రాబాద్ నుంచి కొల్లాపూర్ వస్తున్న సందర్భంగా జాతీయ రహదారి రాయికల్ టోల్ గేట్ దగ్గర ఫిట్స్ వచ్చి ఒక వ్యక్తి కింద పడిపోయారు. అది గమనించిన మంత్రి జూపల్లి తన సహచరులతో కలిసి బాధితుడిని కాపాడే ప్రయత్నం చేశారు. అనంతరం మంత్రి అంబులెన్సుకు ఫోన్ చేసి హాస్పిటల్ కు పంపించి వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులతో మాట్లాడారు. జాతీయ రహదారిపై ఇది గమనించిన ఇతర వాహనాల ప్రయాణికులు మంత్రి గారి కృషికి హర్షం వ్యక్తం చేశారు.

## బిజెపి మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

**మేకల మోహన్ యాదవ్,బీజేపీ సీనియర్ నేత**

మౌలాలి, మార్చి 10,(ప్రజాజ్యోతి) :

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ ప్రజలను కోరారు. ఆదివారం ఈటల రాజేందర్ ను గెలిపించాలని కోరుతూ ఆయనకు మద్దతుగా మౌలాలి ఆర్టీసీ కాలనీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన కాలనీవాసులనుద్దేశించి మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశా రని వివరించారు. ముద్ర లోన్, విశ్వకర్మ లోన్ మహిళలకు ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నారని తెలిపారు. మహిళా రిజర్వేషన్ కల్పించిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి , బిజెపి మల్కాజిగిరి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటల రాజేందర్ ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక ప్రజలను అభ్యర్థించారు. ఈటల రాజేందర్ రెండుసార్లు మంత్రిగా పని చేశారని, ఏడుసార్లు ఎమ్మెల్యేగా చేశారని తెలిపారు. ఆయన ప్రజానాయకుడు, ప్రజల మనిషి, పిలిస్తే పలికే వ్యక్తి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కావాలంటే ఆయనకు ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని మోహన్ యాదవ్ కోరారు.



## ఆర్టీసీ కాలనీలో మెయిన్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని స్థానికుల ధర్నా

**లేకుంటే...మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ముట్టడిస్తాం**

మౌలాలి, మార్చి 10, (ప్రజాజ్యోతి):



మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ లో మెయిన్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభిం చా లని స్థానికులు కోరారు. ఈ రోడ్డు పనులు వెం టనే ప్రారంభించాలని కోరుతూ ఆదివారం సాయంత్రం స్థానిక మహిళలు రోడ్డు ఎక్కి ధర్నా చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పద్మ, బాలా మణి ,బిందు, మమత, చంద్రయ్య ,అనిరు ద్ అశ్వక్ ,శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. గత ఏడాది ఆర్టీసీ కాలనీ మెయిన్ రోడ్డు నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధు లు వచ్చి కొబ్బరి కాయ లు కొట్టి ఆర్భాటంగా శంకుస్థాపన చేసి వెళ్ళా రని చెప్పారు. దీంతో గతనాలుగు నెలల క్రితం కాంట్రాక్టర్ వచ్చి రోడ్డు తవ్వి వెళ్ళి, ఇంతవరకు మళ్లీ రోడ్డు వేయలేదని తెలిపారు. ప్రధాన రహదారి తవ్వి వదలి వేయడంతో ఆర్టీసి బస్సులు రాక పోకలు నిలిచి పోయి తామంతా ఇబ్బందులు పడుతున్నా మన్నారు. ఈ రోడ్డు పై ద్విచక్రవాహనాల రాక పోకలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారిందని వాపోయారు. బస్సు ఎక్కాలి అంటే అటు జెడ్ టీఎస్ , హెచ్ బీ కాలనీ, ఈస్ట్ ఆనంద్ బాగ్, ఓల్డ్ సఫిల్ గూడ ,యునాని ఆసుపత్రి చౌరస్తా తదితర ప్రాంతాలకు సుమారు 2 కిలోమీటర్లు నడవా ల్సిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. మేము జంగిల్ లో ఉన్నామా...? పట్నం లో ఉన్నామా...? అని ప్రశ్నించారు. మౌలాలి పై ఎందుకు పాలకులకు ఇంత వివక్షత అని , మా గోడు పట్టించుకునే నాధుడు లేడా..? అని ప్రశ్నించారు. ఇప్పుడైనా ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో తామంతా మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయాన్ని ముట్ట డిస్తామని కాలనీ వాసులు హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మార్చి 10, (ప్రజాజ్యోతి):

ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగధీష్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ముస్లిం బస్తీ వాసులు ,ఎమ్మెల్యే ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సీసీ రోడ్లు, బోర్ వెల్ మరమ్మ త్తు తదితర సమస్యలను పరిష్కరించాలని స్థానికు లు, ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఆయన సానుకూ లంగా స్పందించి, ఆయా సమస్యలు దశల వారీగా పరిష్కారం చేస్తానని తెలి పారు. ఈ కార్యక్రమంలో ముస్లిం బస్తీ వాసులు జలీల్, ఖదీర్, మక్బూల్, ఇబ్ర హ్మిం, బీఆర్ఎస్ నాయ కులు ఖలీల్, వాహీద్, శ్రీకాంత్, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఎక్కడైతే స్త్రీలు పూజించబడుతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు

* సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక రాజకీయ రంగాల్లో మహిళలు రాణించాలి
* మరో మదర్ థెరిస్సా సబ్ రిజిస్ట్రార్ తస్లీమా
* అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి10 (ప్రజా జ్యోతి):** ఎక్కడైతే స్త్రీలు పూజించబడుతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు. సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక రాజకీయ రంగాల్లో మహిళలు రాణించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ములుగు జిల్లా కేంద్రంలోని సాధన స్కూల్ ముందు ఉన్న గ్రౌండ్ సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా అద్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..సబ్ రిజిస్ట్రార్ గా ఉద్యోగం చేస్తూ సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు సేవ చేస్తూ మానవత్వాన్ని చాటుతున్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమాకు అభినందనలు తెలుపుతూ ములుగు జిల్లా కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించడం సంతోషదాయకమని అన్నారు.స్త్రీ లేకపోతే జననం లేదు,స్త్రీ లేకపోతే గమనం లేదు,స్త్రీ లేకపోతే సృష్టి జీవం లేదు,స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు.సమాజంలో మహిళ లేకుండా సృష్టి లేదు. కానీ మగవాళ్ల భావజాలం మార్చాల్సిన అవసరం ఉంది.ఎక్కడైతే స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెబుతారు. సమస్యలకు పారిపోకుండా ఎదుర్కోవాలి, అప్పుడే మనకంటూ ఓ విజయం ఉంటుంది. మనమంటూ ఓ చరిత్రలో నిలబడతాం.మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూసే సమాజం సరికాదన్న ఆమె,ఒకనాడు మాతృస్వామిక సమాజం నుంచి నెమ్మదిగా పితృస్వామ్యం దిశగా పరిస్థితులు మారాయన్నారు.మహిళా దినోత్సవ స్ఫూర్తిని అందిపుచ్చుకొని అతివలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక,రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. మహిళలు నాయకత్వ లక్షణాలను అవలంబించుకోవాలి.

మహిళలు ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణి రుద్రమ, సమ్మక్క - సారలమ్మల ఆదర్శంగా తీసుకొని మేము ఎవరికి తీసిపోమంటూ ప్రతికూలతలోను అవకాశాలను చేజిక్కించుకుంటూ నాయకత్వ లక్షణాలను అవలంబించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా తస్లీమా మహ్మద్ మాట్లాడుతూ..మహిళల అభ్యున్నతి,చట్టాలపై అవగాహన,మహిళల సాధికారిత,స్వయం సహాయక రంగాలపై అవగాహన కల్పించడం కోసం అమెరికాలో ఉండే కొంతమంది ఎన్నారైల సహకారంతో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ముందుగా అతిథులచే జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేశారు. మహిళలు ఇలానే జీవించాలనే ఫార్ములా ఏమి లేదని,తన కోసం తన కుటుంబం కోసం ఆడవాళ్ళు తీసుకునే నిర్ణయాలను గౌరవించాలని,మహిళకు తన శక్తి సామర్థ్యాలెంటో మహిళలకు తెలుసునని, సమ భావనతోనే మహిళా సాధికారిత సాధ్యం అవుతుందని,ఏ రంగాలలోనైనా మహిళలు మహారాణులుగా ఎదుగుతున్నారని సీతక్క అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి. చిన్న చిన్న సమస్యలకు భయపడకుండా సమస్యలను అధిగమించి ముందుకు వెళ్తేనే విజయం సాధిస్తామని అన్నారు. మాలావత్ పూర్ణ మాట్లాడుతూ..అనుక్షణం తాను ఒదుగుతూ ఆప్యాయత అనురాగాలు పంచుతూ కుటుంబ భాధ్యతల భారాన్ని మోస్తూ అందరికీ మహిళలు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు,ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళలు హాజరై ఉపన్యసించారు.ఈ కార్యక్రమంలో ఎవరెస్ట్ అధిరోహించిన గిరిజన మహిళ మాలావత్ పూర్ణ, స్వతంత్ర మహిళా జర్నలిస్ట్ తులసీ చందు,ఫ్యాషన్ డిజైనర్ నిహారిక రెడ్డి,ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ హన్మకొండ ప్రిన్సిపాల్ జ్యోతి,యూనివర్సిటీ ప్రొఫెసర్లు,గైనకాలజిస్టు ప్రీతి దయాల్,జడ్పీ కో ఆప్షన్ మెంబర్ వలియాభీ సలీం, టిఎన్జీఓస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత,జిల్లా కన్వీనర్ సరోజ,ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



**శాయంపేట మార్చి 10 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని పత్తిపాక గ్రామంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం సభ్యులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య హనుమకొండ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ భారతీయ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావత్రి గారే అని అన్నారు.సమాజ నిర్మాణం కోసం పిల్లలు వద్దనుకొని అనాధలను తన పిల్లలుగా స్వీకరించిన దయామయురాలు సావిత్రి అన్నారు. ఆ కాలంలో వితంతువులను అశుభంగా భావించే హిందూ సమాజంలో వితంతు మహిళలకు విద్యను అందించేందుకు దేశంలోనే మొదటి మహిళ పాఠశాలను స్థాపించిన ఘనత సావిత్రి పూలె గారికి దక్కుతుందని అన్నారు .సావిత్రి బాయి పూలె జీవితాన్ని స్పూర్తి గా తీస్కొని సమాజంలో మహిళలు ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు మొగ్గం నరేష్, కొంగర రాజశేఖర్, పరుమాండ్ల ప్రమోద్,సాయి తిలక్, నాలికె తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శాయంపేట మార్చి 10 ప్రజా జ్యోతి :** పత్తిపాక గ్రామంలో రవీంద్ర భారతి విద్యా నికేతన్ పాఠశాలలో 2004-2005 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సమ్మేళనంలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు,ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగావిద్యార్థులకు విద్యాబుద్ధులు బోధించిన అధ్యాపకులు కుమారస్వామి మల్లయ్య లక్ష్మీప్రసాద్ సత్యం శ్రీనివాస నిరంజన్ బిక్షపతి నవీన్ లకు పూ లమాలలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చైతన్య రమ్య సుజాత శ్రీలత కృష్ణవేణి రమ్యశ్రీ అరుణ సరిత ప్రియాంక్ శ్రీకాంత్ రాజేష్ ధర్మారెడ్డి మహేష్ రాజేందర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాలకుర్తిలో సావిత్రిబాయి పూలే వర్ధంతి



**పాలకుర్తి, మార్చి 10(ప్రజాజ్యోతి):** ప్రముఖ సంఘ సంస్కర్త, భారత తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంఛార్జి పులి గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి న సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంఛార్జి, కాంగ్రెస్ ఓబిసి సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పులి గణేష్ గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి మహాత్మా జ్యోతి భాపూలే సతీమణి గా వారి ఆదర్శాలతో సంఘ సంస్కర్త గా అనేక సంస్కరణలు చేపట్టారు అన్నారు. అలాగే భారత దేశ తొలి ఉపాధ్యాయునిరాలు గా ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, గూడూరు లెనిన్ మేరు, మహమ్మద్ జమాలుద్దిన్, ఇమ్మడి వీరన్న, మాడరాజు యాకయ్య రజక, పుప్పాల రామ్మోహన్ చారి, నరసింహ చారి, మారోజు భాస్కర చారి, రాపాక రాము, సోమ నర్సయ్య విశ్వబ్రాహ్మణ, రాజు నేత, టి.శ్రీనివాస్, తాడూరు రమేష్, జి. సురేష్, రవి, మదనచారి, మునిగాల మహేశ్వర్ మేరు,యూత్ నాయకుడు మార్గం సాయి సందీప్ తేజ నేత తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణి

**మరిపెడ,మార్చి10 (ప్రజా జ్యోతి)** ఆగస్త్యేశ్వర స్వామి జాతర సందర్భంగా బిఎస్పీ ఆధ్వర్యంలో భక్తులకు బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ అసెంబ్లీ మహిళ కన్వీనర్ జినక సువార్త మజ్జిగ పంపిణి చేశారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో గత మూడురోజుల నుండి మహాశివరాత్రి సందర్భంగా జాతర జరుగుతుంది. ఈజాతరలో మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జినక సువార్త మాట్లాడుతూ మూడురోజులు జరిగే ఈజాతరకు మూడు, నాలుగు జిల్లాలల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఆగస్త్యేశ్వర స్వామి ని దర్శించుకుంటారని కాని 365 జాతీయ రహదారికి కిలోమీటన్నర దూరం మాత్రమే ఉన్న గత పాలకులు గాని, ప్రస్తుత పాలకులు గాని శాశ్వత రోడ్డు నిర్మించుటలో పూర్తిగా విఫలం చెందారని, ప్రభుత్వ అధికారులు కూడ వివక్ష చూపిస్తూ కనీసం భక్తుల కోసం సరైన ఏర్పాట్లు కూడ చేయకపోవడం తొ భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుచున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి జాతీయ రహదారి నుండి గుట్టమీదికి శాశ్వతంగా రోడ్డు నిర్మించి, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి,అసెంబ్లీ నాయకులు కొండ్రు పరశురాములు,గ్రామ అధ్యక్షులు జినక ప్రకాష్, నాయకులు,పోలేపంగు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమితాషా మహాసమ్మేళన సభ విజయవంతం చేయాలి

* సిరోల్ మండల ఇంచార్జి ఓబీసీ జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్



**మహబూబాబాద్ జిల్లాప్రతినిధి మార్చి 10(ప్రజాజ్యోతి ):** డోర్నకల్ నియోజకవర్గం సిరోల్ మండలములో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ మహబూబాబాద్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ సభాధ్యక్షతన పోలింగ్ బూత్ అధ్యక్షులు,ఆపై స్థాయి కార్యకర్తల విజయసంకల్ప మహాసమ్మేళనం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశంలో బీజేపీ సిరోలు మండల బాద్యులు జోగి దిలీప్, జాటోత్ వీరన్న నాయక్ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు .ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లో మరోసారి మోడీ సర్కార్ లక్ష్యంతో ఈనెల 12న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి కార్యకర్తల విజయసంకల్ప మహాసమ్మేళనంఏర్పాటు చేయడం జరిగింది అని , కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం కోసం పనిచేసే విధంగా దిశా నిర్దేశం చేస్తారు అని, బూత్ కమిటీ అధ్యక్షులు మరియు వివిధ మోర్చాల భాద్యులు, రాష్ట్ర, జిల్లా, మండల, పదాదికారులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కావడం ఖాయమని తెలిపారు.మహిళా దినోత్సవం సందర్భంగా వంట గ్యాస్ పై వంద రూపాయలు తగ్గించి మహిళలకు మోడీ కానుకగా అందించారు అని తెలిపారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు శక్తి వంచన లేకుండా పనిచేసి మూడో సారి అఖండ విజయం సాధించడం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ కమిటీ అధ్యక్షులు మరియు వివిధ మోర్చాల భద్యులు పాల్గొన్నారు.

## సీసీపీఎల్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం



**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 10 :** జయశంకర్ జిల్లా పరిధి లోని చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించే చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్(సిసిపిఎల్) జిల్లా స్థాయి క్రికెట్ పోటీల రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనట్లు సీసీపీఎల్ నిర్వాహక అధ్యక్షుడు చింతల మహేందర్ తెలిపారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో నిర్వాహక కమిటీ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ.ఏప్రిల్ మొదటి వారంలో సీసీపీఎల్ సీజన్ - 2 క్రికెట్ టోర్నమెంట్ మొదలవుతుందనీ, క్రికెట్ పై ఆసక్తి ఉన్న ప్రతి క్రీడాకారుడు టోర్నీలో ప్రవేశం కోసం రూ. 100లు రుసుము చెల్లించి తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. నమోదైన క్రీడాకారులను 10 మంది ఫ్రాంచైజ్ రూపంలో కొనుగోలు చేసి టీములను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, ఈ 10 మంది ఫ్రాంచైజ్ ఓనర్లు రూ. 4వేల చొప్పున యాజమాన్యానికి చెల్లించి ఓనర్ షిప్ ను సొంతం చేసుకుని అదనంగా క్రీడాకారులను వేలంపాటలో కొనుగోలు చేయాలన్నారు. ప్రతి ప్రాంచైజర్ 15 మంది క్రీడాకారులను కొనుగోలు చేయవలసి ఉంటుందని, కొనుగోలులో టీం పరిమితి రూ.15 వేలకు మించరాదన్నారు. 15 మంది క్రీడాకారులతో కూడిన టీం కోఆర్డినేషన్ పూర్తి బాధ్యత ప్రాంచైజర్ దే. సిసిపిఎల్ టోర్నీలో రిజిస్ట్రేషన్ నమోదు చేసుకున్న క్రీడాకారుల్ని ఏదైనా ఫ్రాంచైజర్ కొనుగోలు చేయకపోతే యాజమాన్యానికి సంబంధం ఉండదు, నమోదు చేసుకున్న రిజిస్ట్రేషన్ రుసుము రూ.100 తిరిగి చెల్లించబడవు అన్నారు . ఈ నెల మార్చి 21న టోర్నీ ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, సీసీపీఎల్ అఫీషియల్ లోగో అధికారికంగా ప్రకటిస్తామన్నారు. ఆసక్తి ఉన్న జయశంకర్ భూపాలపల్లి పరిధిలోని క్రీడాకారులు టోర్నీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. క్రీడాకారులు యాజమాన్యానికి సహకరించి విజయవంతం చేయాలని కోరారు. పూర్తి వివరాలకు 91823 28152, 96660 98924 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీపీఎల్ నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇల్లుఇస్తే అడ్డుకొని తీరుతాం



- గిరిజన చట్టాలను సమాధి చేస్తేనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందా..?
- ప్రత్యేక ఆర్డినెన్సు తెచ్చి 29 ప్రభుత్వ శాఖల్లో ఆదివాసీలను నియమించాలి.
- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం.నాగరాజు డిమాండ్.

**వెంకటాపురం మార్చి 10 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం రాష్ట్రంలో అభివృద్ధి గిరిజనుల సమాధుల పైన జరుగుతోందని ఆదివాసీ నవనిర్మాణ సేన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు ఆరోపించారు.ఆదివారం ఒంటిమామిడి గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి కుంజ.మహేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాల వల్ల దేశంలోనీ ఆదివాసీల జీవన విధానం అధమ స్థానానికి చేరుకుందనీ మండిపడ్డారు.పదకొండో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి గృహలక్ష్మి పథకంను ప్రారంభించడానికి వస్తున్న నేపథ్యంలో షెడ్యూల్డ్ చట్టాలను సమాధి చేయడానికి భద్రాచలం వస్తున్నారా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు.షెడ్యూల్డ్ ప్రాంతమైన భద్రాచలం నియోజక వర్గంలో వలస గిరిజనేతరులకు1/70 చట్ట విరుద్ధంగా గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు ఎలా కేటాయిస్తారని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉంటూ రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన ఐదవ షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజన చట్టాలను ఉల్లంఘించడం పైన నాగరాజు తీవ్ర అభ్యంతరం వ్యక్తచేశారు. ప్రభుత్వాలు,పాలకులు మారిన గిరిజన చట్టాల పైన వారి వైఖరి మారడం లేదన్నారు. నీళ్ళు ,నిధులు,నియామకాలు ఆంధ్రోళ్లు దోచుకుంటున్నారని పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిజానికి దోపిడీకి గురయ్యేది ఆదివాసీలే అని అన్నారు.ఏజెన్సీ ప్రాంతం లోని గోదావరి జలాలు,ఖనిజ సంపద,ఉద్యోగాలు అన్ని అన్యాక్రాంతం అవుతున్నాయని ఆయన తెలియజేశారు.ఐదో షెడ్యూల్డ్ ప్రాంతాల్లో తిష్ట వేసిన దోపిడీదారులు అయిన వలస గిరిజనేతరులను మైదాన ప్రాంతానికి రలించి,వారి అక్రమ ఆస్తులను ఆదివాసీలకు పంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ డిమాండ్ చేశారు.గడిసిన ఎన్నికల్లో ఆదివాసీలు మొత్తం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన్నప్పటికి ప్రభుత్వం మాత్రం బంజారాలు, గిరిజనేతరుల పక్షాన నిలబడటం దుర్మార్గపు చర్య అన్నారు.ఉమ్మడి షెడ్యూల్డ్ మండలాలను గత ప్రభుత్వం విచ్చిన్నం చేసి గిరిజన ఉప ప్రణాళిక గ్రామాలను సైతం మైదాన ప్రాంతాల్లో కలిపి గిరిజనుల జీవన విధ్వంసానికి కారణం అయిందని పేర్కొన్నారు.ఉమ్మడి షెడ్యూల్డ్ మండలాలను ఆ నియోజకవర్గ,జిల్లాల పరిధిలోనే మరలా యదాతదంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ నిరుద్యోగుల కోసం ప్రత్యేకమైన ఆర్డినెన్సు సత్వరమే తీసుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు.అధికరణ 244 ప్రకారం ఐదో షెడ్యూల్డ్ ప్రాంతం స్వయం ప్రతిపత్తి కలిగినది కాబట్టి 29 ప్రభుత్వ శాఖలో ఆదివాసీలనే నియమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోతురాజు, గోపి, గణేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి బానోత్ కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 10 ( ప్రజా జ్యోతి ):** మరిపెడ మండలం కేంద్రంలో బీజేవైఎం మరిపెడ టౌన్ అధ్యక్షులు బానోతు సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా పూల దండతో సావిత్రి బాయి పూలే వర్ధంతి జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు కృష్ణ నాయక్ పాల్గొని వారు మాట్లాడుతూ మహిళా సాధికారిత మహిళల విద్య కోసం వారు చేసిన కృషి ఎనలేనిది వారి అడుగుజాడల్లో మనం నడవాలని వారి లక్ష్యం కోసం పాటు పడాలని బుల్లెట్ కృష్ణ నాయక్ కోరారు ఈ కార్యక్రమంలో బీజేపీ టౌన్ అధ్యక్షులు భూక్యా లింగం ప్రధాన కార్యదర్శులు హుస్సేన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు పులి శ్రీను బూత్ అధ్యక్షులు వెంకటేష్ సాగర్ పండు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అఖండ భారతంలో మొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గారు



**రఘునాథపల్లి, మార్చ్ 10 ( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఏఎస్ఆర్ గార్డెన్ లో జనగామ జిల్లాకు సంబంధించినటువంటి స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం జరిగింది. జనగామ పట్టణ కేంద్రంలో చదువుకోవాలని ఆశ ఉండి ఆర్థిక స్తోమత లేని దళిత విద్యార్థులకు దాదాపు 25 సంవత్సరాల క్రితం స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ ను ఏర్పరచడం జరిగింది, హాస్టల్లో చదువుకొని వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వపు విద్యార్థులు అందరూ కలుసుకొని ఈ అఖండ భారత దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు విద్యను అందించిన మొట్టమొదటి మహిళా టీచర్ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గారి వర్ధంతిని పురస్కరించుకొని మీ సావిత్రిబాయి పూలే గారికి పూల మాలతో ఘనంగా నివాళులర్పించిన తదుపరి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది.దాదాపు 25 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ హాస్టల్లో సాధక బాధలు , అప్పటి అనుభవాలు సంతోషాలు పంచుకొని చాలా సంతోషంగా వేడుకను నిర్వహించుకోవడం జరిగింది... ఇట్టి కార్యక్రమంలో కోయ్యడా మల్లేష్, జేరిపోతుల సుధాకర్, రడపాక ఆదాం, కోతి విజయ్, గద్దల కిషోర్, కంతి సిద్ధిరాములు జేరిపోతుల రాజశేఖర్, షాడ మల్లేష్, ముసిపాట్ల నరేందర్, కత్తి మొగిలి, కేశవ కృష్ణ, తగరపు మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# అడవిలో కరెంటుకు అభాగ్యులు బలి

* ఫారెస్ట్ అధికారుల విధులు ఎక్కడ
* బీట్ ఆఫీసర్లపర్యవేక్షణ లేదు
* ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ



**భూపాలపల్లి బ్యూరో మార్చి 10 (ప్రజా జ్యోతి):** మహాదేవపూర్ మండల కేంద్రంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు సెక్షన్ ఆఫీసర్లు రేంజ్ ఆఫీసర్లు క్షేత్ర స్థాయిలో పర్యవక్షణ లేకపోవడం చాలా స్పష్టంగా తెలియ వస్తుంది ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వల్లే కరెంటు షాక్ లతో పలువురు నిర్దాక్షంగా మరణించిన కారణాలు ఎన్నో ఉన్నాయి ఓ కానిస్టేబుల్ మరణించడానికి ఫారెస్ట్ అధికారులే కారణమని స్పష్టంగా అర్థమవుతుంది అటవీ ప్రాంతాల్లో డ్యూటీ చేయాల్సిన ఫారెస్ట్ అధికారులు తమకేం సంబంధం అన్నట్టుగా వ్యవహరించడం వారి నైతిక విలువలకే వదిలేస్తున్నాం మండల కేంద్రంలో ఫారెస్ట్ అధికారులు విధులు నిర్వహించకపోవడం స్పష్టంగా తెలియ వస్తుంది

అడవిలో కరెంటు వైర్లు మరియు ఇతరత్రా అడవి జంతువులను బలి చేయడానికి పూనుకున్న వ్యక్తుల విషయంలో ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమైన చర్యగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ విమర్శించారు.గత వారం క్రితం గతంలో నస్తుపల్లి అటవీ ప్రాంతంలో కానిస్టేబుల్ మరణించడానికి ఫారెస్ట్ అధికారులే కారణం కాదా అని సురేష్ విమర్శించారు. గత వారం లో మహాదేవపూర్ ఎస్సై అడవి జంతు మాంసాన్ని స్వాధీనం చేసుకున్నాడు వారిపై చట్టరీత్య చర్య తీసుకున్నాడు కానీ ఫారెస్ట్ అధికారి రేంజ్ ఆఫీసర్ కు సమాచారం లేకపోవడం విడ్డూరమని బెల్లంపల్లి సురేష్ విమర్శించారు.మాకేం సంబంధం లేనట్టుగా వ్యవహరించడం చాలా దురుష్టకరమని ఇప్పటికైనా ఫారెస్ట్ జిల్లా అధికారి స్పందించి తమ రేంజ్ ఆఫీసర్ సెక్షన్ ఆఫీసర్ బీట్ ఆఫీసర్లు ఏం ఏం చేస్తున్నారో నివేదిక తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజలంతా ఒక్కటేనని వెలుగెత్తి చెప్పిన గొప్ప యోగి సేవాలాల్ మహరాజ్

## ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్

## ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్ జయంతి

తుంగతుర్తి మార్చి 10 (ప్రజా జ్యోతి) కుల, మతాలను ప్రోత్సహించడం వల్లే అనేక ఇబ్బందులు వస్తాయని గ్రహించి సమాజంలో మనమంతా ఒక్కటే అన్న భావజాలాన్ని వెలుగెత్తి చెప్పిన గొప్ప యోగి అని ఆరాధ్య పౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంతు సేవాలాల్ జయంతి వేడుకలను కార్యక్రమ సమన్వయకర్త ఆరాధ్య పౌండేషన్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో



ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి సిరి ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొని గిరిజన సంప్రదాయ



నృత్యాలతో ఆటపాటలతో అలరించారు. యువతులు, మహిళలతో కలిసి బంజారా సాంప్రదాయ నృత్యం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంత్ సేవాలాల్ మహా రాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అన్నారు. గిరిజనులకు దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పతనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారని పేర్కొన్నారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని వెల్లడించారు. దీంతో శ్రీ సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలని సూచించారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అధికారికంగా తెలంగాణ రాష్ట్రంలో తప్ప దేశంలో ఇంకెక్కడా జరపడం లేదంటే ఇది మన రాష్ట్ర గొప్పతనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా యుద్ధ నౌక ప్రజా కవి, కళాకారుడు గిద్దే రామ నర్సయ్య తన ఆటపాటలతో కార్యక్రమాన్ని ఉద్రూతలూగించరు. ఈ వేడుకల్లో ఆరాధ్య ఫౌండేషన్ ఫౌండర్ శ్రీకాంత్ రాజ్, మహారాష్ట్ర కోయిల్ ఫడ్ గిరిజన పూజారి రమేష్ మహారాజ్, వరంగల్ సీఐ కాన్సిరాం నాయక్, డాక్టర్ రమేష్ నాయక్, రామచంద్ర నాయక్, సొమ్లా నాయక్, అంబటి రాములు, రమేష్ నాయక్, రామ్ సింగ్ నాయక్, నాగేందర్ నాయక్, ఆరాధ్య ఫౌండేషన్ వివిధ మండలాల అధ్యక్షులు, సభ్యులు, గిరిజన సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే

తుంగతుర్తి మార్చి 10 (ప్రజా జ్యోతి)

అన్న గారిని వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. ప్రముఖ సంఘసంస్కర్త మొట్టమొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా గోపగాని రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గ



కేంద్రంలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కులమత భేదాలు లేని సమాజాన్ని రూపొందించిన సావిత్రిబాయి పూలే నేటితరం మహిళలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని గుండ గాని రాములు గౌడ్, మల్లెపాక వెంకన్న, వెంకట్ నారాయణ, శ్రీను, వెంకటేష్, ప్రసాద్, సైదులు, షమీర్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆలేరు, మార్చి 10, (ప్రజాజ్యోతి): హమాలి కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు.



ఆదివారం ఆలేరు పట్టణం కు హమాలి కార్మికుల సంఘం అధ్యక్షుడు అంగిరేకుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మొరిగాడి రమేష్ మాట్లాడుతూ హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని, భవన నిర్మాణ కార్మికులకు ఏ విధంగానైతే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిన తరహాలో వారికి కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. హమాలీ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, నివేశ స్థలం ఉన్న కార్మికులకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని, స్థలం లేని వారికి ప్రభుత్వం వెంటనే నివేశా స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని అన్నారు. కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్లు అందజేయాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోట్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎగ్గిడి ఐలయ్య, చిమ్మి సుధాకర్, బండ సిద్ధులు, గోపాల జగన్, మాడిశెట్టి బిక్షపతి, ఆరే నరసయ్య, డి నరేష్, చిమ్మి ప్రభాకర్, బి మల్లయ్య, పి శ్రీను, పి ప్రభాకర్, ఎమ్మే కృష్ణ తదితరులున్నారు.

## ఎండిన వరి పంట పొలాలకు నష్ట పరిహారం చెల్లించాలి

**రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ.**

నడిగూడెం, మార్చి 10, ప్రజా జ్యోతి :

మండలంలో ఎండిన వరి పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ



అన్నారు. ఆదివారం మండలంలోని వేణు గోపాలపురం గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వందల ఎకరాల్లో వరి పంట పొలాలు ఎండిపోయి దెబ్బతిన్నాయని ఎండిపోయిన వరి పొలాలకు ఎకరానికి 20,000 రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రేఖ తిరపయ్య, సంపత్ పిచ్చయ్య, నరిబాబు, సోమలింగం, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న సంక్షేమ నిధులు విడుదల చేయాలి

నడిగూడెం, మార్చి 10, ప్రజా జ్యోతి:

పెండింగ్ లో ఉన్న ఫోను నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను వెంటనే విడుదల చేసి భవన నిర్మాణ కార్మికులకు అందజేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల మండల 3వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే పోరాటానికై భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ సందర్భంగా మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి. తిరుమలేష్ కార్యదర్శిగా చిక్కుళ్ల ఉపేందర్ మరో 11 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వల్లెపు శ్రీనివాస్, లక్ష్మయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# రాజ్యాధికారమే ఏకైక లక్ష్యం

## ఏపీ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డి హరి బాబు

నడిగూడెం, మార్చి10 ,ప్రజా జ్యోతి:



రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా బీసీలు పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. హరి బాబు కోరారు.

రెండు తెలుగు రాష్ట్రాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా తెలుగు రాష్ట్రాల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమాక పత్రం అందుకున్న డి హరిబాబును, బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ లను యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులందరూ ఏకమై ఐకమత్యంతో ముందుకు వచ్చి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసి రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా పోరాటాలు చేసి లక్ష్యం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. బీసీలందరినీ ఐకమత్యంతో ఏక%శీ% చేయటానికి కంకణం కట్టుకున్న బీసీ ఐక్యవేదికను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల బీసీలందరినీ ఏకం చేయడమే తన ముందున్న కర్తవ్యం అన్నారు. అడుక్కుంటే అధికారం ఎన్నటికీ రాదు. పోరాటంతో పాటు, ఓటు అనే ఆయుధంతో అధికారం చేజిక్కించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక యువజన సంఘం అధ్యక్షులు అందేల కుమార్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు...

## నాంపల్లి మండల బీజేపి అధ్యక్షుడిగా దాచేపల్లి నరసింహ నియామకం

నాంపల్లి,మార్చి,10(ప్రజా జ్యోతి):

భారతీయ జనతా పార్టీ నాంపల్లి మండల నూతన అధ్యక్షుడిగా నాంపల్లి మండలం గట్లమల్లేపల్లి గ్రామానికి చెందిన దాచేపల్లి నర్సింహా



ఎన్నికైనారు. అనంతరం బీజేపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి నియామక పత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా దాచేపల్లి నర్సింహా మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తానని అన్నారు. తన నియామానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, ఏరెడ్ల శ్రీనివాస రెడ్డి, దూడల బిక్షం, నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో వుంటూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై ఉద్యమాలు చేస్తామని అన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై

ఆలేరు, మార్చి 10, (ప్రజాజ్యోతి): రానున్న వేసవి కాలంలో దాతలు, స్వచ్చంద సంస్థలు చలివేంద్రాల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని ఆలేరు ఎస్సై శ్రీనివాసరాజు అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని




రైల్వే గేట్ సమీపంలో మారోమ్ ఇమామ్ సాహెబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏం ఏ ఏజాజ్, కొలనుపాక గ్రామ మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మి ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్ సంగు భూపతి, వినోద్ కుమార్, స్వామి రెడ్డి, ఎండి గౌస్, ఎండి రఫీ, నరేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు వర్గాలుగా చీలనున్న నాంపల్లి బీజేపి మండల పార్టీ

## మండల బీజేపి అధ్యక్ష పదవి తెచ్చిన తిప్పలు

నాంపల్లి,మార్చి,10(ప్రజా జ్యోతి): బీజేపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ ఆదివారం నాంపల్లి మండల అధ్యక్షులు గా దాచేపల్లి నరసింహా ను నియమించారు.

నాంపల్లి మండల బీజేపి అధ్యక్ష ఎన్నిక ఆ పార్టీలో ముసలం పుట్టించింది. మండలంలో ఆ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది.

నల్లగొండ జిల్లా బీజేపి అధ్యక్షుడు నాగం వర్షిత్ నాంపల్లి మండల బీజేపి అధ్యక్షునిగా దాచేపల్లి నరసింహా ను నియమించిన విషయం విధితమే. శనివారం బీజేపి మండల ముఖ్య నాయకులు రహస్యంగా ఒకరి ఇంట్లో సమావేశం ఏర్పాటు చేసుకొని మందస్తుగా చేసుకున్న ప్లాన్ ప్రకారం తూతూ మంత్రంగా సమావేశం పెట్టీ ఆశవాహుల పేర్లు తీసుకొని బీజేపి అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, బిజెపి రాష్ట్ర మాజీ కార్యావర్గ సభ్యులు ఎరేడ్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్న సమావేశంలోనే ఇక్కడే అధ్యక్షుని ఎంపిక చేయాలని పార్టీ సీనియర్ నాయకులు కోరినా కూడ పట్టించుకోకుండా సమయం లేదు అని చెప్పి వెళ్ళిపోయారు. కావాలి అనే పార్టీలోని కొంత మంది కార్యకర్త లని అధ్యక్షులు పోటి రేసులో ఉంచి ఇక్కడ నిర్ణయం తీసుకోకుండా జిల్లా నుండి ప్రకటన చేసి మండలంలో పార్టీ ఎదుగుదలకు త్రీవ అన్యాయం చేశారని నాయకులు అవేదన చెందారు. ఇదే విషయంపై సోషల్ మీడియాలో కార్యకర్తలు పోస్టింగ్ లు పెట్టారు. మండలంలో బీజేపీ పరిస్థితి..మండలంలో ఇప్పటివరకు అగ్రకులాలకు చెందిన వాళ్లే బీజేపీలో పెత్తనం చెలాయించి బీసీ, నాయకులు ను ఎదగకుండా కుట్రలు చేస్తున్నారని కార్యకర్తలు ఆరోపించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎంపికలో కనిపించిన లోపాలు పోలింగ్ బూత్ స్థాయిలో అధ్యక్షుల అభిప్రాయం తీసుకోలేదు. మండలంలోని బీజేపీ పదాధికారులు మండల పార్టీ , సీనియర్ నాయకులకి సమాచరం లేకుండా అభిప్రాయము లేకుండా ప్రకటన చేశారని పోటీలో ఉన్న నాయకులు తెలిపారు. గతంలో బిజేపీ మండల అధ్యక్షులుగా పనిచేసిన దాచేపల్లి నరసింహ నియామకం వెనుక బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి జోక్యం చేసుకోవడం వల్లనే నాలాంటి నిజాయితీగల బీజేపీ కార్యకర్త కు తీవ్ర అన్యాయం జరిగిందని సామాజిక మాధ్యమాలలో బీజేవైఎం జిల్లా కోశాధికారి పానగంటి మహేశ్ గౌడ్ తన ఆవేదనను తెలియచేశారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నానని మండల, జిల్లా స్థాయిలో పార్టీ కొసం నిరంతరం పనిచేసే సమయంలో పార్టీ కోసం 14 రోజుల జైలు జీవితం గడిపానని అవేదన చెందారు. తనపై ఇప్పటికి రెండు కేసులు ఉన్నాయని అన్నారు. పార్టీ నాయకులు నాకు ఇంతా అన్యాయం చేస్తారని అనుకోలేదని తన బాధను తెలియచేశారు..

## శివాజీ విగ్రహ స్తూపం కూల్చివేత హేయమైన చర్య కారకులను చట్టప్రకారం శిక్షించాలి

**-హిందూవాహిని జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన రామకృష్ణ**

మిర్యాలగూడ, మార్చి10, ( ప్రజా జ్యోతి ) :

మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన హిందువుల ఆరాధ్య దైవం ఛత్రపతి శివాజీ మహారాజ్ దిమ్మెను(విగ్రహ స్థూపం) కూల్చి వేసి, చిత్రపటాన్ని చెత్తలో పడేసి, కాషాయ జెండాను చించేసిన వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని హిందూవాహిని



జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన రామకృష్ణ అన్నారు. ఇదే విషయమై శనివారం రాత్రి డీఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఫిబ్రవరి 19న చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఇందిరమ్మ కాలనీలో శివాజీ విగ్రహ(దిమ్మె ను) స్థూపాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దిమ్మెను కూల్చి, చిత్రపటాన్ని చెత్తలో వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పరమత సహనం పాటిస్తూ ముందుకు సాగాల్సిన తరుణంలో శివాజీ మహారాజ్ చిత్రపటం చెత్తలో వేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కారకులపై చట్ట పరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూవాహిని జిల్లా ఉపాధ్యక్షుడు పందిరి మధు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేష్ , కార్యదర్శులు వరకాల సురేష్, సాధినేని నాగేశ్వరరావు, కాముని సతీష్, కాలనీ వాసులు మురళి చారి, నందిపాటి నరేష్, ఉబ్బపల్లి శంకర్, పందిరి గౌతమ్, దొంగరి శివ, బండి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# సామాజిక మహిళా విప్లవానికి స్ఫూర్తి సావిత్రి బాయి పూలే-బిసి జె ఎ సి

## 128వ వర్ధంతి సందర్బంగా ఘనంగా నివాళులు

మిర్యాలగూడ, మార్చి 10, ( ప్రజా జ్యోతి ):

సామాజిక మహిళా విప్లవానికి స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే అని బిసి జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణం లోని జ్యోతిరావు పూలే భవనం వద్ద బిసి జేఏసీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘ నాయకులు గుడిపాటి కోటయ్యలు మాట్లాడుతూ స్త్రీల విద్యకై కృషి చేసిన తొలితరం మహిళా ఉపాధ్యాయుని, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు



శ్రమించిన నాయకురాలు, కుల మతాలకతీతంగా స్త్రీ పురుషులు విద్యావంతులు కావాలని పాఠశాలలు నడిపి, ఎన్నో అవరోధాలను, ఆటంకాలను ఎదుర్కొంటూ ముందడుగు వేసిన సృజన శీలి సావిత్రి పూలే అన్నారు. ప్రపంచమే ఇల్లుగా చేసుకొని అనాథ, అభాగ్య బిడ్డలను ఆదరించిన సామాజిక విప్లవ మాతృమూర్తి, కరువు కాలాన జోలెపట్టి విరాళాలు సేకరించి ఆదుకున్న నిబద్ధత కలిగిన మహిళ, ప్లేగు వ్యాధిగ్రస్తుల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించిన సమాజ సేవకురాలుఆమె అని అన్నారు. తొలి మహిళా సంఘ సంస్కర్తగా ఉపాధ్యాయురాలుగా సమాజాన్ని మార్చిన ధీరవనిత చైతన్య స్ఫూర్తి అని, ఆమే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పట్టణంలోని జ్యోతిరావు పూలే భవనాన్ని పాలకులు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కొంతమంది ఈ మధ్యకాలంలో ఈ భవనాన్ని బిసి మండపముగా అని ప్రచారం చేశారని, ఇది మండపం కాదు జ్యోతిరావు పూలే భవనం కుల సంఘాలు, ఉద్యోగులు సమావేశాలు జరుపుకొనుటకు మాత్రమే ఈ భవనము అని అందరూ గమనించాలి కోరారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు జేఏసీ కో కన్వీనర్ జయరాజు, జిల్లా బిసి ఉ ద్యోగుల అధ్యక్షులు సర్నాల వెంకన్న, డివిజన్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి చేగొండి మురళి యాదవ్, బిసి సంఘం నాయకురాలు బంటు కవిత, బీసీ నాయకులు నల్లగంతుల నాగభూషణం, సుదర్శన్ రెడ్డి, ఆంగోతు కురువా, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్, టి.జి.యు.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ధీరావత్ ధర్మా నాయక్, ఆంగోతు తావుర్య నాయక్, రాజేశ్వరి, మంగా తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ ఆకస్మిక మరణం బాధాకరం

తుంగతుర్తి మార్చ్ 10 (ప్రజా జ్యోతి)

తుంగతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న విజయ్ కుమార్ ( 57)



అనారోగ్యానికి గురై మరణించారు. ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాదులో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. మృతుడి స్వగ్రామం మోతె మండలం నామవరం గ్రామానికి చెందినవారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలరు. ఆయన మృతి పట్ల మండల పరిషత్ అధ్యక్షురాలు గుండ గాని కవిత రాములు గౌడ్, ఎంపీడీవో శేషు కుమార్. ఎంపీ ఓ భీమ్ సింగ్ నాయక్. తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## జహీరాబాద్ పార్లమెంట్
# స్వతంత్ర అభ్యర్థిగా అభ్యర్థిగా కుంట రవి



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.

కామారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంటు కామారెడ్డి నియోజకవర్గంలో స్వాతంత్ర అభ్యర్థిగా ఎంపీ గా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు, గత ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల్లో కొంతమంది స్వతంత్ర అభ్యర్థులు ఎంపీ గా పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నారు, కామారెడ్డి జిల్లా శాబ్దిపూర్ గ్రామానికి చెందిన కుంట రవి అనే యువకుడు గత ఎమ్మెల్యే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు, ఎంపీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ఓ ప్రకటనలో తెలిపారు, యువతకు ఎన్నికల్లో ప్రాధాన్యం కలిగించాలని ప్రజలను కోరుతున్నాడు.

# మూడు తొమ్మిదులు పోయాయి రెండు లక్షల రుణమాఫీ లేదు

- మాయ మాటలతో ప్రజలు మోసపోయారు
- మార్చ్ 17 తర్వాత ప్రజల్లోకి వెళ్దాం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు







**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.** ప్రస్తుతం మనం గతం గురించి మాట్లాడుకోవద్దని భవిష్యత్తు గురించి ఆలోచిద్దామని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్య గార్డెన్లో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ లోకి వెళ్తున్నారని ఏ కార్యకర్త కూడా దిగులు చెందవలసిన అవసరం లేదని ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గంప గోవర్ధన్ మీకు అండగా ఉన్నారు ఉంటారని వచ్చే ఎంపీ ఎన్నికల్లో గంప గోవర్ధన్ నాయకత్వంలోనే ఎన్నికలకు వెళ్దామని అన్నారు గత ఎన్నికలలో ఎవరికి వారే నా ఒక్క ఓటు వేయకుంటే కేసీఆర్ గెలుస్తాడు మా ఒక్క ఊరు వేయకుంటే కేసీఆర్ గెలుస్తాడని ఆలోచనతోటి అందరూ అలా అనుకొని కేసీఆర్ ఓడిపోయాడు అన్నారు సూర్యుడు మబ్బుల చాటుకు పోయినంతమాత్రాన తిరిగి రావడానికి కాదు ఎవరైనా ఒక సారి కనిపించకుండా పోతేనే ఆ విలువ తెలుస్తుంది అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో రైతులు ఎంత ఇబ్బంది పడుతున్నారో రైతులకు తెలుసన్నారు పంటలు ఎండిపోయి పెట్టుబడి రాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు.

**మూడు తొమ్మిదిలు పోయాయి రెండు లక్షల రుణమాఫీ కాలే**

డిసెంబర్ 9 న సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ జనవరి 9, ఫిబ్రవరి 9, మార్చి 9 మూడు తొమ్మిదులు పోయిన గాని ఇప్పటివరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ దక్కలేదన్నారు. డిసెంబర్ 8 రాగానే తెల్లవారతే మాకు రెండు లక్షల వరకు రుణమాఫీ అవుతుందనీ, తిరిగి మేము బ్యాంకులలో నుండి రుణాలు తెచ్చుకోవచ్చని రైతులు ఎంతగానో ఎదురు చూశారని ఆ తర్వాత గాని రైతులకు చేతగాని కాంగ్రెస్కు ఓటు వేశమని తెలియ లేదన్నారు. తండ్రి పేరు చెప్పుకొని నేను పదవుల పొందుతున్నానని రేవంత్ అంటున్నాడు, బరాబర్ మా తండ్రి పేరు చెప్పుకుంటానని ఆయన తెలంగాణ పితగా పేరు పొంది తెలంగాణ కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడినా వ్యక్తి అని అలాంటి గొప్ప వ్యక్తి పేరు ఎవరైనా చెప్పుకుంటారన్నారు. రేవంత్ నీలాగా ఆంధ్ర నాయకుల చెప్పులు మోసి, వాళ్ళ ముడ్లు కడిగి పదవులు నేను తెచ్చుకోలేదన్నారు. రేవంత్ రెడ్డికి రైతులపై ప్రేమ ఉంటే మార్చి 14 నుండి ఎంపీ కోడ్ అమల్లోకి రావచ్చు అని, ఈలోపు రైతులకు ప్రతి క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తానన్న దానికి జీవో తేవాలని, ప్రస్తుతం కరెంటు సరిగా లేక నీరందక ఎండుతున్న వరి పంట పొలాలకు ఎకరనికి పదివేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, రైతులకు రెండు లక్షల రుణమాఫీని వెంటనే ప్రకటించాలని, ఈ మూడు పనులు చేయాలన్నారు.

**కాంగ్రెస్ పార్టీకి వంద రోజులు నిండగానే ప్రజలకు వెళ్దాం.**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో మేము ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ మాట ప్రకారం మార్చి 17 నాటికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వంద రోజులు నిండుతాయని ఆ తర్వాత మనం జనాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయి ఎందుకు కాలేదు అని ప్రజల ముందే తెలుసుకుందాం అన్నారు. ఇకనుండి మనది ప్రజల కోసం పోరాటం అన్నారు. అనంతరం మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ విప్ గంప గోవర్ధన్ లు మాట్లాడుతూ మన పార్టీ కుటుంబం పెద్దదని పార్టీ కోసం పని చేస్తూ ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ బిజెపిలో మాయమాటలు చెప్పి కొన్ని ఓట్ల తోడైపో మాత్రమే వారు గెలిచారన్నారు కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తానని ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని అమలు చేయలేదన్నారు. యుద్ధం ముగిసింది అనుకుంటున్నాం కానీ తెలంగాణ కోసం పుట్టింది బిఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వ్యాఖ్యలను నమ్మి ప్రజలు వారిని గెలిపించాలని వారి కసం ప్రజల కోసం మనం పోరాటం పోరాడేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కెసిఆర్ కామారెడ్డిలో ఓడిపోవడానికి కారణం స్థానిక నాయకులైనని గంప గోవర్ధన్ ఓటమిని అంగీకరించారు. ఇప్పటికే ఆ బాధలో నుండి బయటపడలేకపోతున్నామన్నారు. కెసిఆర్ ఓటమికి తనను క్షమించవలసిందిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను సభాముఖంగా కోరారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముజబ్బోధిన్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జజుల సురేందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, ఐసిడిఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ నీట్టు జాహ్నవి, తిరుమల్ రెడ్డి, సుమిత్రానంద్, రమేష్ గుప్తా, లోయపల్లి నర్సింగరావు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుందలో హెూరాహెూరీగా కుస్తీ పోటీలు



**బిచ్కుంద మార్చి 10 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం కేంద్రంలోని స్థానిక శ్రీ సద్గురు బసవలింగప్ప సంస్థాన్ మఠం ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరిరోజు కుస్తీ పోటీలను నిర్వహించారు. కుస్తీ పోటీలకు జుక్కల్ నియోజకవర్గంతో సహా పోరుగు రాష్ట్రాలైన కర్ణాటక ,మహారాష్ట్ర,ల నుండి, కూడా ఎక్కువ సంఖ్యలో మల్ల యోధులు పోటీపడి పాల్గొన్నారు. కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చే మల్లయోధులకు ఎంతో ప్రత్యేకత ఉంటుందని పోటీదారులు పేర్కొన్నారు. కుస్తీ పోటీల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో భారీ



బందోబస్తు నిర్వహించారు. అనంతరం కుస్తీ పోటీలో గెలుపొందిన విజేతలకు శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య స్వామి ఆధ్వర్యంలో నగదును బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వివిధ పార్టీ ల రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు వివిధ సంఘాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ గ్రామంలో ఘనంగా బోనాలు

- నేడు కుస్తీ పోటీలు



**ఎల్లారెడ్డి మార్చి -10(ప్రజా జ్యోతి)** మండలంలోని ఆదివారం తిమ్మాపూర్ గ్రామంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని గ్రామంలో శ్రీఉపసంగమేశ్వర ఆలయం ప్రత్యేక పూజలు జరుపుకుని గ్రామంలో ముత్యాల పోచమ్మ,నల్ల పోచమ్మ దేవతలకు బోనాలు నిర్వహించారు.మొదటి రోజు ఉమాసంగమేశ్వర స్వామి విగ్రహ పల్లకి నిర్వహించి రెండోవ రోజు గ్రామంలో ఎడ్ల బండ్ల ర్యాలీలు,మూడవ బోనాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నెత్తిన బోనాలు ఎత్తుకొని డబ్బు చప్పుళ్ల మధ్య బోనం ఎత్తుకొని ఆలయానికి చేసురుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేడు తెల్లవారుజామున రథోత్సవం ,కుస్తీ పోటీలు నిర్వహించబడుతుందని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి దామోదర్,ఉపసర్పంచ్ గోపాల్,మాజీ సర్పంచ్ అరవింద్, శ్రీనివాస్ గౌడ్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని జ్ఞాపకార్థం అనాథ పిల్లలకు దుప్పట్లు పంపిణీ




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.** ఉగ్రవాయి గ్రామానికి చెందిన తాడ్వాయి రవికుమార్ మృతి చెందిన తమ స్నేహితుని జ్ఞాపకార్థంగా అనాథ పిల్లలకు 40 దుప్పట్లను పంపిణీ చేశారు. ఉగ్రవాయి గ్రామానికి చెందిన రవికుమార్ మృతి చెందడంతో ఆయన జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణీ చేసినట్లు అతని స్నేహితులు తెలిపారు. కామారెడ్డి పట్టణ శివారులో ఉన్న అనాథ ఆశ్రమంలో అనాథలకు దుప్పట్లు అందజేసినట్లు తెలిపారు. మాలో ఒకనిగా ఉన్న స్నేహితుడు రవికుమార్ మృతి చెంది సంవత్సరం అవుతుందన్నారు. ఆయన జ్ఞాపకార్థంగా అందజేసినట్లు తెలిపారు. తన మిత్రుని జ్ఞాపకార్థం సేవ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు మృతుని స్నేహితులు తెలిపారు. కొంత మంది దాతలు పెద్దొళ్ల మహిపాల్, వడ్ల రవి, సుందు భాస్కర్, హాస్టల్ ఇన్చార్జి శోభన్ అలాగే కుటుంబ సభ్యులుపాల్గొన్నారు.

# ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్
# రిసోర్స్ పర్సన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం



**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) మార్చి 10** తెలంగాణ రాష్ట్రంలో గత 20 సంవత్సరాల నుండి ప్రత్యేక అవసరాలు గల (దివ్యాంగుల) పిల్లలకు ప్రత్యేక ఉపాధ్యాయులు డిస్టిక్ సెలక్షన్ కమిటీ ద్వారా కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించడం జరిగింది. ప్రతి మండలానికి ఒక భవిత సెంటర్లో ఇద్దరేసి ప్రత్యేక ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించింది. శారీరక, మానసిక, అంధ, బధిర మరియు మరుగుజ్జు వీరందరికీ వారి కనుగుణంగా చదువు చెప్పడం జరుగుతుంది. వీరికి రాష్ట్ర ప్రభుత్వము చాలీచాలని వేతనంతో మండల కేంద్రంలోని అన్ని గ్రామాలను సర్వే చేస్తూ దివ్యాంగులను గుర్తిస్తూ వారిని దగ్గర్లో ఉన్న పాఠశాలలో నమోదు చేయడం జరుగుతుంది. నరాలతో బాధపడుతున్న పిల్లలందరినీ ప్రతి వారము భవిత సెంటర్కు పిలిపించి వారి వ్యాయామ పరీక్షలు నిర్వహించి వారు సకలాంగులుగా అయ్యే విధంగా ప్రయత్నం చేస్తూ ఉంటారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఉపకరణాల గుర్తింపు క్యాంపులో వారిని గుర్తించి అసెస్మెంట్ క్యాంపులో అటెండ్ అయ్యేవిధంగా ప్రత్యేక ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని వారు తెలిపారు. వారికి ఉపకరణాలు అందించే వరకు వారి పాత్ర ఎంతో కీలకం. అట్లా అని ప్రభుత్వం ఇటీవల 1526 ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులను విడుదల చేయడం జరిగింది. అయితే మనము ఇక్కడ ఆలోచించాల్సిన విషయము ఏమిటంటే 70% స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ పోస్టులను కాంగ్రెస్ ప్రభుత్వము సాధారణ ఉపాధ్యాయులకు కేటాయించడం అనేది ప్రస్తుతం కాంట్రాక్టు ప్రాతిపాదికన చేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయుల కడుపు కోత మిగిల్చిందని ప్రత్యేక ఉపాధ్యాయుల యూనియన్ తెలుపుతుంది. ప్రస్తుతం ఉన్న ప్రత్యేక ఉపాధ్యాయులను క్రమబద్ధీకరిస్తూ మిగిలిన పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాల్సిందిగా సంఘం కోరుతుంది. మాకు న్యాయం జరగనియెడల మేము దేనికైనా సిద్ధమని యూనియన్ ప్రతినిధులు రమేష్, మహేందర్ తెలిపారు.

# అక్రమార్కులకు ఎమ్మెల్యే శీఘ్ర దర్శనాలు..?




**ప్రజాజ్యోతి మార్చి 09(చెన్నూరు)** అంతరాష్ట్ర రేషన్ బియ్యం దందా వీరప్పన్ తో ఎమ్మెల్యే గడ్డం వివేక్ బహిరంగ ములాఖత్ కు సంబంచిన ఓ వీడియో సమాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతుండగా పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీకి కొత్త తలనొప్పిగా మారడమే కాక, అరవై ఏళ్ల కుటుంబ పాలనకు తలవంపులు తీసుకువచ్చాయి. కాంగ్రెస్ పార్టీలోని మరో వర్గం చెన్నూరు మీదుగా మహారాష్ట్రలోని సిరోంచకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాలను అడ్డుకొని, డబ్బులు డిమాండ్ చేయగా, అట్టి వర్గంపై తన పంతం నెగ్గించుకునే యోచనలో భాగంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గురువారం రోజున చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో భాగంగా అక్రమ రేషన్ బియ్యం దందా నిర్వహిస్తూ అంతరాష్ట్ర వీరప్పన్ గా పేరు గాంచిన మహారాష్ట్రలోని సిరోంచకు చెందిన ఓ అక్రమార్కుడిని స్వయంగా తీసుకెళ్లి ఎమ్మెల్యేకి జరిగిన తతంగాన్ని వివరించగా, అట్టి విషయం స్థానికంగా దుమారం లేపింది. ఆ విషయం పలు వార్తా పత్రికలలో కథనాలు ప్రచురితం కాగా స్థానికులు ఎమ్మెల్యే మరియు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టాలు చెప్పుకోవడానికి వచ్చే ప్రజలను అంత సులభంగా కలవని ఎమ్మెల్యే పక్క రాష్ట్రానికి చెందిన ఓ అక్రమార్కుడికి శీఘ్ర దర్శనం ఇవ్వడం ఏంటని, అతనిని ప్రత్యేకంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఎమ్మెల్యేకి కలిపించడంలో అంతర్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇదే తరహాలో చెన్నూరు పరిధిలో ఇసుక క్వారీ కాంట్రాక్టర్లను, అక్రమంగా బెల్లం అమ్మకాలు జరిపే ఓ మార్వాడి వ్యాపారిని కూడా ప్రత్యేక చొరవ చూపిస్తూ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఎమ్మెల్యేకి కలిపించడాని, తాము ఓటు వేసి గెలిపించుకున్న ఎమ్మెల్యేతో అక్రమార్కులతో ములాఖతులు నిర్వహించడం, ఆయన ప్రతిష్టకు భంగం కలిగించేలా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వ్యవరించడం సరైంది కాదని, గతంలోనూ పట్టణంలోని గొల్లకుర్మల గొర్లను బంధించి కాపరులను డబ్బులు డిమాండ్ చేసి పార్టీకి తలవంపులు తీసుకువచ్చారని, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తన తీరును మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులు సూచిస్తున్నారు. గొర్లకుర్మ సంఘాలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కృషి చేసినప్పటికీ తమ ద్వారా వచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తమ గొర్లను బంధించి యాభై వేల రూపాయలు డిమాండ్ చేసాడని, ఎమ్మెల్యేని కలిసి తమ గోడును విన్నవించుకోవాలనుకున్న అడ్డు పడ్డారని గొర్ల కాపరులు వాపోయారు. ఎప్పుడు అక్రమార్కులకే కాకుండా సమస్యలతో బాధపడే సామాన్యులకు కూడా ఎమ్మెల్యేని కలిసే అవకాశం ఇవ్వాలని, ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ప్రత్యేకంగా తమకంటూ ఓ రోజును ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఏర్పాటు చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## జీరో బిల్లు అందజేత



**కామారెడ్డి మండలం: (ప్రజాజ్యోతి) మార్చ్ 10** కామారెడ్డి మండలంచిన్నమల్లారెడ్డి గ్రామంలో గృహజ్యోతి పథకాన్ని సర్పంచ్ రత్నా బాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించడం వల్ల పేదలకు ఎంతో లబ్ధి కలగనుందని చెప్పారు. ఈ సందర్భంగా ఈ లబ్దిదారులు జీరో బిల్లులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు వార్డు మెంబర్ అన్నాల రామ్ కుమార్, ఆనందరావు.కుంట శ్రీనివాస్ తదితరులు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## చేపల చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.** జిల్లాలోని రాజంపేట మండల కేంద్రంలోని చేపల చెరువును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు నిర్వహిస్తున్న తీరును తెలుసుకుని తగు సలహాలు, వాటి అభివృద్ధికి లాభాల నిర్వహణకు సూచనలు అందజేశారు. పద్మ మహిళా సంఘం సభ్యురాలు పిట్ల పద్మ పద్మ ఎంపిఎస్ రాజంపేట ప్రస్తుతం మార్కెటింగ్ ఆక్వా ఫిష్ హైదరాబాద్ ఫౌండేషన్ కు తీసుకెళ్లడానికి ప్రణాళికలు తయారు చేశారు. ఈ మహిళ రైతు ను మిగతా రైతులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సాయిలు, సీసీ శ్రీనివాస్, అధ్యక్షురాలు లక్ష్మి, అన్నపూర్ణ, శ్యామల, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## గడిల భావిలో పూడికతీత
# పనులకు విరాళం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 10.** జిల్లాలోని రాజంపేట మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పురాతన గడిల భావిలో పూడికతీత పనులను ఆదివారం శ్రమదానం నిర్వహించారు. ఈ పనులకు గాను రాజంపేట మండల కేంద్రానికి చెందిన బల్ల కిషోర్ కుమార్ జిల్లా కలెక్టర్ కు 5000/- రూపాయల విరాలన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి యొక్క యువకులు ప్రజా ప్రతినిధులు విరాళాలు సేకరించి పురాతన కట్టడాలను రక్షించుకోవాలని తెలిపారు. మొదటగా విరాళం అందజేసిన కిషోర్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు.

## మేరు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 10** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మేరు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అద్యక్షులు గా రాచర్ల రమేష్, అధ్యక్షులుగా సరికొండ నారాయణ, కార్యదర్శిగా కొట్టురి రఘునాథ్, కోశాధికారి రాచర్ల సంతోష్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మేరు సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేరు సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని వారు స్పష్టంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేరు సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని వారు స్పష్టంచేశారు.

# రైతులను తక్షణమే ఆదుకోవాలి

* సిద్దిపేట జిల్లా రైతుంగానికి సాగు నీళ్లు అందించాలి
* రాజకీయాలు కాకుండా రైతు ప్రయోజనాల పై దృష్టి సారించాలి...
* రంగనాయక సాగర్ లోకి వెంటనే 1 టి ఎం సి నీటిని ఎత్తిపోయాలి...
* రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి లేఖ వ్రాసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ వ్రాసారు.ఈ సందర్బంగా ఆరుగాలం శ్రమించి వరి పంట సాగుచేస్తున్న అన్నదాతల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రైతుల పక్షాన కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల్లో సాగుచేస్తున్న యాసంగి పంటలు చేతికి రావాలంటే వెంటనే సాగు నీరందించాలని విజ్ఞప్తి చేశారు.. గడిచిన నాలుగేళ్లలో ముందస్తు ప్రణాళిక ప్రకారం రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సరిపడా సాగునీటిని అందుబాటులో ఉంచడం జరిగిందని కానీ నేడు మీ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో అలసత్వం వహిస్తున్నట్లుగా అర్థమవుతుందన్నారు. ఓ పక్క సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. కళ్ళముందే ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు.. కొత్త బోర్లు వేయిస్తూ అప్పుల పాలవుతున్నారని.వ్యవసాయ బావులకు సంబంధించి పూడిక తీత పనుల్లో రైతులు నిమగ్నమయ్యారన్నారు.. ఈ దుస్థితిని అధిగమించాలంటే వెంటనే రంగనాయక సాగర్ రిజర్వాయర్ లోకి 1 టీఎంసీ నీటిని ఎత్తిపోయాలని. గత నాలుగేళ్లపాటు ఈ సమయంలో రంగనాయక సాగర్ నిండుకుండలా నీటితో కళకళలాడింది. కానీ ప్రస్తుతం నీళ్లు లేక రిజర్వాయర్ బోసిపోయి కనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి కూడా తక్షణమే నీటిని విడుదల చేయాలి. అన్నపూర్ణ(అనంతగిరి) రిజర్వాయర్ లో కూడా 1 టీఎంసీ నీటిని నిల్వ ఉంచాలని లేఖలో కోరారు.క్షేత్ర స్థాయిలో మీరు పరిశీలించి వాస్తవాలను గ్రహించాల్సిందిగా కోరుతున్నానని చెప్పారు.. రాజకీయాలు కాకుండా రైతుల ప్రయోజనాలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు తగిన పరిష్కారం చూపించకుంటే త్వరలోనే రైతుల పక్షాన పోరాటాలకు సైతం సిద్ధమవుతామని స్పష్టం చేసారు. రైతులకు అండగా ఉంటానని వెల్లడించారు.

## రెండున్నర సంవత్సరాల బాలుడికి హెర్నియా ఆపరేషన్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేటలోని సిరి చిల్డ్రన్ హాస్పిటల్ లో సిద్దిపేట పట్టణానికి చెందిన శ్రీనివాస్ అనే రెండున్నర సంవత్సరాల బాలుడికి హెర్నియా ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయిరాం, డాక్టర్ దీపక్ రెడ్డి లు మాట్లాడుతూ ఇంత చిన్న వయస్సులో ఇటువంటి సమస్యలు రావడం చాలా అరుదు అని అందులో ఇంతే చిన్న పిల్లలకు ఆపరేషన్ చేయడం కూ డా చాలా కష్టతరం అని అన్నారు. కడుపు నొప్పితో వచ్చిన బాలుడికి పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆపరేషన్ అవసరమని సుమారు మూడు గంటల పాటు కష్టపడి ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతానికి బాలుని పరిస్థితి మెరుగ్గా ఉందని తెలిపారు. హాస్పిటల్ ఎండి ఇమ్రాన్ ,వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయిపూలే వర్ధంతి వేడుకలు



**జగదేవపూర్, మార్చి 10(ప్రజాజ్యోతి):** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా జగదేవపూర్ జై భీమ్ యూత్ కమిటీ మరియు జయదేవపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ యూత్ కమిటీ అధ్యక్షుడు మచ్చా హరీష్ మరియు ఉపాధ్యక్షులు తుర్కపల్లి అరుణ్ కుమార్ చదువుల తల్లి సావిత్రిబాయి గారికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.గౌరవ అధ్యక్షులు గడ్డం కనకయ్య,తుర్కపల్లి నాగరాజు, కమిటీ సభ్యులు మచ్చ ప్రణికుమార్, దార కర్ణాకర్,మచ్చ దినేష్,కోరమైన గిరి,మచ్చ బాబు,గడ్డం రాజు,రాకేష్,హరిప్రసాద్ ,గణేష్, అరవింద్, ప్రణయ్, చక్రి తదితరులు పాల్గొనడం జరిగింది.

## భద్రాచలం నుండి గజ్వేల్ కు చేరుకున్న గోటి తలంబ్రాలకు పూజలు

* లక్ష మంది భక్తులే లక్ష్యంగా ఓడ్ల ప్యాకెట్లు తయారీ
* గ్రామ గ్రామాన కోటి తలంబ్రాల దీక్షకు శ్రీకారం



**రాయపోల్ మార్చి 10 ప్రజా జ్యోతి :** భద్రాచల దేవస్థానం నుండి ఆదివారంనాడు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజానికి అందిన 150 కిలోల గోటి తలంబ్రాలకు అద్దాల మందిరం వద్ద ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు సంస్థ అధ్యకులు రామకోటి రామరాజు గారు. అనంతరం ఓడ్లను ప్యాకెట్లుగా తయారుచేశారు. భక్తులందరికి అందించడానికి. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులందరూ కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని రామకోటి సంస్థ అందించే గోటి తలంబ్రాలలో పాల్గొని రామ నామాన్ని స్మరిస్తూ వొలిచి మాకు అందించాలని కోరారు. గత సంవత్సరం 30వేల మంది భక్తులు పాల్గొన్నారని, ఈ సంవత్సరం లక్ష మంది భక్తులను పాల్గొని తరించేల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు.

## నాబార్డ్ సహకారంతో ఉచిత మగ్గం వర్క్

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక/ కుకునూరు పల్లి:** కుకునూరు పల్లి మండలం లకుడారం గ్రామంలో మగ్గం వర్క్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ పై నాబార్డ్ సహకారంతో 20 రోజుల శిక్షణా శిబిరం ప్రారంభించారు. ఐ ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమానికి కొండపాక వైస్ ఎంపీపీ దేవి రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి డిమాండ్ ఉన్న మగ్గం వర్క్ ఉచిత శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం బాగుపడుతుందని తెలిపారు. ఏపీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ నాబార్డ్ సంస్థ మహిళల కోసం ఎంతో కృషి చేస్తుందని, శిక్షణ అనంతరం సొంతంగా వ్యాపారం ప్రారంభించుకొనుటకు అవసరమైన రుణాలను గ్రామ సంఘం కాని బ్యాంకుల నుండి గాని తీసుకోవడానికి సహకరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కనకవ్వ ఐలయ్య, కొండపాక సెర్ప్ ఏపీఎం శ్రీనివాస్, సీసీ యాకుబ్, వివో లీడర్లు బాలలక్ష్మి, ఐ ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రాజలింగం, వివో లు కవిత, రేణుక, సంస్థ కోఆర్డినేటర్ ప్రవీణ్, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక/కుకునూరు పల్లి:** కుకునూరు పల్లి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ ని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండపాక విజయకుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు పోలీసు సేవలు ఎంతో అవసరమని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయతీగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్లకొండ రవీందర్ గౌడ్, ఎన్ఎస్ యుఐ సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రెటరీ కుంచం రవి లు పాల్గొన్నారు.

## పగలే వెన్నెలా...! పట్టించుకోరెలా..?

* పట్ట పగలే విద్యుత్ వెలుగులు
* పట్టించుకోని అధికారులు
* తమ పరిధి కాదన్న విద్యుత్ శాఖ



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక:** ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ను అందించడానికి వేల కోట్ల వెచ్చిస్తున్నా విద్యుత్ ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారుల అలసత్వం, గ్రామ పంచాయతీల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ శాఖ తీవ్రంగా నష్టపోతోంది. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రాత్రి పూట వెలగాల్సిన వీధి దీపాలు పట్టపగలే వెలిగిపోతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతుండంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుంది. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణ విద్యుత్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. పంచాయతీ ఆదాయం, జనాభా మేరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రి పూట ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం రాత్రి మాత్రమే వెలగాల్సిన వీధి దీపాలు పగలు కూడా వెలగడం తో గ్రామ పంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి. ఫలితంగా ప్రజా ధనం వృధా అవుతుంది. ఇదే విషయమై విద్యుత్ అధికారులను సంప్రదించగా వీధి దీపాల నిర్వహణ గ్రామపంచాయతీ చూసుకుంటుందని అది తమ పరిధిలో లేదని తెలిపారు. పంచాయతీ అధికారులను అడగగా అవి డైరెక్ట్ కలెక్షన్ ఉన్నాయి అలాగే వెలుగుతాయి అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. మరి అధికారులు ఇకనైనా మేల్కొని విద్యుత్ ఆదాకు చర్యలు తీసుకుంటారా లేక అలానే గాలికి వదిలేస్తారా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది.

## సామాజిక ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే 127వ వర్ధంతి



డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

**రాయపోల్ మార్చి 10 (ప్రజా జ్యోతి):** ప్రముఖ సంఘ సంస్కర్త, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి ఫులే 1897 లో సరిగ్గా ఇదే రోజు తుదిశ్వాస విడిచిన రోజు సందర్భంగా ఆమె ఆశయాలైన ప్రతి మహిళ చదువులో రాణించాలని,విద్య,వైద్య,ఉద్యోగ, రాజకీయా రంగాలలో పురుషులతో సమానంగా మహిళమనులు రాటుదేలాలని గజ్వేల్ మండల్ అనంతరావుపల్లిలో సామజిక ఉద్యమ కారిణి సావుత్రిబాయి పూలే 127 వ వర్ధంతి కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి గుర్తు చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నైగావ్‌లో జన్మించిన సావిత్రీబాయి.. భర్త సహకారంతో విద్యాభ్యాసం గావించారన్నారు. అనంతరం పుణెలో ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి అక్కడే ఒక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసి సావిత్రీబాయి భారతదేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు, హెడ్‌మాస్టర్‌గా చరిత్రకెక్కారన్నారు. కులతత్వం, పితృస్వామ్యంతో పోరాడిన సావిత్రీబాయి.. పూలే ఆడపిల్లలకు విద్య అవసరం గురించి సమాజాన్ని చైతన్యవంతం చేసి విద్యావేత్తగానే కాకుండా కవిగా పేరుగాంచిన ఈమె.. వివక్ష, కుల దురాగతాలు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా కవితలు రాశి తన జీవితాన్ని మహిళల హక్కులు, విద్య కోసం అంకితం చేయటం వలన ఆమె వారసత్వం నేటికీ లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉండటం విశేషమన్నారు. సావిత్రీ బాయి పూలే తన భర్తతో కలిసి భారతదేశంలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించిన తరువాత అలాంటి 18 పాఠశాలలను ప్రారంభించడమే కాక వితంతువులకు శిరోముండనం చేయడానికి వ్యతిరేకంగా పోరాడి అత్యాచార గర్భిణి బాధితుల కోసం ఆమె కేర్ హబ్ ను తెరిచి వారు ప్రసవించడానికి మద్దతు ఇచ్చిందన్నారు. సావిత్రీబాయి, ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ 1897 లో పుణెలో బుబోనిక్ ప్లేగు మహమ్మారి బారిన పడిన వారికి చికిత్స అందించడం కోసం క్లినిక్ ప్రారంభి ప్లేగు రోగికి సేవ చేస్తున్నప్పుడు ఆమె స్వయంగా ఈ వ్యాధి బారినపడి.. 66 సంవత్సరాల వయసులో మరణించటం సమాజానికి తీరనిలోటన్నారు. సామాజికంగా అంటరానివారు అని భావించే ప్రజల కోసం ఆమె తన సొంత ఇంట్లో బావిని తవ్వించి సావిత్రిబాయి తన భర్తతో కలిసి సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి చరిత్రలో నిలిచిపొయరన్నారు. పూలే గారి స్ఫూర్తి తో మహిళలు అన్ని రంగాలలో రాణించి,భవిష్యత్తు తరానికి బాటలు వేయలన్నారు.ఈ కార్యక్రమం లో బారతమ్మ, నర్సవ్వ,జ్యోత్స్న, పవిత్ర,రిత్విక్, దుర్గా ప్రసాద్,బాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


## సావిత్రి బాయి పూలే త్యాగం మరువలేనిది



**జగదేవపూర్, మార్చి 10(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండలంలో ఎమ్ జే ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గర్జకుంట రామస్వామి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పులామాల వేసి నివాళులర్పించారు. ముఖ్యాతిధిగా రాష్ట్ర కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గర్జకుంట రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జీవితం నేటికి అందరికి ఆదర్శం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల మహిళాలకు చదువు నేర్పిన తల్లి సావిత్రి బాయి పూలే అని అన్నారు. మహిళల అభ్యున్నతికి కృషి చేసిన చదువుల తల్లి అని కొనియాడారు. ప్రతి మహిళ చదువుకోవడం ఆమె ఆశయంగా పెట్టుకుని ముందుకు వెళ్ళింది అని గుర్తు చేశారు.1848 కాలంలోనే మహిళ కోసం ప్రత్యేక పాటశాల ను ప్రారంభించింది అని గుర్తుచేశారు. భారతదేశం లోనే మొదటి మహిళ ఉపాధ్యాయులు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో కూడా ఆమె చిత్రపటానికి పులా మాల వేశారు. ఈ కార్యక్రమంలో మునిగడప మాజీ సర్పంచ్లు బాల్ లక్ష్మీ ఐలయ్య,రాజమని ఇదిలింగం, చంద్రమౌళి, ఎమ్ జే ఎఫ్ సభ్యులు భాస్కర్, నాయకులు సత్యం, ఇదయ్య,అనిల్, నర్సింలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర కళ్యాణం కమనీయం

- కన్నుల పండువగా ఉమామహేశ్వర కళ్యాణం...
- విశేష సంఖ్యలో హాజరైన
-భక్తజనం ..



**మర్కుక్ మార్చి 10(ప్రజాజ్యోతి )** మర్కుక్ మండల పరిధిలో అంగడి కిష్టాపూర్ గ్రామంలో గల ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా మహాశివరాత్రి మొదలుకొని ఐదు రోజుల పాటు పాంచరాత్ర ఆగమ పద్దతిలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరిగింది. బలిహరణం భేరీ పూజ ధ్వజారోహణం అను పద్దతులలో ఎంతో నియమ నిష్ఠలతో ఉత్సవాలు నిర్వహించారు. పురాతన చరిత్ర గల దేవాలయం-తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములు గౌడ్ అంగడి కిష్టాపూర్ ఉమామహేశ్వర దేవాలయం పురాతన చరిత్ర కలిగినదని దేవాలయం రోజు రోజుకు నూతన శోభను సంతరించుకుంటూ అభివృద్ధి చెందుతుందని దేవాలయానికి పెద్ద మనసుతో దాతలు విరాళాలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. అదే విధంగా గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు గ్రామ ఉద్యోగులు గ్రామ యువజన సంఘ నాయకులు ప్రజలు ఒక ట్రస్ట్ గా ఏర్పడి అద్భుతంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం దానికి మహిళలు పెద్ద ఎత్తున సహకరించడం గ్రామం మొత్తం ముక్తేశ్వరుని కొలవడం ఒక ఆధ్యాత్మిక వాతావరణం గ్రామ పురవీధుల్లో రథోత్సవం నిర్వహించిన అనంతరం దేవుడి కళ్యాణం గొప్పగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మర్కుక్ మండల జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ బల్లి శ్రీనివాస్ గుప్త తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములు గౌడ్ ఎంపీటీసీ గోలి నరేందర్ పిఆర్టియు అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి ఆలయ ధర్మకర్త ప్రధాన అర్చకులు వెంకట నర్సింహ్మ శర్మ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సహాయకులుగా తంబలి వీరేశం స్వామి వారిని పురవీధుల నుండి ఊరేగించి కళ్యాణ మండపానికి ఎదురుకోలుగా తీసుకొని వచ్చి కన్నుల విందుగా కళ్యాణం వేద పండితుల మంత్రాలతో చేసారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమంకి. శే. బల్లి వెంకటేష్ గుప్త కుమారులు బల్లి శ్రీనివాస్ గుప్త శ్రీధర్ గుప్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి అయల కమిటీ సభ్యులు లక్ష్మణ్ దుద్దెడ నర్సింలు రాములు మహేందర్ రెడ్డి పాములపర్తి మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి కాంగ్రెస్ మండల మండల అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి నాయకులు మీసాల శ్రీనివాస్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి యవసేన సభ్యులు మన్నె ఆంజనేయులు సుదర్శన్ గౌడ్ రాము గౌడ్ వెంకటేష్ చారి శ్రీనివాస్ తిరుపతి కుమ్మరి కనకయ్య నాగరాజు వెంకటేష్ తదితరులున్నారు.

## బిజెపి మండలాధ్యక్షుడిగా ఐలయ్య



**జగదేవపూర్, మార్చి 10(ప్రజాజ్యోతి):** బిజెపి మండల అధ్యక్షుడిగా చాట్లపల్లి గ్రామానికి చెందిన దాసరి ఐలయ్య నియమిస్తూ ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన మండల అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ తమపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి అప్పగించిన జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డికి, గజ్వేల్ నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు మం డల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సాయిబాబా, గుర్రం శ్రీధర్, గర్నాపల్లి కృష్ణ మూర్తి, గణేష్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో బిజెపి పార్టీ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తానని తెలిపారు. లోకసభ ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టిస్తుందని చెప్పారు.

## బిజెపి ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేయాలి

* పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి
* రాయపోల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రాజా గౌడ్



**రాయపోల్ మార్చి 10 (ప్రజా జ్యోతి)** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కోసం బిజెపి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని రాయపోల్ మండల పార్టీ బిజెపి అధ్యక్షులు రాజా గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాయపోల్ బిజెపి మండల నూతన అధ్యక్షులు రాజా గౌడ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఎనిమిది సంవత్సరాలుగా మండల అధ్యక్షులుగా పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన మాదాస్ వెంకట్ గౌడ్ ను, నూతనంగా ఎన్నికైన రాయపోల్ మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ ఇద్దరినీ ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడానికి రాయపోల్ మండలంలోని ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. గత రెండు పర్యాయాలు దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని, కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో ఓటమి కారణాలు తెలుసుకొని, వాటి నుంచి పాఠాలు నేర్చుకోవాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచంలోనే భారత దేశానికి గుర్తింపు తీసుకువచ్చారన్నారు ఈనెల 12వ తేదీన హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో సోషల్ మీడియా ఇన్చార్జిల జరిగే సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వస్తున్నారని,ఆ సమావేశాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ఉమ్మడి పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు మాదాస్ వెంకట్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, గల్వ సంతోష్ రెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు స్వామి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు నర్సింలు, సీనియర్ నాయకులు నీల స్వామి, నీల చంద్రం, స్వామి, తిరుపతి రెడ్డి, నరేష్ గౌడ్, డాక్టర్ స్వామి, రామ్ సాగర్ వెంకట్ గౌడ్, సుఖేందర్, మధు, గోపాల్, సిద్దంకి ప్రభాకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, హరికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**చిన్నకోడురు ప్రజాజ్యోతి :** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ చిన్నకోడురు మండల అధ్యక్షుడు కొమ్ము ప్రశాంత్ ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి పూలే కి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి జిల్లా ఇన్చార్జి రోమాల బాబు అసెంబ్లీ ఇంచార్జ్ బాకూరి అశోక్, అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, స్త్రీల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన గొప్ప తీరవనిత అని సందర్భంగా వారు కొనిఆడారు. బ్రాహ్మణ ఆధిపత్య నుండి చదువులేని మహిళలకు సత్యశోధకునూ స్థాపించి ఎంతోమంది పేద మహిళలకు చదువు అందించిన గొప్ప మహిళ అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## శిథిలవ్యస్థలో ఉన్న బస్టాండ్ రేకులు

**మరమ్మతులకు నోచుకోని బస్టాండ్**
**పై కప్పు రేకులు ఎప్పుడు విరిగి పడతాయో తెలియదు**

నవాబుపేట్ 10(ప్రజాజ్యోతి):– మండల పరిధిలోని పుల్లపల్లి గ్రామపంచాయతీకి చెందిన బస్టాండ్ పైకప్పు శిథిలావస్థలో ఉంది పై కప్పులో ఉన్న రేకులు ఎప్పుడు విరిగి పడతాయో ఎవరు ఊహించలేనిది. ఏదైనా బలమైన గాలి వీచితే పై కప్పు కింది భాగంలో ఉన్న పైపు విరిగి ఉన్నది అనా మతంలో ఉన్న ఆ పైపు ఎప్పుడు విరిగి పడతదో తెలియదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలంలో వీచే గాలులకు అలాగే వర్షాకాలంలో కురిసే వర్షాలకు




ఎప్పుడైనా ఇది పడిపోయే అవకాశం ఉందని గ్రామస్తులు భావిస్తున్నారు. పైకప్పులో ఉన్న రేకులు కూడా మార్చాల్సిన అవసరం ఉందని అవి కూడా పాడైపోయినాయని తెలియపరుస్తున్నారు. ఈ బస్టాండ్ లో కూర్చోవాలన్నా ఇబ్బందికరంగా ఉందని ఇది సుమారు 20 సంవత్సరాలు నుండి ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు జరగలేదని ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి పైకప్పు రేకులు తీసివేసి స్లాబ్ వేయాలని గ్రామస్తులు ప్రయాణికులు తెలియజేస్తున్నారు.

## శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ లో ఉచిత మెడికల్ క్యాంపు

– వెల్లడించిన డాక్టర్ సంపత్ కుమార్

తాండూర్ మార్చ్ 10 ప్రజా జ్యోతి :– తాండూరు పట్టణంలోని శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ లో ఈనెల 13న కీర్తిశేషులు కల్వ అనురాధ జయంతి ని పురస్కరించుకొని ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ సంపత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు



పట్టణానికి చెందిన కల్వ అనురాధ జయంతిని పురస్కరించుకొని ఎంఎన్ జె క్యాన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ వారి సహకారంతో కల్వ సుధాకర్, ఆయన కుటుంబ సభ్యులు ఈనెల 13న తాండూరు పట్టణంలోని శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇట్టి అవకాశాన్ని గ్రామీణ పట్టణ పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రక్తదానం మహాదానం

ఘనంగా ఆర్ బి ఓ ఎల్ అధినేత జన్మదిన వేడుకలు

యాలాల్ మార్చ్ 10 ప్రజా జ్యోతి

ఆర్ బి ఓ ఎల్ అధినేత, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడు బుయ్యని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తాండూరు లోని శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఆయన అభిమానులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సందర్శించారు. యాలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి కార్యక్రమంలో రక్తదానాన్ని అందించారు. ఎమ్మెల్యే, నర్సిరెడ్డికి బ్లడ్ క్యాంప్






సర్టిఫికెట్ ను అందజేశారు. అనంతరం నర్సిరెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న ఓ ప్రాణాన్ని కాపాడవచ్చన్నారు. ప్రతి వ్యక్తి రక్త దానం చేసే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. శ్రీనివాస్ రెడ్డి అభిమానులు ఇంత ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తదానం చేయడం వల్ల మానవ శరీరంలో కొలెస్ట్రాల్ తగ్గించి, రక్తపోటును నియంత్రణ ఉంచడంలో సహాయపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యాలాల మండల పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర కలశం రూ.85,101 రూపాయలకు కైవాసం చేసుకున్న మేడ్చల్ భీమ్ రెడ్డి

బషీరాబాద్ మార్చ్ 10 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలంలో జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాల నాలుగు రోజులుగా సుమారుగా 150 అభిషేక పూజలు చేసినటువంటి కలశం వేలంలో నువ్వా నేను అన్నట్టు పోటీలో మేడ్చల్ భీమ్ రెడ్డి 85,101 రూపాయలకు కైవసం చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు



పూజారులచే పూజా కార్యక్రమం చేయించి వారికి కలశం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి

పరిగి, మార్చి 10: (ప్రజా జ్యోతి)

మహిళలు చదువుకుంటే పాపమని, మహిళలను కేవలం ఇంటి పనికి ఉండాలని, బయట సమాజానికి వారి కష్టాలు తెలియకుండా చేసిన మనువాదులు బ్రాహ్మణిజాన్ని ధిక్కరించి స్త్రీల విద్యాభివృద్ధికి వారి హక్కుల కోసం కృషిచేసిన భారతదేశ తొలి తరం మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని లంబాడి హక్కుల పోరాట సమితి



రాష్ట్ర కార్యదర్శి పాత్లావత్ గోవింద్ నాయక్ అన్నారు. సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతిని పూలమాలలతో పరిగి పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంఘ సంస్కర్త భారత జాతిపిత మహాత్మ జ్యోతిబాపూలే చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ను యావత్ భారత జాతి మహిళలు యువకులు ఆదర్శంగా తీసుకోవాలని గోవింద్ నాయక్ అన్నారు. ఒక స్త్రీ చదువుకుంటే ఆ కుటుంబం స్థితిగతులు మారుతాయని, పురుషులతో సమానంగా స్త్రీలు కూడా చదువుకోవాలని చెప్పి తన భర్త దగ్గర చదువు నేర్చుకుని భారత దేశంలో ఉన్న యావత్ స్త్రీ జాతికి చదువు మహోన్నత్వం తెలిపిన మాతృమూర్తి సావిత్రిబాయి పూలే కు ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. తన భర్త చనిపోయిన తర్వాత కూడా భర్త ఏర్పాటు చేసిన సత్యశోధక్ సమాజ సంస్థను తన భుజాలపై మోసుకుంటూ ఎన్నో అడ్డంకులను అవమాలను భరిస్తూ సమాజ సేవ చేస్తూ ముందుకు వెళ్ళారని అన్నారు. యువత మహనీయుల ఆశయాలను వారి సిద్ధాంతాలను తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాత్లావత్ గోవింద్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్, స్వేరో ఇంటర్నేషనల్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్నపల్లి శ్రీనివాస్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు శంకర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు అంబర్ సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి

కొడంగల్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి న్యూస్ ::

కొడంగల్ నియోజకవర్గం బొమ్మరాస్ పేట మండల విద్యా వనల కేంద్రం ఆవరణలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి ఘనంగా నివాళులు తెలియజేసిన విద్యావంతుల వేదిక నాయకులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు రవీందర్ గౌడ్ , గౌరారం గోపాల్ , బాకారం చంద్రశేఖర్ , అనిల్ కుమార్ లు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు ఎదగాలని విద్యాప్రదాత సావిత్రి భాయి పూలే సావిత్రి జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధాంగి సమాజ మార్పు కోరిన మానవతా మూర్తి కవయిత్రి గాయకురాలు సావిత్రిబాయి పూలే . తెలుపుతూ ఆధునిక భారతదేశ చరిత్రలో స్త్రీపురుష మార్గదర్శకులుగా నిలిచిన మహోన్నత దంపతులు పూలే సావిత్రి బాయి మహిళా విముక్తి ఉద్యమాలకు పునాది భారత దేశ ప్రథమ మహిళ ఉపాధ్యాయురాలు శూద్ర అతిశూద్ర పీడిత ప్రజల స్త్రీలకు తొలిసారి సామాజిక న్యాయ ఉద్యమాలు నడిపిన గొప్ప వీరవనిత కవిగా గాయకురాలిగా కావ్య పూలే రచయితగా సంఘసంస్కర్తగా సమాజానికి ఎనలేని సేవ చేసిన ధీరవనిత సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో చదువుల తల్లి సావిత్రి బాయి పూలే కుల వ్యవస్థను మానవహక్కులు కోల్పోయిన శూద్ర కులాల వారే కాకుండా అన్ని కులాల మహిళలకు హిందూ సమాజం ఆదిపత్య వర్గాలపై శతవిధాల పోరాడిన తొలి భారతీయ విద్యావేత్త అని, 1948లో భారతదేశంలో మహిళల కోసం మొట్ట మొదటిసారిగా పాఠశాల స్థాపించిన విద్య దాత సావిత్రిబాయి పూలే దంపతులు . సావిత్రిబాయి స్త్రీ విముక్తి కోసం శిరోముండనం సతీసహగమనం బాల్య వివాహం నిషేధము మద్యపాన నిషేధం నిమ్న కులాల కోసం ప్రత్యేకమైన పాఠశాలను ఏర్పాటు చేసి బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసిన మొట్ట మొదటి వితంతు



వివాహాలు జరిపించడం నిమ్న కులాల కోసం మహిళల కోసం ప్రత్యేకమైన అనాధాశ్రమాలు ఏర్పాటు చేయడం జరిగింద ని సత్యశోధక్ సమాజ్ సత్యశోధక సమాజం ద్వారా మహిళలు సమ సమాజంలో ఉన్న నిమ్న కులాలు అభివృద్ధి కోసం నిత్యం పరితపించిన మనిషిని మహాజ్ఞాని గా తీర్చిదిద్దడానికి అహోరాత్రులు శ్రమించి న మానవతా మూర్తి సావిత్రి భాయి పూలె . మహాత్మ జ్యోతిబా పూలే సావిత్రి బాయి పూలే మహానీయుల స్ఫూర్తితో ప్రతి దళిత బహుజన వర్గాలు చదవాలి ఎదగాలి సమాజం కోసం పాటుపడాలని కోరుకున్న ధీరవనిత అని ఈ సందర్భంగా నాయకులు కొని ఆడారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ నర్సింలు ఖలీల్ గౌస్.మహిళా నాయకులు శోభారాణి , తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ప్రజా గొంతును పార్లమెంటులో వినిపిస్తా

మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి

షాద్ నగర్ నియోజకవర్గ ప్రజల సహకారం కోరుతున్నాం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అండదండలు పుష్కలంగా ఉన్నాయి

పార్టీలోని అన్ని విభాగాల శ్రేణులు సహకరించాలి


వంశీచంద్ర రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితరులు

కొత్తూరు మార్చి 10 (ప్రజా జ్యోతి)

పాలమూరు ప్రజల గొంతును పార్లమెంటులో వినిపిస్తానని ప్రజలకు నిరంతరం అండగా ఉంటానని మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, సిడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, పిసిసి



సభ్యులు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నేత మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు పి. రఘు, జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, పట్టణ నాయకులు చెంది తిరుపతి రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వంశి చంద్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో ఆయన పూర్తి సహకారంతో పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేల ఆశీస్సులతో పార్లమెంటు అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా తన అభ్యర్థిత్వాన్ని ఎఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, అధినేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో కార్యకర్తల పూర్తి సహకారంతో విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను భారీ మెజార్టీతో కార్యకర్తలు వివిధ విభాగాల శ్రేణులు గత ఎన్నికల్లో సంపూర్ణ సహకారం ఎలా అందించారో తనకు కూడా అలాగే సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే శంకర్ సహకారం కోసం తను ఇక్కడికి వచ్చానని చెప్పారు. నియోజకవర్గం ప్రజల కార్యకర్తల సహకారం ఉంటే కాంగ్రెస్ గెలుపు తథ్యమని వంశీచందర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రికి ఎంతో ఇష్టమైన వ్యక్తి ఎమ్మెల్యే శంకర్ అని గుర్తు చేశారు. ఆయన సంపూర్ణ సహకారం కూడా తనకు ఉంటుందని



ఆశాభావం వ్యక్తం చేశారు. పాలమూరు ప్రజా గొంతును పార్లమెంటులో వినిపిస్తానని పాలమూరు అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. తన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వంశీచందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, రఘునాయక్, బాబర్ ఖాన్, బాలరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కొత్తూరు మండల అధ్యక్షుడు,హరినాథ్ రెడ్డి, ఫరూక్నగర్ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నందిగామ మండల అధ్యక్షుడు జంగ నరసింహ, చౌదరిగుడా మండల అధ్యక్షుడు రాజు, కేశంపేట్ మండల అధ్యక్షుడు వీరేశం, తిరుపతి రెడ్డి, బస్సులమప్ప, మరియు ఎంపీటీసీలు సర్పంచులు సింగిల్విండో డైరెక్టర్లు చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు. వంశీచంద్ రెడ్డిని ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు ఘనంగా సన్మానించారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తాం

ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బేగారి ప్రభాకర్

చేవెళ్ల మార్చి 10(ప్రజా జ్యోతి):

భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగారి ప్రభాకర్ అన్నారు.ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రీ బాయ్ పూలే వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగారి ప్రభాకర్ మాట్లాడుతూ...దేశంలోని సామజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయురాలు సావిత్రీ భాయి అన్నారు. అణగారిన వర్గాల ప్రజల విద్య కోసం మహోత్తర పోరాటం చేశారన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లేపల్లి శ్రీనివాస్, మండల కార్యదర్శి యం. డి నవాబ్, బి.స్వామి, బేగరి సత్తయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

– శాసన సభాపతిని కలిసిన టీఎస్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు

వికారాబాద్ ప్రతినిధి, మార్చి10(ప్రజా జ్యోతి):

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల అనిల్,ప్రధాన కార్యదర్శి నర్సిములు,ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కలిసి వినతిపత్రం



సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 తరువాత నియామకం అయిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టడం వల్ల సుమారు 30 సంవత్సరాల పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుస్తూ ప్రజా పాలనలో క్రియాశీలక పాత్ర పోషించిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్ సౌకర్యం లేక ఆర్థిక,ఆనారోగ్య సమస్యలతో మానసిక ఆందోళనకు గురి అవుతున్నారని అన్నారు. మరణించినా,పదవీవిరమణ పొందిన సి.పి.ఎస్ ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని వెంటనే సిపిఎస్ విధానం రద్దుచేసి ఆయా కుటుంబాలకు పెన్షన్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో పెట్టిన విధంగా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాత పెన్షన్ విధానం అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని తెలియజేశారు. అనంతరం ఉద్యోగుల సంఘం జిల్లా క్యాలెండర్ అవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు, భాస్కర్, రమేష్, ఆర్షద్, పవన్, నరేష్, చంద్రశేఖర్, సిద్దు మల్లేష్, రాజేష్, వివిధ శాఖల ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెంజర్ల అనంత పద్మనాభ స్వామి ఆలయంలో వంశీ చంద్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి ఘన స్వాగతం

ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి

కొత్తూరు మార్చి 10 (ప్రజా జ్యోతి)

అత్యంత మహిమాన్విత పెంజర్ల అనంత పద్మనాభ స్వామి ఆలయంలో మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.ఆదివారం అమావాస్యను పురస్కరించుకొని వంశీచంద్ రెడ్డి దంపతులు అనంత పద్మనాభ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో వంశీ చందర్ రెడ్డి దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో వంశీ చందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.ఆ తర్వాత కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనను శాలువాలతో సన్మానించారు. ఆలయ చైర్ పర్సన్ బెజవాడ అనిత రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఎంపీ అభ్యర్థి



వంశీచందర్ రెడ్డి దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేశాల అంజమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగల్లా హరినాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు అంబటి ప్రభాకర్,రాందాస్ నాయక్,మామిడి సిద్ధార్థ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ లు దయానంద్ గుప్తా,పాముల రమేష్,కుమ్మరి రమేష్,నందిగామ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిమ్మాపూర్ మహేందర్,ఎర్రోళ్ల జగన్,అగిర్ రవికుమార్ గుప్తా,యువ నాయకుడు నవీన్ చారి,మాజీ కోఆప్షన్స్ సభ్యుడు లింగారం సురేష్ గౌడ్,బోకుల రాజు,చిలక మారి నరసింహ,సిద్దు గౌడ్, చింత సాయి తేజశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

చేవెళ్ల మార్చి 10(ప్రజా జ్యోతి):

మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఆకలి తీర్చేందుకు అన్నదానం చేసే భాగ్యం దొరకడం అదృష్టమని జగన్నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం



శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా చేవెళ్లలో జరిగే జాతరకు వచ్చే భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి హాజరై అన్నదాన ప్రభు జగన్నాథ్ రెడ్డి, అర్చకులు శ్రీపాద్ లతో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం పట్ల ముందుగా జగన్నాథ్ రెడ్డి అభినందించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. పవిత్రమైన శివరాత్రి బ్రహ్మోత్సవాలలో అన్నదాన కార్యక్రమం గొప్ప యజ్ఞమే అన్నారు. ప్రజలకు ఇతర ఎన్ని దానాలు చేసినా కడుపు నింపే అన్నదానంకు ఏది సరితూగదు అన్నారు. ఇలాగే ప్రతి ఒక్కరూ భక్తి సేవాభావం అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలని సూచించారు. సనాతన ధర్మాన్ని మానవతా విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, నాయకులు మద్దెల జంగయ్య, అత్తెల్లి శ్రీనాథ్ రెడ్డి మల్గారి రఘుపతి రెడ్డి, గుడుపల్లి మధుసూధన్ రెడ్డి, శ్రీకర్ రెడ్డి, ఇంద్రపాటి అరుణ్ రెడ్డి, వంశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బండి సంజయ్ ఇచ్చిన
# హామీని నెరవేర్చి గ్రామంలోకి రావాలి



**మెట్‌పల్లి ప్రతినిధి మార్చ్ 10 ( ప్రజా జ్యోతి) :** పార్లమెంటు ఎన్నికల సమయంలో మానేరు డ్యామ్ నుంచి గన్నేరువరం వరకు బ్రిడ్జి నిర్మిస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చి మర్చారని బ్రిడ్జి సాధన కమిటీ లీడర్లు సంపతి ఉదయ్ కుమార్, బామండ్ల రవీందర్ ఆరోపించారు. ఆదివారం మైలారం నుండి మానేరు పరివాహక ప్రాంతం సిద్దిపేటకు వెళ్లే వాటర్ పంపు వరకు వివిధ గ్రామాల ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. బ్రిడ్జి లేని కారణంగా సమయానికి 80 గ్రామాల ప్రజలకు వైద్యం అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే బెజ్జంకి , ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాలకు చెందిన 80 గ్రామాల ప్రజలకు కరీంనగర్ దగ్గర అవుతుందన్నారు. బ్రిడ్జి నిర్మిస్తానని చెప్పడంతో నమ్మి ఓటేశామని ఎంపీగా గెలిచిన తర్వాత ఏ రోజు మండలానికి రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు బ్రిడ్జి కోసం బండి సంజయ్ హామీ ఇచ్చిన వీడియోను టీవీలో చూపిస్తూ బండి సంజయ్ కి గుర్తు చేశారు. వెంటనే బ్రిడ్జి నిర్మించాలని లేదంటే ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పుల్లెల రాములు, సంపతి మహేందర్ ,లక్ష్మణ్, వరాల మల్లేశం, జక్కన్నపల్లి హరీష్,విలాసగరం రాజు, లక్ష్మీరాజం ,శంకరయ్య, పుల్లెల జగన్ , రమేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తుల దాహం తీర్చిన దుర్గా వెంకట్ ట్రస్ట్ సభ్యులు



**మంథని, మార్చి 10 (ప్రజాజ్యోతి)** మలహర్రావు మండలం తాడిచెర్ల గ్రామంలో దుర్గా వెంకట్ సేవా ట్రస్ట్ చైర్మన్ బూడిద మల్లేష్, సభ్యులు ఇందారపు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల దాహార్తి తీర్చేందుకు నిమ్మరసం అందించారు. స్వర్గీయ మాజీ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు సేవలను స్మరించుకుని మంథని ఎమ్మెల్యే ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో పని చేస్తున్నామని తెలిపారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభిమానిగా తాడిచర్ల గ్రామంలో మండుతున్న ఎండల్లో పని నిమిత్తం బయటికి వెళ్తున్న ప్రజలందరికీ బూడిద దుర్గా వెంకట్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా తాడిచర్ల గ్రామంలో నిమ్మరసం పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బూడిద మల్లేష్, ఇందారపు వంశీకృష్ణ, ఇందారపు ప్రమోద్ కుమార్, బందెల వరుణ్,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వాణినగర్ ఆర్యవైశ్య కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

◆ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో

కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా గంగాధర్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు



**జగిత్యాల టౌన్, మార్చి 10 (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని వాణినగర్ లో ఏర్పాటు చేసిన జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి హాజరు కావడంతో ఎమ్మెల్సీ సమక్షంలో జిల్లా గంగాధర్ ప్రకాష్ విజయ్ బొల్లాపు బాపన్న ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళలు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గిరి నాగభూషణం, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత శ్రీనివాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమాటల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెసు పార్టీలో చేరిన నర్సింహులపల్లి
# తాజా మాజీ సర్పంచ్ రిక్కల ప్రభాకర్ గ్రామస్తులు



**బీరుపూర్, మార్చి 10 (ప్రజాజ్యోతి):** బీరుపూర్ మండల్ నర్సింహులపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రిక్కల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జగిత్యాలలో ఆదివారం రోజున పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా జీవన్ రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెసులోకి ఆహ్వానించారు. ప్రభాకర్ తో పాటు మాజీ ఉప సర్పంచ్ అవునురి సత్తమ్మ, మాజీ వీఎస్ఎస్ చైర్మన్ ఎనుగంటి ప్రకాష్ యాదవ సంఘం అధ్యక్షుడు అన్నం రాజేందర్ గౌడ సంఘం అధ్యక్షుడు గంగాధరి ప్రభాకర్ తో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ బలోపేతానికి సమష్టిగా కృషి చేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి సైనికుల్లా పని చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చేరుపురి సుభాష్, మండల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల అమల్లో ముందడుగు

– జోగన్‌పల్లిలో గృహజ్యోతి పథకాన్ని ఆరంభించిన కాంగ్రెస్ నాయకులు

– కరెంట్ భారం ఇక చెల్లు పేదవారి ఇంట ఆనందం హరివిల్లు

**కోరుట్ల రూరల్, మార్చ్ 10 ( ప్రజాజ్యోతి )** తెలంగాణలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి 27వ తేదీన 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించే గృహజ్యోతి పథకం కు శ్రీకారం చుట్టిన సంగతి అందరికీ తెలిసిందే, ఈ పథకం ప్రయోజనాలు ఈనెల నుంచి అమల్లోకి వచ్చాయి, గృహ జ్యోతి పథకం కింద మండల వ్యాప్తంగా అర్హులైన విద్యుత్ వినియోదారులకు విద్యుత్ పంపిణీ సంస్థలు జీరో బిల్లులు జారీ చేస్తున్నాయి, మీటర్ రీడింగ్ లో తీసుకున్న సిబ్బంది 200 యూనిట్లు లోపు విద్యుత్ వినియోగించిన అర్హులకు గృహజ్యోతి జీరో బిల్లులను అందజేస్తున్నారు, జీరో బిల్లులు అందుకున్న వినియోదారులు ఎలాంటి బిల్లును చెల్లించాల్సిన అవసరం లేదు, కోరుట్ల మండల జోగన్ పల్లి గ్రామంలో 200 యూనిట్ల లోపు వినియోగించిన ఓ వినియోదారుడికి బిల్లు రూ. 223 కాగా, ఆ మొత్తం స్థానంలో జీరో బిల్లును జారీ చేశారు బిల్లు చిట్టిలలో గృహజ్యోతి సబ్సిడీ కింద ఆ మొత్తాన్ని మైనస్ చేస్తున్నారు, జీరో బిల్లు జారీ చేసేందుకు, అనంతరం జోగన్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిట్టుకు సహదేవ్ మాట్లాడుతూ. ప్రారంభమైన ఈ ప్రక్రియ మరికొద్ది రోజుల్లోనే మండల వ్యాప్తంగా విస్తరిస్తుందని చెప్పారు, అయితే గృహజ్యోతి స్కీమ్ కింద విద్యుత్ వినియోదారులకు అందిస్తున్న సబ్సిడీ వ్యాయాన్ని కవర్ చేయడానికి డిస్కమ్ లు ప్రతినెల సబ్సిడీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతామని ఆయన తెలిపారు, ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రెండో రోజే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచింది, ఇక తాజాగా ఫిబ్రవరి 27న రూ. 500 కే గ్యాస్ సిలిండర్, పేద మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమల్లోకి తీసుకొవచ్చింది, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు తమకు ఓటు వేశారని, తాము ఇచ్చిన హామీలకు తప్పకుండా నెరవేరుస్తామని ఆయన అన్నారు, విపక్షాలు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన తమ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్కు సహదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, కోరుట్ల నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మైపాల్ రెడ్డి, గంగాధర్, హరీష్, ముత్యపు శేఖర్, బోయిని రమేష్, ఇంద్రాల అశోక్, తేలు రాజుకుమార్, తేలు శ్రీను , విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## మెగా జాబ్ వేళలో ఎంపికైన
# అభ్యర్థులకు ఎంపిక పత్రాలను అందజేత

– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ






**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -10:** ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పన కోసం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ, జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అందజేశారు. ఆదివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మంథనిలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్స్ లో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టి.ఎస్.-ఎస్.టి.ఇ.పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో గల ఉన్న ఉపాధి అవకాశాలు తెలియజేస్తూ అర్హులైన వారికి వెంటనే ఉద్యోగం కల్పించే దిశగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు మెగా జాబ్ మేళాను జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి,జిల్లా ఉపాధి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించామని అన్నారు.ఐటి, ఫార్మా, నిర్మాణరంగం, మార్కెటింగ్ మొదలగు వివిధ రంగాలకు చెందిన 65 కంపెనీలు మెగా జాబ్ మేళాలో పాల్గొన్నాయని, కంపెనీలలో గల ఉద్యోగ అవకాశాల ప్రకారం 7వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అర్హత ఉన్న విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని అన్నారు.మెగా జాబ్ మేళా వినియోగించుకుంటూ యువత ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను సాధించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అదనపు కలెక్టర్ మెగా జాబ్ మేళాలో ఏర్పాటు చేసిన కంపెనీల స్టాళ్లను పరిశీలించి ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకు ముందు మంథనిలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. యువత తమకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటూ నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించాలని, ప్రైవేట్ రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిపై దృష్టి సారించాలని సీపి అన్నారు.మనం ముందుగా ఇతరులతో కమ్యూనికేట్ చేసేందుకు వీలుగా ఆంగ్ల భాష నేర్చుకోవాలని, దాని తర్వాత నిరంతరం మాట్లాడితే మన కమ్యూనికేషన్ స్కిల్స్ సైతం పెరుగుతాయని, జీవితంలో ముందుగా ఒక ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా ఉన్నతస్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని, సమాజంలో మనకు తెలిసిన అనేకమంది గొప్పవారు చిన్న చిన్న ఉద్యోగాలతోనే తమ కెరీర్ ప్రారంభించారని పోలీస్ కమీషనర్ అన్నారు. మొత్తంగా 65 పైగా ప్రైవేటు కంపెనీలచే నిర్వహించిన ఈ జాబ్ మేళాలో మొత్తం 1377 మంది అభ్యర్థులు టి.ఎస్.-ఎస్.టి.ఇ.పి పోర్టల్ నందు తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోగా, 330 మంది అభ్యర్థులు ఎంపిక అయినట్లు,629 మంది అభ్యర్థులు షార్ట్ లిస్టులో ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎస్.ఓ- ఎ.సురేష్ ,జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, మంథని ఎంపీపీ కొండ శంకర్, రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య,ధ్రువ్ కన్సల్టింగ్ సర్వీసెస్ చైర్మన్ మన్మోహన్,సిబ్బంది, సంబంధిత అధికారులు,నాయకులు, పలు కంపెనీల హెచ్ఆర్ లు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు

– రాబోయే ఎన్నికలలో ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలి

– తమ ఓటు హక్కు ను స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

– మంథని, రామగిరి పోలీస్ స్టేషన్‌లను సందర్శించిన సీపీ

– రామగుండం సీపీ ఎం శ్రీనివాసులు, ఐపిఎస్





**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 10:** నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రామగుండం సిపి ఎం శ్రీనివాసులు ఐపీఎస్ అన్నారు. ఈ మేరకు సిపి ఆదివారం నాడు మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. తనకి కి వచ్చిన సిపి కి ఏసీపీ ఎం. రమేష్ , సీఐ వెంకటేశ్వర్లు మొక్కను అందించి ఆహ్వాన పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, ప్రాజెక్ట్ లు, ముఖ్య మైన ప్రదేశాలు, గ్రామపంచాయతిలు, హామ్లెట్ గ్రామాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. అనంతరం సిపి మాట్లాడుతూ.. రామగుండం పోలీస్ కమిషనర్ గా చార్జ్ తీసుకున్న తర్వాత మొదటిసారిగా మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లను విసిట్ చేయడం జరిగిందన్నారు. మంథని, రామగిరి పోలీసులు నేరాలు అదుపు చేసేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల సందర్భంగా ఫ్రీ ఫెయిర్ అండ్ పీస్ ఫుల్ ఎలక్షన్స్ జరిగేలా, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించిన వారి పై పూర్తి నిఘా మరియు వారినీ, బాడిలీ ఆఫెండర్స్ ను, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో కమ్యూనికేషన్ అనేది చాల ముఖ్యం. పోల్టికల్ వైలెన్స్, దాడులు, లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియో లు వైరల్ చేసే విషయాలు, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని, రాబోయే ఎన్నికలలో కూడా ఎన్నికలలో ప్రజలు ఎవరు గొడవలకు తావు లేకుండా స్వచ్ఛందంగా తమ నచ్చిన విధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా పాల్పడే చట్ట వ్యతిరేకమైన చర్యలపై, చేసే వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేసేవారిని ఉపేక్షించేది లేదని పిడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటి నుండి ఎలాంటి చట్ట విరుద్ధమైన చర్యలు చేపట్టిన సహించేది లేదని ప్రవర్తన మార్చుకోవాలని తెలిపారు. అక్రమ దందాలు అరికట్టేందుకు స్థానిక పోలీస్, టాస్క్ ఫోర్క్ పని చేస్తున్నాయని, చట్ట వ్యతిరేకమైన చర్యలు చేసే వారిపై కేసులు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంథని సీఐ వెంకటేశ్వర్లు, మంథని ఎస్ఐ వెంకట కృష్ణ, రామగిరి ఎస్ఐ సందీప్ లు ఉన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు ఘన సన్మానం

**కరీంనగర్, మార్చి 10, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ బొమ్మకల్ బైపాస్ రోడ్ లోని వీ కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘాల ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి వేలాదిమంది గీతా కార్మికులు, సంఘం సభ్యులు తరలివచ్చారు. ఆదర్శ ఎండీ బూరుగు సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పల్లె లక్ష్మణ్ గౌడ్, రాచకొండ తిరుపతి గౌడ్, రిటైర్డ్ డిసిపి సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ చక్రధర్ గౌడ్, పొన్నం సత్యం, సుధ గోని లక్ష్మీనారాయణ గౌడ్, పొన్నం శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాచర్ల అంజయ్య, మాచర్ల ప్రసాద్, కోట రవి, దేశిని కోటి, వివిధ జిల్లాల నాయకులు, ప్రతినిధులు గీతా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథని రామగిరి పోలీస్ స్టేషన్లను
## తనిఖీ చేసిన రామగుండం సీపీ శ్రీనివాసులు



**మంథని, మార్చి 10 (ప్రజా జ్యోతి)** రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లను సిపి శ్రీనివాసులు ఆదివారం తనిఖీ చేసి రికార్డును పరిశీలించి ఇక్కడి పరిస్థితులపై సిఐ, ఎస్ఐ ను అడిగి తెలుసుకున్నారు. మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లకు సిపిగా బాద్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి వచ్చిన సీపీకి సిఐ వెంకటేశ్వర్లు, మంథని ఎస్ఐ అప్పాని వెంకటకృష్ణ, రామగిరి ఎస్సై కాత్రేపు సందీప్ కుమార్ లు ఘన స్వాగతం పలికారు.

## అంగారంగా వైభవంగా
# దుబ్బరాజేశ్వర స్వామి రథోత్సవం

◆ డప్పు చప్పుళ్లు డోలు వాయిద్యాలు కళాకారుల నాట్యాలతో మార్మోగిన రథోత్సవం



**బీరుపూర్ (సారంగాపూర్), మార్చి 10 (ప్రజాజ్యోతి):** సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు స్వామివారిని రథోత్సవంపై ఊరేగింపారు. కళాకారులు డప్పు చప్పుళ్ళు డోలు వాయిద్యాలతో నాట్యం చేస్తూ శివనామాల స్మృతులతో శివసత్తుల పునాకాలతో మార్మోగిన జాతరలో రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కొబ్బరికాయలు భూకగుళాలు పండ్లు పూలు కుంకుమలతో కానుకలు ముడుపులతో భక్తజనం మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున, జడ్పీటిసి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్, ఈవో అడ్లూరి అనూష, ట్రస్టు ఫౌండర్ పోరండ్ల శంకరయ్య, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వాల్మీకి ఆవాసాన్ని
# సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల టౌన్, మార్చి 10 (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపులో ఉన్న వాల్మీకి అవాసాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సందర్శించారు. వాల్మీకి ఆవాసంకు సమకూర్చిన 5 లక్షల నిధులతో పాటు మరో 10 లక్షల రూపాయలు సమకూరుస్తానని ఎమ్మెల్సీ తెలిపారు. అనంతరం వాల్మీకి ఆవాసం నూతన భవనాన్ని పరిశీలించి నూతన భవనానికి కూడ నిధులు సమకూర్చేలా కృషి చేస్తారని జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరి నాగభూషణం, టివి సూర్యం, వోద్నల రాజశేఖర్, సిపెల్లి రవీందర్, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖని కవయిత్రికు అరుదైన సత్కారం

– రాష్ట్రపతి చేతుల మీదుగా సన్మానం

**గోదావరిఖని, మార్చి 10 (ప్రజా జ్యోతి)** గోదావరి ఖనికి చెందిన



కవయిత్రి గారోజు అనూశ్రీ అరుదైన సత్కారం లభించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ భాషల్లో సాహిత్య సేవ చేసిన కవులు, కవయిత్రులను భారత రాష్ట్రపతి సన్మానించారు. దీని లో భాగంగా హైదరాబాద్ రాష్ట్రపతి నిలయం నుంచి అనూశ్రీ ఆహ్వానం అందింది.ఆదివారం హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రతినిధి, అడ్మినిస్ట్రేటివ్ వింగ్ ఆఫీసర్ మిలాద్ మింగ్ అనూ శ్రీ సన్మానించారు.పూల మొక్క బహుకరించారు.

# వెల్‌కమ్ 'రేవంత్'

**భద్రాద్రికి వస్తున్న ముఖ్యమంత్రికి ప్రజల స్వాగతం**
**భద్రాచలం పాలిటిక్స్‌లో పెనుమార్పులు**
**చోటుచేసుకునే అవకాశం**

భద్రాచలం, మార్చి 10, ప్రజాజ్యోతి : ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్‌రెడ్డి నాలుగు నెలల్లోనే భద్రాచలం పట్టణానికి వస్తుండటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేయగా, ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి భద్రాచలం వస్తున్న రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి భద్రాచలంలో కాలుమోపాక రామాలయంసహా పట్టణ అభివృద్ధి కోసం ఏ ప్రకటన చేస్తారనే విషయం పక్కనబెడితే సీఎం రావడమే సంతోషమనే అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది. శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తుండటంతో భద్రాద్రిలో రామభక్తులు చెప్పలేనంత ఆనంద పడుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన భద్రాచలం సీతారాముల వారి ఆలయం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి జరుగవచ్చనే ఆశలు భక్తుల్లో చిగురిస్తున్నాయి. ఎందుకంటే అసలు కారణం తెలియదుగానీ ఇంతకుముందు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ భద్రాచలం రావడానికి భయపడేవారనే విమర్శలు ఉండేవి. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ అభివృద్ధికి రూ 100 కోట్లు ప్రకటించిన కెసిఆర్ తన పదవీకాలం ముగిసేలోగా ఒక్క కోటి కూడా విడుదల చేయకపోగా, కనీసం సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్యమంత్రి హాజరయ్యే సాంప్రదాయాన్ని కూడా కేసీఆర్ పాటించలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ తీరుపట్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. సాక్షాత్తు భద్రాద్రి రాముడికి ఇచ్చిన హామీని నెరవేర్చని ప్రభుత్వం గద్దె దిగాలని భక్తులు, రాజకీయ శ్రేణులు శాపనార్థాలు పెట్టిన సందర్భాలు లేకపోలేదు. ప్రభుత్వం మారింది. వంద రోజులు గాకుండానే భద్రాచలానికి వస్తున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణ సమస్యలతోపాటు నియోజకవర్గ సమస్యలకు ముఖ్యమంత్రి పరిష్కారం చూపుతారని ఏజెన్సీ ప్రజలు వేయికళ్ళతో ఎదురుచూస్తున్నారు.

## శాంతి నిలయంలో దివ్యాంగులకు అన్నదానం

బోనకల్, మార్చి 10, ప్రజా జ్యోతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన గ్రామీణ వైద్యులు షేక్ తాజుద్దీన్ జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం మండల కేంద్రంలోని శాంతి నిలయంలో దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ





సందర్భంగ తాజుద్దీన్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా అనాథ దివ్యాంగులకు ఆహారం అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దివ్యాంగులకు ఎంతో ఓపికగా సేవా కార్యక్రమాలు అందిస్తున్న శాంతి నిలయం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. జీవితంలో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకొని ఎదుటి వారికి సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజుద్దీన్ కుటుంబ సభ్యులు షేక్ రజియా, షేక్ సన, షేక్ ఆహిల్, తోట మురళీకృష్ణ,ఈర్ల వెంకటేష్, షేక్ మీరా, శాంతి నిలయం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాన్ని తనిఖీ చేసిన అధికారులు – షోకాజ్ నోటీసు

ప్రజాజ్యోతి, మార్చి 9– ఏన్కూర్. మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామానికి చెందిన రైతులు శనివారం విత్తన




దుకాణం ఎదుట ఆందోళన చేసిన సంగతి తెలిసిందే, దీనిపై పత్రికల్లో కథనాలు వచ్చాయి. విత్తనాలు కొనుగోలు చేసి, నాటిన తరువాత, సరిగా ఎదుగుదల లేకుండా పోవడంతో రైతులు ఆందోళన చెంది శనివారం అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఏన్కూరులోని మురళీధర ఏజెన్సీ ని వ్యవసాయ అధికారి నరసింహారావు ఆదివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన తర్వాత రైతులకు అసంపూర్తిగా బిల్లులు ఇచ్చినందుకుగాను షోకాజ్ నోటీసు ఇచ్చారు. అనంతరం గార్లఒడ్డు గ్రామంలో దెబ్బతిన్న వరి పొలాలను ఏఓ నరసింహారావు, ఏఈఓ భాగ్యలహరి పరిశీలించారు.

## అన్నదాతలను ఆదుకోవాలి

గార్ల ఒడ్డు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

ప్రజాజ్యోతి, మార్చి 9 – ఏన్కూర్. ఏన్కూరు మండలంలో నకిలీ విత్తనాలు, ఎరువులు మందులు అమ్ముతూ రైతులను మోసం చేస్తున్న షాప్ ల పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని సీపీఐ



మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఏన్కూర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఏన్కూర్ మండలంలో మందుల షాప్ ల యజమానులు ప్రముఖ కంపెనీలకు చెందిన మందులు,విత్తనాలు, ఎరువులు అంటూ నకిలీవి, నిషేధిత బయో కంపెనీ లకు చెందిన మందులు విత్తనాలు ఎరువులు అమ్ముతు రైతులను నిలువు దోపిడి చేస్తూ వారిని అప్పులు పాలుచేస్తూ,ఆత్మహత్యలకు పాల్పడేలా చేస్తూ, అక్రమ వ్యాపారాలు చేస్తున్నారని ఆ షాప్ ల పై చట్టరీత్య చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గార్లఒడ్డు రైతుల ఆందోళన పై సమగ్ర విచారణ జరిపి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం,అమరనేని వీరభద్రమ్,సీనియర్ నాయకులు మేడ భూషయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మంతెన కృష్ణ, సీపిఐ గ్రామ కార్యదర్శి మాదినేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు అంతా సోలార్ మయమే..

- -పియం సూర్యఘర్ పథకం సామాన్యుని పాలిట వరం...
- -300 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందే అవకాశం..
- -మిగిలిన విద్యుత్ అమ్ముకునే అధికారం వినియోగదారుడికే...
- -7 సంవత్సరాలలో తీరనున్న బకాయిలు..
- -ప్రతి నెల ఆదాయం సమకూరే అవకాశం..
- -బ్యాంకు ఋణం పొందే వెసులుబాటు...

ఇల్లందు, మార్చి 10, ప్రజాజ్యోతి: ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశవ్యాప్తంగా కోటి కుటుంబాలకు 300 యూనిట్ల వరకు సోలార్ విద్యుత్ ఉచితంగా అందించనుంది. దీనిని ఏర్పాట్లు చేసుకునేందుకు బ్యాంకు రుణం కూడా లభించనుంది. ఇంటి యజమాని వాడుకోగా మిగిలిన విద్యుత్ అమ్ముకునే వెసులుబాటు కూడా అంచబోతుంది. మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడనుంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు త్వరలోనే జారీ చేయనున్నారు.

విద్యుత్ వినియోగం పెరిగిపోయింది... ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలు చేసి సరఫరా చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. సాధ్యమైనంత వరకు విద్యుత్ వినియోగం తగ్గించేందుకు కేంద్రం నడుం బిగించింది. అందులో భాగంగానే సోలార్ విద్యుత్ కు శ్రీకారం చుట్టబోతుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోలార్ విద్యుత్ కు సంబంధించిన ప్రకటన కూడా చేశారు. దీంతో ఈ పథకంపై పేద వర్గాల ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. ఒకసారి ఇంటి డాబా పై సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకుంటే సంవత్సరాల తరబడి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా విద్యుత్ సరఫరా కొనసాగనుంది. దేశవ్యాప్తంగా తొలివిడతలో కోటి కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా కేంద్రం మార్గదర్శకాలు జారీ చేయనుంది. పియం సూర్య ఘర్ పథకంగా పేరు పెట్టారు. ఇప్పటికే సోలార్ విద్యుత్ వినియోగిస్తున్నారు. కాకపోతే పేద వర్గాల ప్రజలకు ఇది అందరిని ద్రాక్షలాగే మిగిలిపోయింది. ధనవంతులు మాత్రమే సోలార్ విద్యుత్ ను వినియోగిస్తున్నారు. వినియోగదారులు వాడగా మిగిలిన విద్యుత్తును అమ్ముకునే వెసులుబాటు కల్పించనుంది. తమ ఇంటి పైకప్పు బై ఏర్పాటు చేసే సోలార్ విద్యుత్ కు కేంద్రం సబ్సిడీ ఇవ్వడంతో పాటు బ్యాంకు రుణాలు కల్పించే అవకాశాలు ఉన్నాయి. విద్యుత్ వినియోగదారులకు గృహ అవసరాలకు ఉచితంగానే విద్యుత్తు లభించడంతో పాటు అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్ను అమ్ముకునే వెసులుబాటు ఉంది. కేంద్ర ప్రభుత్వం కోటి కుటుంబాలకు 300 యూనిట్ల సోలార్ విద్యుత్ అందించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యువజన పథకం ద్వారా ఇళ్ల పైకప్పులపై సౌరపలకలు ఏర్పాటు చేసుకొని సౌర విద్యుత్ ను ఉత్పత్తి చేసుకోవడానికి 2023- 24 నుండి 2026-27 ఆర్థిక సంవత్సరం వరకు ఈ పథకంఅమలు కోసం సబ్సిడీ నిమిత్తం రూ. 75,021 కోట్లను కేటాయించారు. ఈ పథకంలో ఒక్క కిలో వాట్ నుండి 10 కిలో వాట్స్ వరకు రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేసుకోవచ్చు. ఉత్పత్తి అయిన విద్యుత్ ను ఇంటి అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన విద్యుత్ ను అమ్ముకునే అవకాశం కల్పించారు. ఇది సాధారణ కుటుంబాలకు మంచి అవకాశమని చెప్పొచ్చు. ఇందుకు సబ్సిడీ పోగా

**విద్యుత్ రోజురోజుకు భారంగా మారింది... రానున్న రోజుల్లో సోలార్ మయం కానుంది... ఒక్కసారి ఏర్పాటు చూసుకుంటే ఎన్నో సంవత్సరాల పాటు ఇలాంటి ఇబ్బంది ఉండదు. అందుకే కేంద్ర ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించింది. పి ఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టబోతుంది...**

తీసుకున్న రుణం 7 సంవత్సరాలలో తీరిపోతుందని విద్యుత్ అధికారులు అంటున్నారు.

### సబ్సిడీ ఇలాలి

కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న పీఎం సూర్య



ఘర్ పథకం ఇంటిపై కప్పులపై ఏర్పాటు చేసుకోవడానికి ఆసక్తి ఉన్నవారికి ఒక కిలో వాట్ కు రూ. 30 వేలు, 2 కిలో వాట్స్ కు రూ. 60 వేలు, 3 నుంచి 10 కిలో వాట్స్ వరకు దరఖాస్తు చేసుకున్న సబ్సిడీ రూ. 78 వేలు ఇవ్వనున్నారు. పియం సూర్య ఘర్ పథకం ద్వారా ఉత్పత్తి అయ్యే మొదటి 300 యూనిట్ల విద్యుత్ ను వినియోగదారుడు ఉచితంగా వాడుకునే అవకాశం ఉంటుంది. అంతకుమించి ఉత్పత్తి అయిన విద్యుత్తును నెట్ మీటరింగ్ ద్వారా అమ్ముకునే అవకాశం ఉంది. దీని ద్వారా ప్రతినెలా వచ్చే ఆదాయం నుండి బ్యాంకు ఇచ్చిన రుణానికి సంబంధించిన కిస్తీ జమ చేసుకునే వెసులుబాటు కూడా కల్పించనున్నారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీ పోగా మిగిలిన డబ్బులను బ్యాంకు నుండి రుణంగా పొందవచ్చు. ఈ పథకం సొంత ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం కోసం బ్యాంకుల నుండి తీసుకునే రుణం 7 నుండి 8



సంవత్సరాలలో తీరిపోతుంది. ఆ తరువాత 25 సంవత్సరాల వరకు అమ్ముకున్న సోలార్ విద్యుత్ ఆదాయం అంతా విద్యుత్ వినియోగదారుడికే ఉంటుంది.

### దరఖాస్తు ఇలా చేయాలి..

పీఎం సూర్య ఘర్ పథకం కోసం దరఖాస్తు చేసుకునే ఆసక్తి ఉన్న విద్యుత్ వినియోగదారులు పక్కాగా రూల్స్ పాటించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేయదలుచుకున్న వారు ముందుగా పీఎం సూర్య ఘర్ పోర్టల్ లో తమ వివరాలను నమోదు చేయాలి. ఇందులో రాష్ట్రం, విద్యుత్ సరఫరా ఇస్తున్న కంపెనీ వివరాలు, విద్యుత్ కనెక్షన్ వివరాలు, విద్యుత్ కనెక్షన్ కన్స్యూమర్ నెంబర్, మొబైల్ నెంబర్ తో లాగిన్ అయితే రూఫ్ టాప్ సోలార్ కోసం అప్లై చేసుకోవచ్చు. దరఖాస్తు చేసిన తరువాత డిస్కమ్ నుండి అనుమతి రావాల్సి ఉంటుంది. డిస్కమ్ నుండి అనుమతి వచ్చిన తరువాత డిస్కమ్ లో నమోదిత విక్రేతల నుంచి సోలార్ ప్లాంట్ ను ఇన్స్టాల్ చేసుకుని అందులో మీ ప్లాంట్ వివరాలు నమోదు చేసి, నెట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. నెట్ మీటర్ ను ఇన్స్టాల్ అయిన తరువాత డిస్కమ్ అధికారులు తనిఖీలు పూర్తి చేయాల్సి ఉంటుంది. వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత పోర్టల్ నుంచి కమిషనింగ్ సర్టిఫికెట్ ను అందిస్తారు. ఈ సర్టిఫికెట్ పొందిన అనంతరం బ్యాంకు ఖాతా వివరాలతో పాటు క్యాన్సిల్ చెక్ ను పోర్టల్ లో నమోదు చేయాలి. ఇది నమోదు చేసిన 30 రోజులలో సబ్సిడీ సొమ్ము జమ అవుతుంది. ప్రతినెలా వాడుకున్న విద్యుత్ పోగా మిగిలిన విద్యుత్ ను సంబంధించిన డబ్బులను సదరు వినియోగదారుని ఖాతాలో వేస్తారు. అందులో నుండి బ్యాంకు సిబ్బంది నేరుగా కిస్తీకి సంబంధించిన డబ్బులను తీసుకుంటారు. బ్యాంకు నుండి తీసుకున్న రుణం ఏడు సంవత్సరాలలో తీరిపోతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పథకానికి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించాల్సి ఉంది.

### సూర్య ఘర్ పథకం ఉపయోగకరం...

బాల గాని గోపికృష్ణ గౌడ్, బిజెపి ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్



కేంద్ర ప్రభుత్వం నూతనంగా శ్రీకారం చుట్టిన సూర్యఘర్ పథకం మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరం. మొదట విడుదల దేశవ్యాప్తంగా కోటి మందికి ఈ పథకం అమలు చేయనున్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ 78 వేల సబ్సిడీ ఇవ్వనుంది. అంతేకాకుండా బ్యాంకు రుణం సైతం ఇవ్వడం జరుగుతుంది. సోలార్ విద్యుత్ ను వినియోగదారుడు వాడుకున్న తరువాత మిగిలిన విద్యుత్తును అమ్ముకునే అవకాశం కూడా ఉంది. మధ్యతరగతి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# రహదారుల నిర్మాణం ద్వారా అన్ని రంగాలలో అభివృద్ధి

**అర్హులైన పేద వారందరికి అభయహస్తం సంక్షేమ ఫలాలు**
**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క**

బోనకల్,మార్చి 10,ప్రజాజ్యోతి: మధిర నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం పూర్తి చేసి, అన్ని రంగాలలో అభివృద్ధి పర్చడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖా మాత్యులు మల్లు భట్టి విక్రమార్క



తెలిపారు. ఆదివారం ఉప ముఖ్యమంత్రి మండల కేంద్రంలో పలు గ్రామాల్లో పర్యటించిన భట్టి విక్రమార్క రూ.1613.7 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జిల్లా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ తో కలిసి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు.మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో రూ. 20.00 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనమును ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు.ఆళ్లపాడు నుండి గోవిందాపురం(ఏ ) గ్రామం వరకు రూ. 289.80 లక్షలతో 3.20 కి.మీ మేర నిర్మించనున్న నూతన బి.టి రోడ్డుకు, లక్ష్మీపురం నుండి పాతర్లపాడు వరకు రూ. 277.25 లక్షలతో 3.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి రోడ్డుకు, కలకోట నుండి నారాయణపురం వరకు రూ. 85.00 లక్షలతో 5.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి శంఖుస్థాపనల చేశారు. రూ. 422.15 లక్షలతో గోవిందాపురం నుండి మోటమర్రి వరకు 4.60 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు, రూ. 539.50 లక్షలతో ఆళ్లపాడు నుండి నారాయణపురం 5.00 కి.మి. మేర నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గం అన్ని మారుమూల ప్రాంతాలకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి రవాణా వ్యవస్థను మెరుగుపర్చడం జరగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లడం జరుగుతుందని,అర్హులైన పేద వారందరికి అభయహస్తం సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు.అనంతరం చింతకాని మండలం ప్రొద్దుటూరు లో పాత్రికేయుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని సహాచర మంత్రిలతో కలిసి లాంఛనంగా ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. నియోజవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున ప్రతి నియోజకవర్గానికి ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందన్నారు.మార్చి 12వ తేదీన మరో బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం, సంక్షేమ పథకాలపై పాత్రికేయుల సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్యాంప్రసాద్, పంచాయితీరాజ్ ఎస్.ఈ.



చంద్రమౌళీశ్వరరావు, ఖమ్మం ఆర్‌డిఓ. జి.గణేష్, తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో లకావత్ రాజు,ఆర్ఐ లక్ష్మణ్,ఎంపీఓ శాస్త్రీ, విద్యుత్ ఏఈ ఉమామహేశ్వరరావు,ఎస్ఐ మధుబాబు,వివిధ శాఖల అధికారులు,పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, మల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు,ఎంపీటీసీలు చంద్ర శ్రీ లక్ష్మీ కిరణ్,పార శ్రీదేవి వెంకట మోహన్ రావు,మాజీ సర్పంచులు బాగం శ్రీనివాసరావు,నన్నక లక్ష్మీ నాగేశ్వరరావు,కందుల పాపారావు,భాగం నాగేశ్వరరావు మర్రి రామరావు,బుంగ రాములు,ఘట్టం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిరుమర్రి ఓపెన్ టెన్త్ అధ్యయన కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కో-ఆర్డినేటర్ మద్దినేని.

ముదిగొండ మార్చి 10(ప్రజా జ్యోతి) మండలపరిధిలో చిరుమర్రి ఓపెన్ టెన్త్,ఇంటర్మీడియట్ అధ్యయన కేంద్రాన్ని జిల్లా కో–ఆర్డినేటర్ మద్దినేని పాపారావు ఆదివారం



సందర్శించారు.ఈసందర్భంగా తరగతి గదుల నిర్వహణ, అభ్యాసకుల హాజరు శాతం పుస్తకాల పంపిణీ,అభ్యాసకుల అసైన్మెంట్ నోట్స్ లు,ఓపెన్ స్కూల్ రికార్డులను ఆయన పరిశీలించారు. తరగతి గదిలో అభ్యాసకులతో ముచ్చటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అభ్యాసకులు 30 రోజులు పిసిపి క్లాసులకు తప్పకుండా హాజరు కావాలన్నారు. ఇంటిదగ్గర పుస్తకాలు చదువుకొని తరగతులకు హాజరై,కౌన్సిలర్లతో తమ సందేహాలను నివృతం చేసుకోవాలన్నారు.ఓపెన్ స్కూల్ లో అభ్యసించిన అభ్యాసకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వం అందించే ఓపెన్ స్కూల్ విధానం ద్వారా ఉన్నత చదువులు చదివే అవకాశం,తద్వారా ఉన్నతద్యోగాలు,ఉపాధి కల్పనకు ఉపయోగపడే విధంగా దోహదం చేస్తాయన్నారు.ఓపెన్ స్కూల్ విధానం ద్వారా గతంలో ఎంతోమంది విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాలు పొందారని ఆయన చెప్పారు.అభ్యాసకులు ఇంటిదగ్గర ఇష్టపడి,కష్టపడుతూ చదివి ఎదగాలన్నారు.

ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రం కో–ఆర్డినేటర్ ఎన్వికె ప్రసాద్,అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ ఎస్కె నాజర్,కౌన్సిలర్స్ రమేష్,నవాబ్,కామేశ్వరరావు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

**ఐదేళ్లలో డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్లు నిధులు..**
**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..**
**మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారాలి ఐదేళ్లలో డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్లు నిధులు**
**రాష్ట్రంలో ఇల్లు లేకుండా ఏ ఒక్కరూ మిగలకూడదు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు..**

చింతకాని మార్చి 10 ట ప్రజా జ్యోతి )
రాష్ట్రంలో ఇల్లు లేకుండా ఏ కుటుంబ ఉండరాదు అనేది ఇందిరమ్మ రాజ్య లక్ష్యం అనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు ఆదివారం చింతకాని మండలం పొద్దుటూరు గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొదటి దశలో ఇవ్వనట్టు తెలిపారు ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందుతున్నారు ఇందిరమ్మ ఇల్లు కోసం గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోనే ప్రజలు చూసే అలసిపోయారని తెలిపారు ఇది చాలా బాధాకరం అన్నారు రాష్ట్రంలోని అర్హులందరు గురించి లబ్ధి చేకూరుస్తామన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు ప్రెస్ మీలేకర్స్ సమావేశంలో అందరూ పాల్గొన్నారు

# పారిస్ ఒలింపిక్ క్రీడలకు సన్నాహాలు ముమ్మరం

## కేంద్ర యువజన వ్యవహారాలు-క్రీడల శాఖ మంత్రితో ముఖాముఖి

హైదరాబాద్,మార్చి10:

**ఈ ఏడాది (2024) ఆగస్టులో పారిస్ ఒలింపిక్స్ ప్రారంభం కానున్న ఈ నేపథ్యంలో భారత జట్టు సన్నాహాలు.. ఈసారి సాధించగల పతకాల సంఖ్యపై మీ ఆలోచనలేమిటి?**

పారిస్-2024 ఒలింపిక్ క్రీడలకు మన క్రీడాకారులు అర్హత సాధించడంతోపాటు సర్వసన్నద్ధులు కావడంలో మేము సంపూర్ణంగా మద్దతిచ్చాం. నిర్దిష్ట సంఖ్యలో పతకాల గురించి కాకుండా భారత క్రీడాకారుల బృందం అత్యుత్తమ ప్రతిభా ప్రదర్శనతో స్వదేశానికి వస్తుందన్నది నేను విశ్వసిస్తున్నాను. మన క్రీడాకారులు దేనికీ వెరచేవారు కారు... ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్లతో దీటుగా పోటీపడగల సమర్థులు. ఈ నేపథ్యంలో భారత క్రీడాకారులు అధిక సంఖ్యలో అర్హత సాధించి, సర్వ సన్నద్ధం కావడానికిగల ఏ చిన్న అవకాశాన్నీ మేం జారవిడుచుకోలేదు. ఈ ఒలింపిక్ సన్నాహకాలకు సంబంధించి ఎంపిక చేసిన ఒలింపిక్ క్రీడా విభాగాల్లో శిక్షణ, పోటీల్లో మనవాళ్లు పాల్గొనేలా 350కిపైగా విదేశీ క్రీడా పోటీలకు వెళ్లడం కోసం అనుమతి ఇవ్వబడింది. తద్వారా క్రీడాకారులు అంచనాల ఒత్తిడిని అధిగమించి అత్యుత్తమ ప్రతిభా ప్రదర్శనకు సిద్ధమయ్యేలా ప్రోత్సహించాం.



**అర్హత సాధనకు సంబంధించి ప్రస్తుత పరిస్థితి ఏమిటి?**

మన క్రీడాకారులలో ఇప్పటిదాకా 58 మంది పారిస్-2024 ఒలింపిక్ క్రీడలకు అర్హత సాధించారు. అలాగే మన పురుషుల/మహిళల టేబుల్ టెన్నిస్ జట్లు రెండూ తొలిసారి ఒలింపిక్ గేమ్స్ డ్రాలో స్థానం సంపాదించాయి. అంతేకాకుండా మహిళల స్కీట్ షూటింగ్, ఈక్వెస్ట్రియన్ (డ్రెస్సేజ్) విభాగాల్లోనూ భారత్ తొలిసారిగా ఒక్కొక్కటి వంతున కోటాను సాధించింది.

**క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కొన్నేళ్లుగా అనుసరిస్తున్న విధానాల్లో వచ్చిన మార్పులేమిటి?**

మన క్రీడాకారులు ఎలాంటి జంకుగొంకూ లేకుండా పోటీపడేలా ప్రధాని నరేంద్ర మోదీ సదా ప్రోత్సహిస్తున్నారు. ఈ మేరకు అనేక రంగాల్లో ప్రపంచ అగ్రగామిగా వెలుగొందుతున్న సాహస నవ భారతానికి అనుగుణంగా వారిని తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టారు. రియో ఒలింపిక్స్ నుంచి మార్పు చోటుచేసుకున్న కీలకాంశాల్లో క్రీడాకారులకు క్రీడా సౌలభ్యం కల్పన ఒకటి. తదనుగుణంగా శిక్షణ, పోటీలకు వెళ్లడంపై వారి అభ్యర్థనలకు మునుపటికన్నా వేగంగా... కొన్నిసందర్భాల్లో కేవలం గంటల్లోనే అన్నిరకాల అనుమతులూ మంజూరు చేయబడ్డాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే సాధించిన అంతర్జాతీయ ఫలితాలకన్నా మరింత మెరుగైన ఫలితాలు సాధించగల, పతక సాధనలో భారత్ సామర్థ్యాన్ని ఇనుమడింపజేసే క్రీడలు, విభాగాలను గుర్తించే ప్రక్రియను మా మంత్రిత్వశాఖ, జాతీయ క్రీడా సమాఖ్యలు ఎప్పుడో ప్రారంభించాయి. ఇందులో భాగంగా వీలైనన్ని ఎక్కువ పతకాల సాధనతోపాటు మొత్తం పతకాల సంఖ్యను పెంచగల అవకాశమున్న సైక్లింగ్, స్విమ్మింగ్ వంటి క్రీడలను మేము మరింతగా ప్రోత్సహిస్తున్నాం.

**మరి నిధుల మాటేమిటి... క్రీడాభివృద్ధికి ప్రభుత్వం ఏ మేరకు నిధులు వెచ్చిస్తోంది?**

క్రీడాభివృద్ధికి నిధుల విషయంలో... 2013-14లో రూ.1,093 కోట్ల స్థాయి నుంచి 2023-24నాటికి కేటాయింపులు రూ.3397.32 కోట్లకు పెరిగాయి. అంటే- గత దశాబ్ద కాలంలో మా మంత్రిత్వశాఖ బడ్జెట్ పరిమాణం మూడు రెట్లకుపైగా పెరిగింది. క్రీడాకారులకు సరైన సమయంలో... సరైన మద్దతు లభిస్తున్నదని చెప్పడానికి ఇదే నిదర్శనం.

# భట్టి విక్రమార్క నాకు సీటు రాకుండా అడ్డుకుంటున్నారు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన ఆయన, భట్టి విక్రమార్క తనకు ద్రోహం చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఖమ్మం టికెట్ తనకు రాకుండా భట్టి ఎందుకు అడ్డుకుంటున్నారో అర్థంకావడం లేదని అన్నారు. మొదట ఆ స్థానం నుంచి తనకే అవకాశం ఇస్తానని ఒప్పుకున్నారని, కానీ ఇప్పుడు ఎన్నికలు సమీపించే వేళ తనను పట్టించుకోవడం లేదని అన్నారు. తన కుటుంబంలో ఎవరూ రాజకీయాల్లో లేరని, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తనకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన



కంటతడి పెట్టుకున్నారు. భట్టి విక్రమార్క ఈ రోజు పార్టీలో ఈ స్థానంలో ఉన్నారంటే అందుకు తానే కారణమని తెలిపారు. తాను స్థానికుడు కాదని చెబుతున్న నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "రేణుకా చౌదరి, నాదెండ్ల భాస్కర్, పీవీ రంగయ్య నాయుడు స్థానికులా? వారు కూడా ఖమ్మం నుంచే పోటీ చేసి గెలుపొందలేదా?" అంటూ ప్రశ్నించారు. పార్టీ కోసం పదవులు ఆశించకుండా పనిచేస్తూ వచ్చానని, గత ఏడేళ్లుగా తనకు ఏ పదవీ ఇవ్వలేదని గుర్తుచేశారు. ఖమ్మం లోక్‌సభ స్థానం తనకు కేటాయిస్తే ఖచ్చితంగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరుగుతోందని, బీసీల ఓట్లు పార్టీకి అవసరం లేదా అని ప్రశ్నించారు. బీసీలను కేవలం ఓట్లు వేసే మిషన్లుగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ 'న్యాయ' యాత్ర, బీసీ కుల గణన అంటున్నారని, ఆయనే తనకు న్యాయం చేయాలని అన్నారు. ఖమ్మం టికెట్ రాకుంటే పార్టీ మారతారా అని ప్రశ్నిస్తే.. తనకు అలాంటి ఆలోచనే లేదని, చచ్చేవరకు కాంగ్రెస్‌లోనే ఉంటానని అన్నారు. తను చనిపోయిన తర్వాత సైతం శరీరంపై పార్టీ జెండా ఉంటుందని చెప్పారు. ఈ వయస్సులో విశ్రాంతి తీసుకోకుండా ఎన్నికలు, పోటీలు అవసరమా అన్న ప్రశ్నకు బదులిస్తూ.. తనకేమీ వయసు అయిపోలేదని, ఎవరితో పరుగు పందెం పెడతారో చెప్పండి పాల్గొంటానని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై చురుగ్గా పనిచేస్తున్న తనకంటే అర్హులు ఇంకెవరు ఉన్నారని ప్రశ్నించారు. ఒకవేళ ఖమ్మం నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తే తాను పోటీ నుంచి తప్పుకుంటానని, లేనిపక్షంలో ఆ సీటు తనకే ఇవ్వాలని డిమాండ్ చేశారు వీహెచ్.

# పాలకుర్తి సోమన్న గుడిలో స్వామి వార్లకు డోలారోహణం

పాలకుర్తి, మార్చి 10 (ప్రజాజ్యోతి):- పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో స్వామి వార్లకు ఆదివారం డోలారోహణం, వసంతోత్సవం, డోలారోహణ జలాలతో అభిషేకించి వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ మూర్తులను ఊయలలో పెట్టి రంగు రంగుల పూలతో అలంకరించి, పూలు జల్లి డోలారోహణ పుష్పయాగాన్ని నిర్వహించారు.





పుష్పయాగము, సదస్యము,పల్లకి సేవ లు నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు ప్రారంభమైన పూజలు మహాశివరాత్రి రోజున శివ పార్వతుల,లక్ష్మీ నరసింహ స్వామి వార్ల కళ్యాణం జరగగా నాలుగవ రోజు శనివారం ఉత్సవ మూర్తులకు రథోత్సవం నిర్వహించారు. రథోత్సవం అనంతరం ఆదివారం రాత్రి కళ్యాణం జరిపిన ఉత్సవమూర్తులకు ఊయల సేవతో డోలారోహణం కార్యక్రమం నిర్వహించారు.
అనంతరం ఉత్సవ మూర్తులను వివిధ వర్ణాలతో చేసిన రంగు రంగుల అనంతరం వేద మంత్రోశ్ఛరణలతో వేద పఠనము చేసి సదస్యము నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను పల్లకిలో తీసుకుని గుడి ప్రాంగణంలో ఊరేగించి గుడి సేవ, పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, సూపరింటెండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, దేవగిరి రమేష్, ముత్తగజం నాగరాజు, దేవగిరి అనిల్, తాడూరు రమేష్, ఉత్సవ కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు, కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# చేవెళ్ల గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

- యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీకి వెన్నుముక
- కష్టపడే ప్రతి ఒక్కరికీ పార్టీలో ప్రాధాన్యం - యువ ఓటర్లపై దృష్టి సారించండి

జడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి10(ప్రజా జ్యోతి): యూత్ కాంగ్రెస్ నాయకత్వం పార్టీకి వెన్నుముకల పనిచేస్తుందని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ నాయకురాలు, జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి అన్నారు. ప్రభుత్వం రావడంలోనూ యూత్ కాంగ్రెస్



పాత్ర ప్రధానమైనదని అభిప్రాయపడ్డారు. ఆదివారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా సునీతారెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎంలుగా, మంత్రులుగా, ఎంపీ లుగా పనిచేసిన చాలా మంది పెద్ద నాయకులు యూత్ కాంగ్రెస్ నుంచే రాజకీయా జీవితాన్ని ప్రారంభించారని అన్నారు. పట్నం మహేంధర్ రెడ్డి యువకుడిగా ఉన్నప్పటి నుంచి రాజకీయాల్లో ఉండి రెండు సార్లు మంత్రి అయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి యువనాయకులు చాలా అవసరమని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలో ఉన్న యువ ఓటర్లపై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి అధిష్టానం కచ్చితంగా గుర్తిస్తుందని చెప్పారు. పట్నం కుటుంబం కూడా యూత్ కాంగ్రెస్ నాయకులకు అన్నివిధాల వెన్నుదన్నుగా ఉంటామని అన్నారు. చేవెళ్ల పార్లమెంటుకు సీఎం రేవంత్ రెడ్డి ఇంఛార్జిగా ఉన్నారు కాబట్టి ఈ స్థానాన్ని భారీ మెజారిటీతో గెలిపించి సీఎంకు కానుకగా ఇద్దామని కోరారు. బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు యూత్ కాంగ్రెసును బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికలలోపే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని, దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మరి ముఖ్యంగా సోషల్ మీడియాను బాగా వినియోగించుకోవాలని సూచించారు. పదేళ్ల బీజేపీ ప్రభుత్వంలో ప్రజలకు ఏమి చేశారో సోషల్ మీడియా వేదికగా ఆ పార్టీని నిలదీయాలని పిలుపునిచ్చారు. మతరాజకీయలు చేసే బీజేపీ ని ప్రజలు నమ్మడం లేదన్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ.. సునీతారెడ్డి పిలిస్తే పలికే నాయకురాలని కొనియాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యచరణతో ముందుకు పోతున్నామని అన్నారు. గ్రామాల్లో యువతను పార్టీలో చేరికలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. పీసీసీ కార్యదర్శి రఘువీరారెడ్డి మాట్లాడుతూ యువత కాంగ్రెస్ పార్టీ విజయం కోసం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా నుంచి భారీ మెజార్టీ ఇచ్చేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణం రాజుతోపాటు వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


# జీవన్గి కుస్తీ-పోటీలో ఫైనల్లో మొదటి బహుమతి గెలుపొందిన కర్ణాటక వాసి శ్రీకాంత్ కాంబ్లెకు, 10 తులాల వెండి కడియం.

-రెండో బహుమతి మహేష్ కు,ఐదు తులాల వెండి కడియం.
-బహుమతులు అందజేసిన తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి, సీఐ అశోక్ కుమార్

బషీరాబాద్ మార్చి 10 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండలంలో కర్ణాటక సరిహద్దులో ఉన్న జీవన్గి గ్రామంలో వెలిసిన అతి పురాతమైన శ్రీ మహాదేవ లింగేశ్వర



జాతర ఉత్సవాల సందర్భంగా 38 సంవత్సరాల నుండి ఒక ఆనవాయితీగా వస్తున్న అవే ఈ కుస్తీ పోటీలు ఆదివారం రోజు కాగ్న నది ఒడ్డున వెలసిన శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం దగ్గర ఇసుక దిమ్మెలలో కుస్తీ పోటీలు ప్రారంభమైంది ఇక్కడ చిన్నపిల్లల నుండి సుమారుగా పది సంవత్సరాల వారు పూజ టెంకాయ నుంచి ప్రారంభమై, ఇక నగదు రూపంలో నుండి కుస్తుల అమౌంట్ పెరుక్కుంటూ పోతుంది, ఫైనల్ కి వచ్చేవరకు 3000 రూపాయల వరకు ఉంటాయి, పక్క రాష్ట్రం నుండి కర్ణాటక, మహారాష్ట్ర గుల్బర్గా, బీదర్, వంటి జిల్లాల నుండి సుమారుగా 250 మంది యువకులు కుస్తీ పోటీలో పాల్గొనడానికి వచ్చారు, వికారాబాద్ జిల్లా నుండి, మరియు తాండూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుంచి కరణ్ కోట్, బషీరాబాద్, దామర్ చెడ్, గంగ్వార్, క్యాద్గిర, మైల్వార్, బషీరాబాద్, చంద్రవంచ, మంతటి, రెడ్డి ఘనపూర్, కొర్విచెడ్, పలు గ్రామాల నుంచి భారీగా యువకులు 200 పైగా కుస్తీ పోటీలో పాల్గొనడం జరిగింది, ఆలయ కమిటీ వారు తాండూర్ డి.ఎస్.పి, సీఐ, ఎస్ఐలకు, మరియు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కు ఘనంగా పూలమాల శాలువాతో సన్మానించడం జరిగింది, మరియు ఇట్టి కుస్తీ పోటులకు 10 తులాల వెండి కడియాన్ని దాత లాయర్ శ్రీనివాస్ అందజేయడం జరిగింది, ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన వారికి తాండూర్ డిఎస్పి, బాలకృష్ణారెడ్డి, సీఐ అశోక్ కుమార్, ఎస్సై గిరి, ఎస్సై రమేష్, ఏఎస్ఐ, వేణుగోపాల్, ఆలయ కమిటీ వారు ఆధ్వర్యంలో ఫైనల్ కుస్తీ పోటీలో అలంగా గ్రామం, ఆలందు తాలూకా, కర్ణాటక వాసి శ్రీకాంత్ కుంబ్లే, మొదటి బహుమతి గెలుపొందగా పది తులాల వెండి కడియం, రెండవ బహుమతి మహేష్, సెడం తాలూకా, సెట్టిహుడా గ్రామం వీరికి ఐదు తులాల వెండి కడెం ను మరియు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు ప్రజలందరికీ, ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి బషీరాబాద్ ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో లోక్య నాయక్, రాఘవులు, అనిల్, రాందాస్ మహేందర్ పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది,

**శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాలకు సహకరించిన వారందరికీ ఆలయ కమిటీ తరఫునుంచి ప్రత్యేక ధన్యవాదాలు**

జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర మహాశివరాత్రి నాలుగు రోజుల ఉత్సవాలకు సహకరించిన పూజారులకు, అగ్నిగుండంకు సహకరించిన పెద్దలకు, పల్లకి సేవ కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు యువకులకు, రథోత్సవం డెకరేషన్ కి సహకరించిన యువకులకు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియాకు,బషీరాబాద్ మండల్ పోలీస్ సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బందికి, గుడికి లైటింగ్స్ మైక్ సెట్ సహకరించిన వారికి, ఇట్టి జాతర ఉత్సవాలకు సహకరించిన గ్రామ పెద్దలు, యువకులకు, కుస్తీ పోటీలకు సహాయ సహకారాలు అందించిన వారికి ,వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు భోజనాలు వడ్డించిన వారికి, మరియు శివరాత్రి జాతర ఉత్సవాల విరాళాలు దాతలుగా ఇచ్చిన వారికి, మహాశివరాత్రి జాతర ఉత్సవాలు విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తు ఖరారు..

మొదటిపేజీ తరువాయి..

పొత్తు పెట్టుకుంటుండగా, బీఆర్ఎస్ బీఎస్పీతో జతకడుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఇరు పార్టీల కలయిక హాట్ టాపిక్ గా మారింది. పొత్తు ఉంటుందా? లేదా అనే విషయమై బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి క్లారిటీ ఇచ్చేశారు. తెలంగాణలో బీఎస్పీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తుకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి అనుమతి లభించిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదివారం సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు.



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఇరు పార్టీలు కలిసి పోటీచేస్తాయని ప్రకటించారు. బీఎస్పీ-బీఆర్ఎస్ పార్టీల కూటమి చర్చలపై రాష్ట్రంలో ఏర్పడిన సందిగ్ధానికి బెహన్జీ మాయావతి కొద్ది సేపటి క్రితమే తెరదించారని ఆయన వివరించారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ఎన్డీయే, ఇండియా కూటమిలో లేనందున ఆ పార్టీతో కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేయడానికి పార్టీ హై కమాండ్ అనుమతించిందని తెలిపారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో బీఎస్పీ, బీఆర్ఎస్ పార్టీలు ఉమ్మడిగా పోటీ చేసే స్థానాలపై త్వరలో స్పష్టత ఇవ్వనున్నట్లు వివరించారు.బీఎస్పీ, బీఆర్ఎస్ కూటమి కలిసి పోటీ చేసే స్థానాలపై త్వరలోనే సంయుక్త ప్రకటన ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో జరిగే తదుపరి చర్చలకు పార్టీ రాజ్యసభ ఎంపీ, కేంద్ర సమన్వయకర్త రాంజీ గౌతమ్ బెహన్జీ దూతగా హాజరుకానున్నారని తెలిపారు. ఇరు పార్టీల మధ్య సీట్ల పంపకాలు, ఉమ్మడి భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే సంయుక్తంగా మీడియాకు వెల్లడిస్తామన్నారు.బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తులపై మీడియాలో వస్తున్న నిరాధారమైన , వదంతులు ,దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు నమ్మవద్దని ఆర్ఎస్ ర్విక్వెస్ట్ చేశారు.

# సంక్షేమ పథకాలతో ఓటుబ్యాంకు

నగదు బదిలీతో మరోమారు అధికారం
అభివృద్ధి కార్యక్రమాలకు చెల్లుచీటి

అమరావతి,మార్చి10 : అమరావతి ఉద్యమాన్ని జగన్ ఉక్కుపాదంతో అణివేస్తున్నారు. ఆందోళన లను పట్టించుకోక పోవడం..లేదా వారికి వ్యతిరేకంగా ఇతర గ్రూపులను రెచ్చగొట్టడం..చంద్రబాబు తన కులం వారి కోసం అమరావతిని తయారు చేసారని ప్రచారం చేయడంలో సిఎం జగన్ విజయం సాధించారు. ఈ క్రమంలో విశాఖను రాజధానిగా చేసుకునే క్రమంలో అక్కడ భూ కార్యకలాపాలు ఎప్పుడో ఊపందుకున్నాయి. త్వరలోనే విశాఖకు రాజధాని అంటూ మరోమారు ప్రకటించారు. ఇక అక్కడే ప్రమాణం చేస్తానని , గెలిచివచ్చేది తానేనని జగన్ ప్రకటించారు. అమరావతి కేసు సుప్రీంలో ఉండగానే ఆయన తన విశాఖ రాజధాని కలను సాకారం చేసుకునే దిశగా వేగంగా పావులు కదిపినా సాకారం కాలేదు. అమరావతి భూముల విషయంలో రైతుల ఆందోళనలను పట్టించుకోక పోవడం కూడా అలవాటుగా చేసుకున్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇబ్బడి ముబ్బడిగా కంపెనీలు ఏర్పాటు చేసి, ప్రభుత్వం నుంచి మేళ్లు పొందిన వారి నుంచి వాటిలో 'పెట్టుబడులు' పెట్టించారని జగన్‌పై ఆరోపణలు ఉన్నాయి. కేసులు పడ్డాయి. జైలుకు కూడా వెళ్లారు.ఇక తాజాగా ఎపిలో అవినీతి నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి కొన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న తీరు ఖాళీ ఖజానాకు నిదర్శనంగా మారింది. సంక్షేమం పేరిట అడ్డమైన పథకాలు అమలు చేస్తూ బలమైన ఓటు బ్యాంకు ఏర్పాటుకు ఆయన ఎత్తుగడ వేశారు. విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ కార్యక్రమాలను సంక్షేమం పేరుతో అమలు చేయడం వల్ల రాష్ట్రం దివాళా దిశగా చేరింది. ఖజానా ఖాళీ అయ్యింది. అప్పులపాలు అవుతు న్నప్పటికీ ఎవరు కూడా ఎదిరించడం లేదు. ఎదిరించినా పట్టించుకోవడం లేదు. తమకు సహాయం చేయడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా, జగన్ అప్పులు చేసి మరీ ఇస్తున్నాడని ఆయనపై సానుభూతి వెల్లువెత్తేలా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులను జగన్ తీర్చబోరు. ప్రజలు కూడా తమకు ఏమి వస్తుందా అన్నదే చూస్తున్నారు తప్ప రాష్ట్రానికి కలిగే నష్టాన్ని గమనించడం లేదు. రేపటి గురించి ఎవరు కూడా పెద్దగా ఆలోచించడం లేదు. అభివృద్ధిని పూర్తిగా విస్మరించి సంక్షేమ మోడల్‌ను ఎంచుకోవడంలోనే జగన్ వ్యూహం దాగి ఉంది. సంక్షేమం మాటున పన్నుల భారం వేస్తున్న ప్పటికీ, ప్రజలకు తమపై భారం పడిందన్న విషయమే తెలియడం లేదు. అధికార పార్టీ నాయకులందరూ సంక్షేమ పథకాల గురించే మాట్లాడుతున్నారు గానీ అభివృద్ధి ఊసే ఎత్తడం లేదు. ఈ ఐదేళ్లలో తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్‌కే ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని ఆ రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ రెడ్డి చేసిన ప్రకటన చూస్తుంటే..నవ్వు తెప్పిస్తోంది. ఎక్కడ ఎన్ని పరిశ్రమలు వచ్చాయో తెలియదు. కెసిఆర్ లాగా తమది ధనిక రాష్ట్రం అన్నట్లుగా ఉంది. ముఖ్యమంత్రి జగన్ రాజకీయ ఒడిదుడుకులు ఇంకా ఎదుర్కో లేదు. కారణం టిడిపి కూడా బలంగా లేకపోవడమే. పోలీసులను, అధికార వ్యవస్థను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో ఫలితాలను ఏకపక్షం చేసుకుంటున్నారు. దీంతో ప్రజలు కూడా తమవైపే ఉన్నారని అధికార పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు. నిజానికి క్షేత్రస్థాయిలో పరిస్థితులు అధికార పార్టీకి అంత అనుకూలంగా ఏమీ లేవు. అధికారంతోపాటు డబ్బు కూడా పుష్కలంగా ఉన్నందున ఎన్నికల ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగానే ఉంటాయి. అయితే పరిస్థితులు ఎల్లవేళలా ఒకేరీతిన ఉండకపోవచ్చు. ముమ్ముందు మరింత దారుణంగా ఉంటాయనడానికి కూడా సందేహం లేదు. అభివృద్ధి కుంటుపడితే అన్నివిధాల నష్టపోయేది రాష్ట్రమే అని పాలకుల గుర్తించాలి. అందుకు పాలకులు తమ విధానాలను మార్చుకుంటే మంచిది. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఎలా స్పందిస్తారన్నది కూడా ముఖ్యం.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967